WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 16, 2025 | సంపుటి - 21 | సంచిక 179 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బీజేపీ అధికారంలోకి వస్తే అసద్ దేశం వదిలిపోయేలా చేస్తాం

సంచలన వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్



2లో..

### జాకీ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదు

బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

- కేంద్ర మంత్రి బండిసంజయ్



## ఓటర్, ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు

**న్యూఢిల్లీ, నినాదం:**
ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు.

2



## గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం

- తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, నినాదం:**
శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం సభలో అసహనం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై కోపాన్ని చూపించారు. 'ఏందయ్యా నీ లొల్లి.. రోజూ న్యూసెన్స్ చేస్తున్నావ్..' అంటూ గద్దింపు ధోరణిలో మాట్లాడారు. సాటి సభ్యుల ముందు తాతా మధును అగౌరవపరిచారు.

# పట్టించుకోకనే ప్రాణం పోయింది

## టిప్పర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

- తొందరగా ఎత్తుకెళ్లాలనే అతివేగం..
- మట్టిదొంగల దాహానికి నిండు జీవితం బలి
- అధికారుల తీరుపై అఖిలపక్షం ఆగ్రహం
- రోడ్డుపై బైటాయించి కుటుంబసభ్యులతో కలిసి ధర్నా



కుమార్ మృతికి కారణమైన ఓవర్ లోడ్ తో వెల్తున్న లారీ



మృతుడు కుమార్



రోదిస్తున్న మృతుని కుటుంబ సభ్యులు

**పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం,ముర్మూరు మట్టి దొంగల దాహానికి నిండు జీవితం బలైంది.హెల్మెట్ సహా నిబంధనలన్నీ పాటించి నెమ్మదిగా వెళ్తున్న ఓ బైకిస్టును అతివేగంగా వచ్చిన మట్టిలారీ ఢీకొట్టింది. పరిస్థిని ముందే గమనించిన ప్రముఖ రాజకీయ నేతలు,సామాజిక వాదులు స్థానిక ఎమ్మార్వో మొదలు జిల్లా కలెక్టర్ వరకు ఎన్నోఫిర్యాదులు చేసారు. బాధ్యులు అవేవీ పట్టించుకోపోవటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయింది.విధులకోసం వెళ్లి తిరిగొస్తాడనుకున్న మృతుని భార్య,ఇద్దరు పిల్లలకు నిర్జీవ దేహమే మిగిలింది.**

**గోదావరిఖని, మార్చి 15(నినాదం):**

స్థానికులు,బంధువుల వివరాల ప్రకారం.. జిల్లాలోని అంతర్గాం మండలం పెద్దంపేటకు చెందిన మేరుగు కుమార్(40) అనే వ్యక్తి శనివారం ఉదయం తన దిన చర్యలో భాగంగా పెద్దంపేట నుండి అంతర్గాంకు తన బైక్ పై బయలుదేరాడు.మార్గమధ్యలో గల ఎంపీడీఓ కార్యాలయం, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్ లో బుగ్గరోడ్ నుండి అతివేగంగా వస్తున్న మట్టి లారీ ఢీకొట్టింది. దీంతో కుమార్ కు తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలంలో అతడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరైన తీరు అక్కడివారందరినీ కంటతడిపెట్టించింది.మృతుడు కుమార్ డీఆర్డీఏ పాలకుర్తి కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య,కొడుకు,కూతురు ఉన్నారు.



అధికారుల తీరుపై ఆగ్రహిస్తూ అఖిల పక్షనేతల ధర్నా

### తొందరగా తరలించాలనే అతివేగం..

కాగా రవాణా నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి నెమ్మదిగా వస్తున్న కుమార్ ను మట్టి కాంట్రాక్టర్లు పొట్టనపెట్టుకున్నారని అఖిల పక్ష నేతలు బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డుపై బైటాయించి ధర్నాకు దిగారు. చేసేది అక్రమం కనుక మట్టిని తొందరగా ఎత్తుకెళ్లాలనే ఉద్దేశంతో లారీల వేగం పెంచి దారిపై వెళ్లే ప్రయాణీకుల్ని చంపుతున్నారని ఆరోపించారు.దీనికి కారకులైన వారిని శిక్షించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని పెండ్యాల మహేష్,బీజేపీ నేత కందుల సంధ్యారాణి డిమాండ్ చేసారు. పోలీసులు దీనికి కారణమైన వాళ్లను ఘటనా స్థలానికి రప్పించాలని భీష్మించి కూర్చున్నారు. సదరు రవాణాదారుని ఫోన్ సాయంత్రం వరకూ అందుబాటులోకీ రాకపోవటం,సమస్య పరిష్కారమయ్యేవరకు అక్కడ గల మట్టిని తరలించనివ్వమని పోలీసులు భరోసా ఇవ్వటంతో మృతునికి అంత్యక్రియలు చేసారు. కాగా మృతుని భార్య ఫిర్యాధుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



బీజేపీ నేత కందుల సంధ్యారాణి

### ముందే ఫిర్యాధులు చేసినా పట్టించుకోలేదు..

- బీఆర్ఎస్ నేత కౌశిక హరి

ముర్మూరు చెరువు సమీపంలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని,ఈ క్రమంలో లారీలు ఓవర్ లోడ్,అతివేగంగా వెళుతున్నాయని కిందినుండి కలెక్టర్ వరకు ముందే ఫిర్యాధులు చేసినా పట్టించుకోలేదు.ఫలితంగా ఓ కుటుంబం రోడ్డున పడింది.కనుక జరిగిన ఈ దారుణానికి సదరు మట్టి రవాణాదారులు, అధికారులే బాధ్యత వహించి కుమార్ కుటుంబానికి తగిన నష్ట పరిహారం ఇప్పించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్



## టీడీపీ కార్యకర్త దారుణ హత్య

కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**అమరావతి, నినాదం:**
ఏపీలో హత్య రాజకీయాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. కర్నూలులో టీడీపీ నేత సంజన్న హత్య జరిగి 24 గంటలు గడవక ముందే మరో టీడీపీ కార్యకర్త దారుణ హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది.

2లో




## రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

**బైక్‌ను తప్పించబోయి ప్రమాదానికి గురైన కారు..**

**శ్రీకాకుళం, నినాదం:**
శ్రీకాకుళం జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లావేరు మండలం బుడమూరు వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను తప్పించబోయి కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతపట్నం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

## వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

అందుకే యాగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ

2లో

# రెండోసారి నేనే ముఖ్యమంత్రిని

- చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం
- కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు.**

**హైదరాబాద్, నినాదం:**

రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ▸▸తరువాయి 2లో



# 15నెలల్లో రెండుసార్లు హాజరు

- 57లక్షల జీతం మాత్రం జమ
- కెసిఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన
- రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బిఆర్ఎస్ వాకౌట్

2లో

**హైదరాబాద్, నినాదం:**

15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నినాదం:**
కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు.

▸▸తరువాయి 2లో

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్, తుమ్మల:**

పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు.

▸▸తరువాయి 2లో



# రెండోసారి నేనే ముఖ్యమంత్రిని

**మొదటిపేజీ తరువాయి**

ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిపై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.



**కేసీఆర్ అసెంబ్లీకి వస్తే**

**కృష్ణా జలాలపై చర్చ పెడదాం**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు.

**కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు.**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్టేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు.

**కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు.**

ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడిరచారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిరదని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.


**Protium**

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)

నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఆఫీస్, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. లాంఛన ప్రాయంగా స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS012EEL2275293, 2 (ఎ). మెన్ క్లస్టర్ ద్వారా దాని ప్రొప్రైటర్ : మొహమ్మద్ నిజాముద్దీన్, (బి) మొహమ్మద్ నిజాముద్దీన్, (సి)సయ్యద్ అమెన (డి) మహమ్మద్ హఫీజ్ ఉద్దీన్ (ఇ) రాబియ సుల్తాన, అందరి చిరునామా : ఇం.నెం.10 5 2 7 7 బి మాసబ్ ట్యాంక్, బంజారాహిల్స్ రోడ్ నెం.1 ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ- 500034 మరియు మున్సిపల్ ఇంటి నెం.13-5-618/4, ముస్తయిద్‌పూర, టప్పాచబుత్ర కర్వాన్, టి.ఎస్. (పిటిఐఎన్ నెం.1071316626), హైదరాబాద్- 500 006 మరియు ఇం.నెం.12 2 827 9 1 క్రాంతినగర్ ఇమ్మద్ రెసిడెన్సి, ఫ్లాట్ నెం.301, మెహిదీపట్నం కివి డెంటల్ దగ్గర, హైదరాబాద్- 500028. | 4. తేది: 7-నవంబర్-2024 5. 04-నవంబర్-2024 నాటికి రూ.3256836.86 (రూపాయలు ముప్పై రెండు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) తేది : 04-నవంబర్-2024 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. 6. 05-ఫిబ్రవరి- 2025 7. 15 మార్చి-2025 నాటికి రూ.3304059.65 (రూపాయలు ముప్పై మూడు లక్షల నాలుగు వేల యాభై తొమ్మిది మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) | ఎ) స్థిరాస్తులు : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కర్వాన్, టప్పాచబుత్ర ముస్తయిద్‌పూర వద్ద 200 చ.గ.ల విస్తీర్ణంతో మున్సిపల్ నెం. 13-5-618/4 (పిటిఐఎన్ నెం. 1071316626)తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి గృహము, దక్షిణం : రోడ్డు, తూర్పు : పొరుగువారి గృహము, పడమర : ఇంటి భాగము. | 9. రూ. 35,00,000/- (రూపాయలు ముప్పై ఐదు లక్షలు మాత్రమే) 10. రూ. 3,50,000/- (రూపాయలు మూడు లక్షల యాభై వేలు మాత్రమే) 11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 16-ఏప్రిల్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 15-ఏప్రిల్-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 4-ఏప్రిల్-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ ఐడి : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.

తేది: 16.03.2025, ప్రదేశము: హైదరాబాద్, తెలంగాణ — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున (అధీకృత అధికారి)


# టీడీపీ కార్యకర్త దారుణ హత్య





జిల్లాలోని పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త రామకృష్ణను ప్రత్యర్థులు కిరాతకంగా హత్య చేశారు. పాత కక్షలతో మాజీ వాలంటీర్, వైసీపీ కార్యకర్త వెంకటరమణ కొడవలితో రామకృష్ణని నరికాడు. తీవ్రంగా గాయపడిన రామకృష్ణను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతడు కన్నుమూశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పుంగనూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గురైన రామకృష్ణ.. నాలుగైదు రోజుల క్రితం ఓ వీడియోను రిలీజ్ చేశారు. వైసీపీ వ్యక్తుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ అందులో తెలిపారు. ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వన్ సైడ్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు టీడీపీ కార్యకర్త. వీడియో రిలీజ్ చేసిన నాలుగు రోజుల్లోనే ఈరోజు రామకృష్ణ దారుణ హత్యకు గురవడం సంచలనం రేపింది. కాగా.. అటు కర్నూలులోనూ టీడీపీ నేత సంజన్న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లాలోని శరీన్‌నగర్‌కు చెందిన సంజన్నను కొందరు వ్యక్తులు కత్తులతో నరికి చంపారు. దుండగుల దాడిలో టీడీపీ నేత తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా... అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. సంజన్న గతంలో వైసీపీలో పనిచేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డితో విబేధాల కారణంగా టీడీపీలో చేరారు. అయితే శరీన్‌నగర్‌కు చెందిన రామాంజనేయులు (అంజి)తో సంజన్నకు కొంతకాలంగా విబేధాలు ఉన్నాయి. ఈ క్రమంలో నిన్న రాత్రి మెడిటేషన్ సెంటర్‌కు వెళ్లి వస్తుండగా.. అంజి, అతడి అనుచరులు దారి కాసి మరీ సంజన్నపై దాడి చేశారు. కత్తులతో కిరాతంగా నరకడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించేలోపే సంజన్న ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎలాంటి గొడవలు జరగకుండా శరీన్‌నగర్‌లో పికెటింగ్ ఏర్పాటు చేశారు.


IN THE COURT OF THE HON'BLE PRL, SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT IBRAHIMPATNAM
O.S.No. 351 of 2025

Between:
1. Sirigireddy Varuna Kumari
2. Sirigireddy Lakshmi Prasanthi rep by her G.P.A. Holder S. Sainath Reddy
3. Sirigireddy Sudeepthi
4. Sirigireddy Saidnath Reddy
...Plaintiffs No.1 to 4

AND
1. The M.R.O. Maheswaram
2. All Concerned
...Defendants.

Whereas the above-named plaintiffs 1 to 4 have filed the above suit for declaration to declare them as legal heirs of the deceased Late Sirigireddy Prabhakar Reddy in respect of suit schedule properties of A and B.

SCHEDULE OF PROPERTY-A

All that open plot No.198 admeasuring 200 Sq. yards and Plot No.199 admeasuring 500 Sq. yards total extent of both plots admeasuring 700 Sq. yards or 585.2 Sq. metres in Survey No.172/8, 172/97, 172/2, 172/4, 172/24 situated at Tooprakurdh village and Gram Panchayat Maheswaram Mandal, Ranga Reddy District, Telangana State under the jurisdiction of S.R.O. Maheswaram and Mandal bounded by: NORT : Plot No. 197, SOUTH : Layout Road, EAST, : Layout Road, WEST : Plot Nos. 204 and 205

SCHEDULE OF PROPERTY-B

All that property in Survey No. 168 dry land admeasuring Ac. 2.77 cents situated at Velduthi village under the jurisdiction of S.R.O. Muddanur, Veerapunayunipalli Mandal, Kamalapuram Taluk, Kadapa District, Andhra Pradesh State bounded by: NORT : Land of Sudha Ramamohan Reddy, SOUTH : Land of Sirigireddy Ashok Kumar Reddy EAST : Land of Chanda Sunkamma WEST : Land of Sirigipalli Sulochanamma The person/s who are interested in the above case/matter hereby summoned to appear before the Hon'ble Court in person or by pleader duly instructed and able to answer all the material questions on 24.03.2025 at 10.30 A.M. to answer, support or object the claim of the plaintiffs. Take notice that in default of your appearance the suit will be decided on merits and determined in your absence.

Place: Ibrahimpatnam, Date: 15.03.2025

(BY ORDER OF THE COURT)
C. VENKATA RAMI REDDY
D. VIJAYA LAKSHMI
Advocates
Flat No.403, Joyash Apartment Pearl village Road, Masjid Banda, Kondapur, Hyderabad-5000084
Cell No. 9030065635


# 15నెల్లో రెండుసార్లు హాజరు


నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్ర స్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అదె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని రేవంత్ చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# వాస్తవాలు చెబితే బీఆర్ఎస్ తట్టుకోవడం లేదు

హైదరాబాద్:
తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయట పడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు. అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడిరది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. 'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

**మొదటిపేజీ తరువాయి**



పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.



## ఓటర్, ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు

ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడిరగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడిరగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

## గుత్తా సుఖేందర్‌రెడ్డి అసహనం

మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ తప్పు పట్టింది. సభలో ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తమ సభ్యుడిని ఉద్దేశించి న్యూసెన్స్ అనే పదం వాడటం కరెక్టు కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై ఆమె మండలిలో మాట్లాడుతూ.. సభలో మా సభ్యుడిని ఉద్దేశించి మీరు న్యూసెన్స్ అనే పదం వాడారని, తాను మీకు చెప్పేందుకు పెద్దదాన్ని కాదని, ఆ పదాన్ని దయచేసి రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. కాగా, మండలి ఛైర్మన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మీడియా సమావేశం పెట్టనున్నట్లు తెలిసింది. మీడియా సమావేశం పెట్టి స్పీకర్ తీరును విమర్శించనున్నట్లు సమాచారం.

## పసుపసు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతేలేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు.

# జాకీ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదు



**కరీంనగర్, నినాదం:**

రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చి చెప్పారు. కేంద్రం ప్రకటన చేయక ముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

**బీజేపీ వస్తే అసద్ దేశం వదిలిపోయేలా చేస్తాం**

బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఒవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హోలీ ప్రశాంతంగా జరగకుడదని అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిందు.. రేవంత్ రెడ్డి గారు మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండి' అని రాజాసింగ్ సెటైర్లు గుప్పించారు.

**Union Bank of India** — హాలియ బ్రాంచ్- (09771) మొబైల్ నెం. 9653609771
ఇ-మెయిల్ ఐడి: ubin0809772@uniobankofindia.bank

**కారు అమ్మకము కొరకు**

మేము కారు వేలము నిర్వహిస్తున్నాము, వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| ఋణగ్రహీత పేరు & చిరునామా | వాహనము నెం. | తయారీ | తయారీ సం॥ | రిజర్వు ధర (రూ.) |
|---|---|---|---|---|
| 1. శ్రీమతి బురుగు లయ భర్త బి. తిరుమలేష్, చలకకుర్తి గ్రా॥, పెద్దవూర మం॥, నల్గొండ జిల్లా. | TS 05 UD 6131 | Maruthi Dzire VDI | 2019 | Rs. 2,80,000/- |

వేలం తేది మరియు సమయం: 28.03.2025న ఉ. 11.00 గం॥లు.
వేలం ప్రదేశం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హాలియ బ్రాంచ్, హాలియ

హాలియ వద్ద చెల్లించబడేలా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హాలియ బ్రాంచ్ పేరున తీసిన డిడి (గెలుపొందని బిడ్డర్లకు వాపసు చేయబడును) రూపంలో రిజర్వు ధరలోని 10% బయానా మరియు ఆఫర్ లెటరుతో పాటు సీలు వేసిన కొటేషన్లు కోరుతున్నారు. గెలుపొందిన బిడ్డరు వెంటనే నగదు/డిడి రూపములో ఆఫరు మొత్తములోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలినది అమ్మకము తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. కారు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" నిబంధనపై వేలము వేయబడుతుంది. అధీకృత అధికారి ఎటువంటి కారణము తెలియజేయకుండా ఆఫర్/కొటేషన్లు అంగీకరించవచ్చును/ తిరస్కరించవచ్చును లేదా వేలమును వాయిదా వేయు/రద్దు చేయు అధికారం కలిగియున్నారు. తనిఖీ తేది: 27.03.2025. తదుపరి వివరాల కొరకు సంప్రదించగలరు: 9653609771.

తేది: 15.02.2025, ప్రదేశం: హాలియ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**Bank of Baroda** — గాంధీనగర్ బ్రాంచ్, హైదరాబాద్
డి.నెం. 1-4-879/42/6/ఎ/1, స్ట్రీట్ నెం. 8, సూర్య రెసిడెన్సీ ఎదురుగా, గాంధీనగర్, విఘ్నేశ్వర్ ఎన్‌క్లేవ్, బాకారం, గాంధీనగర్, హైదరాబాద్, తెలంగాణ-500080

**ఋణగ్రహీతకు నోటీసు**
(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)

దిగువవారికి:
1. మెస్సర్స్ శ్రీ శారద ఇండస్ట్రీస్ (ఋణగ్రహీత), చిరునామా: ప్లాట్ నెం. 6-3-1, రోడ్ నెం. 15, ఐడిఎ నాచారం-500076, హైదరాబాద్, తెలంగాణ-500076. దాని ఇద్దరు భాగస్వాములచే ప్రతినిధిగా 1. కె. వేణు గోపాల్ రెడ్డి, తండ్రి: కె. రామచంద్రా రెడ్డి (భాగస్వామి 1), చిరునామా: 8-12-23, బృందావన్ కాలనీ, స్ట్రీట్ 8, హబ్సిగూడ, హైదరాబాద్-500007. 2. టి. సాయి ధీరజ్ రెడ్డి తండ్రి: టి. సుఖేందర్ రెడ్డి (భాగస్వామి 2), చిరునామా: ప్లాట్ నెం. 6-3-1, రోడ్ నెం. 15, ఐడిఎ నాచారం, హైదరాబాద్, తెలంగాణ-500076. 3. శ్రీమతి టి. రాధిక, ఆర్.ఆర్ ఇండస్ట్రీస్ యొక్క యజమాని (ఆస్తి యజమాని కమ్ గ్యారంటార్), ఇం.నెం. 1-4-114/ఎ/బి, సాయి చిత్ర నగర్, లేన్ నెం. 3, రామాంతపూర్, హైదరాబాద్, తెలంగాణ – 500004.

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "చట్టము"గా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
ఖాతా యొక్క పేరు: మెస్సర్స్ శ్రీ శారద ఇండస్ట్రీస్
సర్/మేడమ్,
మా బ్యాంక్ ఆఫ్ బరోడా, గాంధీనగర్, హైదరాబాద్ వద్ద మీరు పొందిన ఋణ సదుపాయముల గురించి.

1. మంజూరు నిబంధనలు మరియు వివిధ ఋణ సదుపాయాల మంజూరును తెలియజేస్తూ మా లెటర్ నెం. VB/AGM/DMCV-14574/317 తేది: 30.12.2017 & GNH/AGM/DMCV-14574/49 తేది: 22-02-2018 & VJGANA/CM/MSME/202-21 తేది: 26.03.2021 లను మేము రిఫర్ చేస్తున్నాము. పై మంజూరు దృష్ట్యా దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు ఋణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ ఋణ/క్రెడిట్ సదుపాయ ఋణఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు ఋణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి | వడ్డీ రేటు | 01.03.2025 నాటికి బకాయి మొత్తం (28.02.2025 వరకు వడ్డీతో కలుపుకొని) |
|---|---|---|---|
| 1. టర్మ్ ఋణము 75790600000473 | రూ. 120.00 లక్షలు | 10.60% | రూ. 72,23,713.88/- + 01.03.2025 వరకు వడ్డీ |
| 2. టర్మ్ ఋణము 75790600001170 | రూ. 5.40 లక్షలు | 9.25% | రూ. 2,12,773.40 + 01.03.2025 వరకు వడ్డీ |
| 3. టర్మ్ ఋణము 7579060000475 | రూ. 44.00 లక్షలు | 10.60% | రూ. 27,42,641.43 + 01.03.2025 వరకు వడ్డీ |
| 4. టర్మ్ ఋణము 75790600001169 | రూ. 4.10 లక్షలు | 9.65% | రూ. 23,394/- 01.03.2025 వరకు వడ్డీ |

భద్రతా ఒప్పందం క్రింద గల సెక్యూరిటీల సంక్షిప్త వివరణ: 1. రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, ఉప్పల్ మం॥, ఐడిఎ నాచారం వద్ద 328 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. పి-6/3/1 భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: థార్ డెకరేటర్స్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/2, తూర్పు: ప్లాట్ నెం. పి-6/3/1 భాగము, పడమర: సిగ్మ కెమ్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/1 భాగము
2. రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మం॥, ఐడిఎ నాచారం వద్ద 250 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. పి-6/3/ భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: అమ్మకందారుల ఆస్తి, తూర్పు: అమ్మకందారుల ఆస్తి, పడమర: సిగ్మా కెమ్.
3. రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, ఉప్పల్ మం॥, ఐడిఎ నాచారం వద్ద 248 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. పి-6/3/1 భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: థార్ డెకరేటర్స్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/2, తూర్పు: థార్ డెకరేటర్స్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/2 భాగము, పడమర: ప్లాట్ నెం. పి-6/3/1 భాగము.

2. 22-10-2020 మరియు 23-12-2020 తేదీల ఋణ రసీదు లేఖలో మీరు బ్యాంకుకు 22-10-2020 నాటికి రూ. 1,02,78,942/- మరియు 23.12.2020 నాటికి రూ. 38,86,122.43/- ఋణ బాధ్యతను అంగీకరించారు మరియు ఇంకా 12-07-2023 నాటి అప్పు రసీదు లేఖలో మీరు బ్యాంకుకు మీ బాధ్యతను 12-07-2023 నాటికి రూ. 93,39,529/-, 12-07-2023 నాటికి రూ. 35,01,773/-, 12-07-2023 నాటికి రూ. 2,11,137/- మరియు 12.07.2023 నాటికి రూ. 4,45,258/- గా అంగీకరించారు. పైన పేర్కొన్న బకాయిల్లో 28.02.2025 వరకు మరిన్ని డ్రాయింగ్‌లు మరియు వడ్డీ మరియు ఖాతాకు డెబిట్ చేయబడిన ఇతర ఛార్జీలు ఉన్నాయి.
3. మీకు తెలిసినట్లుగా, మీరు పైన పేర్కొన్న ఋణాలపై వడ్డీ చెల్లింపులో డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడములో విఫలమైనారు. 27.02.2025 మరియు ఆ తర్వాత చెల్లింపు చేయాల్సిన టర్మ్ లోన్ / డిమాండ్ లోన్ వాయిదాలలో 3 వాయిదాలు కూడా మీరు చెల్లించలేదు.
4. మీరు విఫలమైన కారణముగా మీ ఋణ ఖాతా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం 28.02.2024న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్లు చేసినప్పటికీ గడువు మీరిన ఋణములు మరిము దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
5. పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా తగువిధముగా సెక్యూర్ చేయబడిన ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఋణ బాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావలిసిన బకాయి మొత్తం రూ. 1,02,02,522.71 + వడ్డీ + ఇతర ఛార్జీలు, మీ ఋణ బాధ్యతలను పూర్తిగా చెల్లించి విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయ్యే వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనగలమని గమనించగలరు.
6. పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క ఋణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్ల వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
7. సదరు చట్టములోని సబ్ సెక్షన్ 13 ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) రూపములో పై పేరా 1లో రిఫర్ చేసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
8. మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/కొటేషన్లు/టెండరు కోరుట/ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
9. ఈ డిమాండ్ నోటీసు నిష్పక్షపాతముగా జారీ చేయడమైనది మరియు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడం, మీ నుండి మాకు రావాల్సిన ఋణ బకాయిలు వసూలు కొరకు మాకు ఉన్న ఇతర హక్కులు లేదా నివారణలకు భంగం కలిగించదు మరియు వాటిని వదులుకున్నట్లుగా భావించరాదు, వాటిలో మాకు రావాల్సిన మొత్తాలకు సంబంధించి మరిన్ని డిమాండ్లు చేసే హక్కు కూడా ఉంటుందని గమనించగలరు.

**హామీదారుకు నోటీసు**
(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)

దిగువవారికి:
1. శ్రీమతి టి. రాధిక, ఆర్.ఆర్. ఇండస్ట్రీస్ యొక్క యజమాని (ఆస్తి యజమాని కమ్ గ్యారంటార్), చిరునామా 1: ఇం.నెం. 1-4-114/ఎ/బి, సాయి చిత్ర నగర్, లేన్ నెం. 3, రామాంతపూర్, హైదరాబాద్, తెలంగాణ-500004. చిరునామా 2: 2-20-97/38/ఎ, కావేరినగర్, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500013.

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "చట్టము"గా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
సర్/మేడమ్,
విషయము: మెస్సర్స్ శ్రీ శారద ఇండస్ట్రీస్ కు మంజూరు చేయబడిన ఋణ సదుపాములకు మీ హామీ గురించి.

1. మీకు తెలిసినట్లుగా, 30-12-2017 తేదీన ఇచ్చిన హామీ ప్రకారం, సదరు హామీ డాక్యుమెంట్‌లో మరింత స్పష్టముగా పేర్కొన్న విధముగా రూ. 1,73,50,000/- మరియు దానిపై వడ్డీతో కలిపి క్రెడిట్ పరిమితి కొరకు మీరు మెస్సర్స్ శ్రీ శారద ఇండస్ట్రీస్ ద్వారా మాకు చెల్లించవలసిన లేదా వెచ్చించిన అన్ని డబ్బుల డిమాండ్‌పై చెల్లింపు చేయుటకు మరియు ఆ తరువాత ఏ సమయములోనైన ఋణ బాధ్యతలను విడిపించుకొనుటకు మీరు హామీగా ఉన్నారు. మీరు బాధ్యతను సెక్యూర్ చేయుటకు మీరు మాకు ఈ క్రింద సెక్యూరిటీలను కూడా అందించారు.
- తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మం॥, ఐడిఎ నాచారం వద్ద 328 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. పి-6/3/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: థార్ డెకరేటర్స్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/2, తూర్పు: ప్లాట్ నెం. పి-6/3/1 భాగము, పడమర: సిగ్మ కెమ్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/1 భాగము.
- రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మం॥, ఐడిఎ నాచారం వద్ద 250 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. పి-6/3/ భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: అమ్మందారుల ఆస్తి, తూర్పు: అమ్మందారుల ఆస్తి, పడమర: సిగ్మ కెమ్.
- రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, ఉప్పల్ మం॥, ఐడిఎ నాచారం వద్ద 248 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. పి-6/3/1 భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: థార్ డెకరేటర్స్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/2, తూర్పు: థార్ డెకరేటర్స్ యొక్క ప్లాట్ నెం. పి-6/3/2 భాగము, పడమర: ప్లాట్ నెం. పి-6/3/1 భాగము.

2. ఋణగ్రహీత తన బాధ్యతల చెల్లింపుతో విఫలమైనారు మరియు తత్ఫలితంగా అతని ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారని మేము మీకు తెలియజేయడమైనది. మేము పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్‌లు పంపినప్పటికీ ఋణగ్రహీత వాటిపై వడ్డీతో సహా గడువు ముగిసిన ఋణాలను తిరిగి చెల్లించలేదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద 01.03.2025న ఋణగ్రహీతకు బకాయిలను క్లియర్ చేయమని నోటీసు పంపబడింది. కాని ఋణగ్రహీత విఫలమైనారు, ఋణగ్రహీత చెల్లించుటలో విఫలమైనందున గ్యారెంటీ పరంగా మీరు మాకు ఋణం/క్రెడిట్ సౌకర్యాల బకాయి మొత్తాన్ని రూ. 1,02,02,522.71 + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని మేము ఇందుమూలంగా మీకు తెలియజేయుచున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మీకు తెలియజేసిన సదరు మొత్తాన్ని చెల్లించాలని కోరుతున్నాము. ఋణగ్రహీతకు పంపిన 01.03.2025 నాటి నోటీసులోని పేరా 1లో పేర్కొన్న రేట్ల వద్ద వడ్డీ జమచేయబడుతూ ఉంటుందని గమనించగలరు.
3. ఋణగ్రహీత ఋణాలు మరియు అడ్వాన్సుల చెల్లింపుకు మీ హామీ బాధ్యతలను నెరవేర్చేందుకు మీరు అందించిన సెక్యూరిటీలకు సంబంధించి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద 60 రోజుల నోటీసుగా ఈ నోటీసు పరిగణించబడుతుందని మేము మీకు తెలియజేస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీతో సహా పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైతే, పేర్కొన్న సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (4) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైన హక్కులను వినియోగించుకోవడానికి మేము హక్కును కలిగి ఉంటామని మేము మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేస్తున్నాము. దీనిని గమనించగలరు.

తేది: 01.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — (కామ్లేష్ ఎం జాధవ్), అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.


# డీలిమిటేషన్‌పై నిర్ణయమే జరగలేదు

- ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?
- కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్):** తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేద న్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆ ర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడి యా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాం గ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయి లో విరుచు కుపడ్డారు..రాజాసింగ్ వ్యాఖ్యలు మీడి యా ప్రస్తావించగా స్పందిస్తూ..రాజాసింగ్ వ్యాఖ్య లను నేను చదివాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య రహ స్య భేటీలు జరుగు తున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయ త్నిస్తున్నాయి. కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమి చ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతుల కు భరోసా నిధులివ్వలేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయలేదని. ఉద్యోగులకు డీఏలివ్వలేదు. రిటైర్ మెంట్ బెన్ ఫిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భృతి ఇవ్వడం లేదు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళ లకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదు అసలు మీరు ప్రజలకు చేస్తో ందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేసే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు అయినా కేంద్రాన్ని బదనాం చేయడ మంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నారు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంద న్నారు.జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ,6 గ్యారంటీ లపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఎంఎల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక డైవర్షన్ కోసమే ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోళ్ల మాదిరిగా తయారైందన్నారు.హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ,హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవ్. కానీ మిస్ వరల్డ్, [illegible] సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదే శాలకు వెళ్లిపోతే ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండన్నారు.

### యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆర్థోస్కోపీ కాన్క్లేవ్

# అంతర్జాతీయ సదస్సు, లైవ్ వర్క్ షాప్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ







**హైదరాబాద్, (నినాదం):** యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఆర్థోపె డిక్ సర్జరీ వైద్య రంగంలో వస్తున్నా అత్యాధునిక వైద్య విధానాలు, రోబోటిక్ సహాయం మరియు AI ఆర్టిఫిసియ ల్ ఇంటలిజెన్స్, ఇంటిగ్రేషన్ వంటి అత్యాధునిక వైద్య విధానాలు ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స యొక్క భవిష్యత్తుపై "హైదరాబాద్ ఆర్థ్రోస్కోపీ కాన్క్లేవ్-2025" పేరిట (మార్చి 15 & 16 తేదీల్లో) హోటల్ పార్క్ హయత్ లో జరిగిన 2 రోజుల అంతర్జాతీయ సదస్సు & లైవ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు & లైవ్ వర్క్ షాప్ లో భాగంగా మొదటి రోజు ముఖ్య అతిధిగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని సదస్సును ప్రారంభించరు.ఈ సంద ర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్వర్మ మాట్లాడుతూ... భారతదేశంలో ఇప్పుడు ఎక్కువ మంది యువత క్రీడల వైపు మొగ్గు చూపుతున్నారని మరియు భారతదేశం క్రీడా రంగంలో దుసుకుపోతుందని అన్నారు. స్పోర్ట్స్ గాయాలు భారతదేశం వంటి దేశంలో అత్యంత సాధారణ ఆర్థో పెడిక్ గాయాలలో ఒకటి, ఇక్కడ క్రీడలు అన్ని వయసుల వారి అభిరుచి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో స్పోర్ట్స్ ఇంజు రీ, మెడిసిన్ మరియు ఆర్థ్రోస్కోపీపై జరుగు తున్న ఈ అంతర్జాతీయ సదస్సు & లైవ్ వర్క్ షాప్ లో జాతీయ, అంతర్జాతీయ అధ్యాపకులు రోబోటిక్ శిక్షణ, లైవ్ సర్జరీ వీడియో ఆధారిత బోధనతో జ్ఞాన మార్పిడిని పొందడానికి తమ నైపుణ్యాన్ని విస్తరించుకోవడానికి ఇక్కడి యువ ఆర్థోపెడిక్ వైద్యులకు ఇది సారైనా వేదిక అని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. ఇక్కడ ఆపరేటింగ్ సర్జన్లు ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలలో ఉన్న వివిధ సంక్లిష్ట తలను అర్థం చేసుకోవడంతోపాటు ఆర్థో వైద్య రంగంలో దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 60 మందికి పైగా ప్రముఖ అంతర్జాతీయ జాతీయ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే విధంగా ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు & లైవ్ వర్క్ షాప్ రుపొందిచడం జరిగిందని డాక్టర్. పవన్ గోరుకంటి, తెలియజేసారు. "ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు & లైవ్ వర్క్ షాప్ లో "ఆర్థోపెడిక్" వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విదానాలను జాతీయ, అంత ర్జాతీయ వైద్య నిపుణులతో ప్రత్యక్ష ఇంటరాక్టివ్ శిక్షణా సెషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో అధునా తన ఆర్థ్రోస్కోపిక్ పద్ధతులు,AI "ఆర్టిఫిసియల్ ఇంటలి జెన్స్", ఇంటిగ్రేషన్ ఆధారిత రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలు ప్రత్యక్ష రోబోటిక్ శస్త్రచికిత్సలను ప్రద ర్శించారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు లైవ్ వర్క్ షాప్ లో దేశం నలుమూలల నుండి 600 మం దికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు పాల్గొన్నారని, యశోద హాస్పి టల్స్ సికింద్రాబాద్, సీనియర్ స్పోర్ట్స్ ఆర్థోపెడిక్స్ ఆర్థ్రో స్కోపీసర్జన్,డాక్టర్. ఆర్.ఎ. పూర్ణచంద్ర తేజస్వి, తెలిపారు.


**HINDUJA HOUSING FINANCE** — హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా.

అనుబంధం-4 — **స్వాధీనత నోటీస్** — (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. ఋణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు ఋణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/ ఋణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ రాగం రాజు, .....ఋణగ్రహీత., 2. శ్రీ రాగం రాధిక, ...సహ-ఋణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం. 15-10-136 రామన్నపేట్ వరంగల్ ప్రస్తుత చిరునామా 15-10-138(భాగం) రామన్నపేట వరంగల్, రామన్నపేట, వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506002. LAN- AP/WGL/WRNG/A000000293 | 27.11.2024 & రూ.4,42,748/- (రూపాయలు నాలుగు లక్షల నలభై రెండు వేలు ఏడు వందల నలభై ఎనిమిది మాత్రమే) | 15.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ :- ఎస్ఆర్ఓ వరంగల్ పరిధిలోని తెలంగాణ- 506002, వరంగల్ అర్బన్ జిల్లా, రామన్నపేట్, డోర్ నెం. 15-10-138 (భాగము) గల భూమిలో 46.66 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో భూమి మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: ప్లింత్ ఏరియా: ఎం ట్రైల్స్-224-00 చదరపు అడుగులు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: దాత యొక్క మిగిలిన ఇల్లు ఇం.నెం. 15-10-138 (భాగం), ఉత్తరం: దాత యొక్క ఓపెన్ భూమి, దక్షిణం: 15-10-139 గల ఇల్లు. | | |
| 2. | 1. శ్రీ. మల్లయ్య మోదెడ్ల, ..ఋణగ్రహీత, 2. శ్రీ మోదెడ్ల పద్మ ..సహ-ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-155, పాపయ్యపల్లె, వెంకటాపూర్, వరంగల్, ములుగు, మెయిన్ రోడ్, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506343. LAN- AP/WGL/WRNG/A000000121 | 27.11.2024 & రూ.3,41,971/- (రూపాయలు మూడు లక్షలు నలభై ఒక వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మాత్రమే) | 15.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ :- రిజిస్ట్రేషన్ జిల్లా ములుగు మరియు సబ్-రిజిస్ట్రార్ ములుగు పరిధిలోని ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, పాపలహపల్లి గ్రామ పంచాయతీ, సర్వాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 455లోని మొత్తం 242.00 చ.గ.లు లేదా 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 1-155 గల నిర్మాణములో ఉన్న ఇల్లు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: నరహరి దామోదర్ రెడ్డి భూమి, ఉత్తరం: గుల్ల రాజయ్య, దక్షిణం: కాసర్ల సాంబయ్య. | | |
| 3. | 1. శ్రీ కాటం కృష్ణ ... ఋణగ్రహీత, 2. శ్రీమతి కాటం లావణ్య .....సహ ఋణగ్రహీత. ఇరువురి నివాసం: ఇం.నెం. 6-13 రాజగోపాల్‌పేట్ నంగునూరు, సిద్దిపేట, సెమిఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502375. LAN - AP/WGL/SDPH/A000000190 | 27.11.2024 & రూ.10,07,328/- (రూపాయలు పది లక్షలు ఏడు వేల మూడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | 13.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) యొక్క వివరణ:- సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు అర్బన్, సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, నంగునూర్ మండలం, రాజగోపాల్‌పేట్ వద్ద ఉన్న 249.33 చ.గ.లు లేదా 208.46 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 6-13 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఇతరుల ఓపెన్ ప్లేస్, ఉత్తరం: కాటం కమలవ్వ ఇల్లు, దక్షిణం: కాటం రామచంద్రం ఇల్లు. | | |
| 4. | 1. శ్రీ బాషబోయిన రాజు ..ఋణగ్రహీత, 2. శ్రీ బాషబోయిన సంధ్య , 3. శ్రీ బాషబోయిన సంధ్య .....సహ-ఋణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 2-48/4/1 సూరారం గ్రామం, ఎల్కతుర్తి మండలం, హన్మకొండ జిల్లా, హన్మకొండ అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 505476. మరియు - సర్వే నెం 683/బి/1 ఇం.నెం. 2-48/4/1 సూరారం గ్రామం, ఎల్కతుర్తి మండలం, హన్మకొండ జిల్లా, సూరారం, ఎల్కతుర్తి, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 505476. LAN- AP/WGL/WRNG/A000000276 | 27.11.2024 & రూ.9,10,675/- (రూపాయలు తొమ్మిది లక్షలు పది వేల ఆరు వందల డెబ్బై ఐదు మాత్రమే) | 15.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- ఎస్ఆర్ఓ భీమదేవరపల్లి పరిధిలోని తెలంగాణ, తెలంగాణ- 505476, హన్మకొండ జిల్లా, ఏకతుర్తి మండలం, సూరారం గ్రామం, డోర్ నెం. 2-48/4/1, సర్వే నెం. 683/బి/1 యొక్క నివాసము గల భూమి 621.00 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బాషబోయిన ఇలయ్య ఇల్లు, పశ్చిమం: కుమారస్వామి ఇల్లు, ఉత్తరం: గ్రామపంచాయత్ రోడ్డు, దక్షిణం: సింగరవేణి నదిపి కొమురయ్య ఇల్లు | | |
| 5. | 1. శ్రీ తాళ్లపెల్లి రాజు ..ఋణగ్రహీత, 2. శ్రీమతి తాళ్లపెల్లి ఎల్లమ్మ ..సహ-ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-16, పంథిని, వర్ధన్నపేట, వరంగల్, వరంగల్, వరంగల్, వాటర్ ట్యాంక్‌కి సమీపంలో, భారతదేశం, తెలంగాణ 506313. మరియు 4-15, పంథిని గ్రామం, ఐనవోలు మండలం, హన్మకొండ జిల్లా, పంథిని, వాటర్ ట్యాంక్ దగ్గర, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506313. LAN- AP/WGL/WRNG/A000000336. | 27.11.2024 & రూ.5,19,385/- (రూపాయలు ఐదు లక్షలు పంతొమ్మిది వేల మూడు వందల ఎనభై ఐదు మాత్రమే) | 13.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) యొక్క వివరణ:- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో గ్రామపంచాయతీ పంథిని పరిధిలో హనుమకొండ జిల్లా (పూర్వం వరంగల్ అర్బన్ జిల్లా), ఐనవోలు మండలం (పూర్వపు వర్ధన్నపేట్ మండలం), పంథిని గ్రామం వద్ద ఉన్న 428.59 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 86.41 చ.గ.లు (లేదా) 72.25 చ.మీ.ల విస్తీర్ణము గల జి.పి.ఇం.నెం. .4-15 గల ఓపెన్ ప్లేస్‌తో ఉన్న ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: 15-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: యాట కొమ్మలు వ్యవసాయ భూమి, ఉత్తరం: తాళ్లపెల్లి రాములు ఇల్లు, దక్షిణం: తాళ్లపెల్లి బాబు ఇల్లు. | | |
| 6. | 1. శ్రీ లచోళ్ల కిస్తాయా ..ఋణగ్రహీత, 2. శ్రీమతి లచోళ్ల లలిత .....సహ-ఋణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 18-19-56/10/ఎ/10, ఆదర్శ్ నగర్, సిద్దిపేట, హనుమాన్ టెంపుల్ సమీపాన, అర్బన్, సిద్దిపేట్, తెలంగాణ, ఇండియా- 502103 మరియు ఇం.నెం. 18-19-56/10/ఎ/17/ఎ, సర్వే నెం. 1301, ఓల్డ్ జి.పి. ప్రశాంత్ నగర్, సిద్దిపేట, 502103, సిద్దిపేట, బస్టాండ్ దగ్గర, అర్బన్, సిద్దిపేట - 502103, తెలంగాణ, భారతదేశం LAN - AP/WGL/SDPH/A000000178 | 27.11.2024 & రూ.30,68,447/- (రూపాయలు ముప్పై లక్షలు అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఏడు మాత్రమే) | 12.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- ఎస్ఆర్ఓ సిద్దిపేట్ పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (గ్రా & మం) మున్సిపల్ సిద్దిపేట్, సిద్దిపేట్ ఓల్డ్ జి.పి. ప్రశాంత్ నగర్ వద్ద ఉన్న 46.67 చ.గ.లు మరియు 39.02 చ.మీ.ల ఖాళీ ప్రదేశములో మిగిలిన మరియు 720.00 చ.అ.లు లేదా 80.00 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 126.67 చ.గ.లు మరియు 105.90 చ.మీ.లు గల మొత్తం ఏరియా, సర్వే నెం. 1301, ఇం.నెం. 18-19-56/10/ఎ/17/ఎ (పిటిఐ నెం. 1113030831) గల భవనము యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు వెడల్పు 30-0" అడుగులు, దక్షిణం: లలిత ఇల్లు, తూర్పు: ఇతరుల ఓపెన్ ప్లేస్, పశ్చిమం: కొనుగోలుదారు యొక్క ఓపెన్ ప్లేస్. | | |
| 7. | 1. శ్రీ చలపతి రావు కుక్కల .. ఋణగ్రహీత, 2. శ్రీమతి షారోను కుక్కల ..సహ- ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-86, సిద్దినేనిగూడెం, సిద్దినేనిగూడెం, మెయిన్ రోడ్, రూరల్ మధిర, తెలంగాణ, ఇండియా- 507201. LAN - AP/WGL/KMAM/A000000071 | 27.11.2024 & రూ.5,92,164/- (రూపాయలు ఐదు లక్షలు తొంభై రెండు వేల నూట అరవై నాలుగు మాత్రమే) | 13.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- తెలంగాణ, ఖమ్మం జిల్లా, మధిర మండలం, సిద్దినేనిగూడెం గ్రామం వద్ద ఉన్న ఇం.నెం. 1-86లో గల 256.42 చ.గ.లు లేదా 333.25 చ.మీ.ల విస్తీర్ణము గల నిర్మాణములో ఉన్న ఇంటి నెం. 1-86 (అసైన్‌మెంట్ నెం. 86) యావదాస్తి. ఆస్తి సరిహద్దులు : తూర్పు : కొంగల నాగేశ్వరరావు ఇల్లు, పశ్చిమం : గ్రామ పంచాయతీ రోడ్డు, ఉత్తరం : కుక్కల సూర్యం ఇల్లు, దక్షిణం : కుక్కల రామారావు ఇల్లు. | | |
| 8 | 1. శ్రీ జుట్టు అజయ్ ..ఋణగ్రహీత, 2. శ్రీమతి జుట్టు యాదవ్వ ...సహ-ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-190, అనంతగిరి, ఎల్లంతకుంట, సిరిసిల్లా, 505402, అనంతగిరి, హనుమాన్ టెంపుల్ సమీపాన, రూరల్, సిద్దిపేట్, తెలంగాణ, ఇండియా- 505402 మరియు ఇం.నెం. 2-190, ప్లాట్ నెం 737, సర్వే నెం. 489, అనంతగిరి, ఎల్లంతకుంట, సిరిసిల్ల, 505301, అనంతగిరి, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 505301. LAN - AP/WGL/SDPH/A000000091. | 27.11.2024 & రూ.10,13,214/- (రూపాయలు పది లక్షలు పదమూడు వేల రెండు వందల పద్నాలుగు మాత్రమే) | 12.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రాజన్న సిరిసిల్ల మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లందుకుంట మండలం, అనంతగిరి గ్రామం, గ్రామ పంచాయతీ, ఇల్లందుకుంట మండలం, అనంతగిరి వద్ద ఉన్న 250.00 చ.గ.లు లేదా 209.25 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 944.55 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఉండి సర్వే నెం.489లో మరియు జి.పి. ఇం.నెం. 2-190 గల ఖాళీ ప్రదేశముతో ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30'-0" రోడ్డు, పడమర: ఓపెన్ ప్లాట్ నెం. 738, ఉత్తరం : ఓపెన్ ప్లాట్ నెం.736, దక్షిణం : ఇతరుల ఓపెన్ ప్లేస్. | | |
| 9 | 1. శ్రీ రాజమల్లు బొప్పనపెల్లి ..... ఋణగ్రహీత, 2. శ్రీమతి తిరుమల బొప్పనపెల్లి .....సహ-ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 14-30 వెంకట్రావుపేట, వెంకట్రావుపేట, అర్బన్, దండేపల్లె, తెలంగాణ, ఇండియా- 504215. LAN - AP/WGL/MHIL/A000000032 | 27.11.2024 & రూ.10,69,128/- (రూపాయలు పది లక్షలు అరవై తొమ్మిది వేల నూట ఇరవై ఎనిమిది మాత్రమే) | 12.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- మంచిర్యాల జిల్లా, లక్సెట్టిపేట్ మండలం, వెంకట్‌రావ్‌పేట్ గ్రామ పంచాయతీ, వెంకట్‌రావ్‌పేట్ గ్రామం వద్ద ఉన్న 726.00 చ.గ.లు లేదా 607.02 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, 300 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 14-30 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: కాంద్రపు శంకరయ్య ఇల్లు, పశ్చిమం: 10-00 వెడల్పు రోడ్డు, ఉత్తరం: గంధం నర్సయ్య భూమి, దక్షిణం: రోడ్డు. | | |
| 10 | 1. శ్రీ మంగ చిలుక ..ఋణగ్రహీత, 2. శ్రీమతి చిలుకా రామ్ రెడ్డి ..సహ-ఋణగ్రహీత ఇరువురి నివాసం: ఇం.నెం. 1-90, కొత్తపెల్లి, రాణిపురం రోడ్, పి.హెచ్.సి. కొత్తపల్లి దగ్గర, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505451 మరియు సర్వే నెం. 117/ఇ, ఇం.నెం. 1-89/1, కొత్తపల్లె, కరీంనగర్, సెమీ అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505451 LAN - AP/WGL/KRNR/A000000611 | 27.11.2024 & రూ.9,74,642/- (రూపాయలు తొమ్మిది లక్షలు డెబ్బై నాలుగు వేల ఆరు వందల నలభై రెండు మాత్రమే) | 15.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో గంగాధర, జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ పరిధిలో కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలం కొత్తపల్లి (హెచ్) గ్రామంలో ఉన్న 117/ఇఇ లో 318.25 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నం.1-89/1 ఉన్న గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్లతో కూడిన ఇంటి ఆస్తి, (ప్లింత్ ఏరియాతో సహా). ఆస్తి సరిహద్దులు: తూర్పు: అనంత రెడ్డి భూమి, పశ్చిమం: సిహెచ్. లక్ష్మీ రెడ్డి భూమి, ఉత్తరం: చంద్ర రెడ్డి మరియు వెంకట్ రెడ్డి భూమి, దక్షిణం: రాణిపురం (రాణిపురం రోడ్డు) వైపు దారితీసే రహదారి. | | |
| 11 | 1. శ్రీ దాసరి శ్రీకాంత్ ..ఋణగ్రహీత, శ్రీ దాసరి బాలమణి ...సహ-ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-30, గొల్లపల్లి, సిరిసిల్ల, గొల్లపల్లి, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, భారతదేశం - 505305 LAN - AP/KRM/VMLD/A000000141 & CO/CPC/CPCO/A000000245. | 27.11.2024 & రూ.11,05,419/- (రూపాయలు పదకొండు లక్షలు ఐదువేల నాలుగు వందల పంతొమ్మిది మాత్రమే) | 12.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ :- రాజన్న సిరిసిల్ల జిల్లా, యెల్లారెడ్డిపేట్ మండలం, గొల్లపల్లి గ్రామం వద్ద ఉన్న 77.70 చ.గ.లు లేదా 64.96 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 68.37 చ.గ.లు (9.33 చ.గ.ల ప్రభావిత ఏరియా) విస్తీర్ణము గల భూమిలో 394.42 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 4-30 గల నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి ఇల్లు, ఆస్తి సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్డు, గొల్లపల్లి నుండి రాజన్నపేట గ్రామం, పశ్చిమం: దాసరి యల్లయ్య ఇల్లు, ఉత్తరం: దాసరి శ్రీనివాస్ ఓపెన్ ప్లేస్, దక్షిణం: దాసరి యల్లయ్య ఓపెన్ ప్లేస్. | | |
| 12. | 1. శ్రీ యల్లా జల ..ఋణగ్రహీత, 2. శ్రీ యల్లా మహిపాల్ రెడ్డి ...సహ-ఋణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-51/7, ముత్యంపేట, మల్లియల్ జగిత్యాల్, 505452., ముత్యంపేట, ముత్యంపేట్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, భారతదేశం- 505452. LAN - AP/KRM/JGTL/A000000258. | 27.11.2024 & రూ.9,84,173/- (రూపాయలు తొమ్మిది లక్షలు ఎనభై నాలుగు వేల నూట డెబ్బై మూడు మాత్రమే) | 12.03.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) వివరణ:- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలోని జగిత్యాల జిల్లా, మల్లియాల్ మండలం, ముత్యంపేట శివారు & జి.పి. వద్ద ఉన్న 546.57 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 287.34 చ.గ.లు లేదా 240.25 చ.మీ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి యొక్క ఇం.నెం. 4-51/7 కలిగి ఉన్న ఆస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: యల్లా మల్లా రెడ్డి ఓపెన్ ప్లేస్, పశ్చిమం: యల్లా తిరుపతి రెడ్డి ఓపెన్ ప్లేస్ & ఇల్లు మరియు రోడ్డు, ఉత్తరం: కాంధారి ముత్యం రెడ్డి ఓపెన్ ప్లేస్, దక్షిణం: యజమానుల ఇల్లు. | | |

తేది: 16.03.2025, ప్రదేశం: కరీంనగర్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**MANAPPURAM HOME FINANCE LTD.** — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన ఋణగ్రహీత/లు, సహ-ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని ఋణగ్రహీత/లు, సహ-ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | ఋణ ఖాతా నెం. | ఋణగ్రహీత/లు, సహ-ఋణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP0111003458 | పెరుక వంశీ, ముక్కపల్లి మహేశ్వరి, పెర్క ఎల్లవ్వ, పెర్క అశోక్ | తెలంగాణ, పిన్-502103, మెదక్, పి.ఓ సిద్దిపేట్ హెచ్‌ఓ, సిద్దిపేట్, అరుంధతి గార్డెన్ దగ్గర, సిద్దిపేట్, ఇ.నెం. 2-3-135 | 12-02-2025 | Rs. 12,43,750/- | Rs. 29,59,205/- & Rs.7,39,801/- | 19-03-2025 | 15.04.2025 న మ॥ 3.00గం॥ల వరకు |

వేలం ప్రదేశము: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, బోయిగల్లీ, వీక్లి బజార్, శివాజీనగర్, నిజామాబాద్-503001

నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన ఋణగ్రహీత/లు, సహ-ఋణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్ముటకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 16.03.2025, ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


# మల్హర్‌లో రేపు ప్రజావాణి ప్రారంభం

మల్హర్, మార్చి 15(నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహిస్తుండగా ఈ నెల 17 నుంచి మల్హర్ మండలంలో సైతం ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల స్థాయి అధికా రులు హాజరవుతారని, మండలంలోని ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# సమస్యలు పరిష్కరించండి

### మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకుడు కందునూరి కుమార్



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మూడో వార్డు లోని సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహ మ్మద్ రియాజ్ కి బిజెపి నాయకుడు కందునూరి కుమా ర్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ మూడో వార్డులో సమస్యలు వా హనాల వేగాన్ని నియంత్రించడం కోసం స్పీడ్ బేక ర్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అలాగే కోతుల బెడద, రహదారికి ఇరువైపులా మట్టిని, రోడ్డుపై ఉన్న ఇసుకను తొలగించాలని వినతి ప త్రంలో పేర్కొన్నామని అన్నారు. మున్సి పల్ క మిషనర్ స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

### రూ.6600 నగదు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం....

**పెద్దపల్లి రూరల్ మార్చ్ 15 (నినాదం):** జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలిగేడు గ్రామంలో ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు జూలపల్లి ఎస్సె స్థావరానికి చేరుకున్నారు.పేకాట ఆడుతున్న ఇందాకె తిరుపతి 2. ఇందరపు నారాయణ మరియు 3. ఐట్ల బాలాజీ అను వారిని చాకచక్యంగా పట్టుకొని వారి నుండి రూ,6600 నగదు మరియు 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.పేకాటరాయు ళ్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇట్టి రైడింగ్ లో గారి వెంట హెడ్ కానిస్టేబుల్ శంతయ్య,కానిస్టేబుల్ లు మనోహర్, పవన్, అజీమొద్దీన్ ఉన్నారని జూలపల్లి ఎస్సై సిహెచ్.సనత్ కుమార్ తెలిపారు.



# బ్యాంక్ ఆఫ్ బరోడా న్యూఢిల్లీలో ఫిజిటల్ శాఖ ప్రారంభం

**న్యూఢిల్లీ,(నినాదం):** బ్యాంక్ ఆఫ్ బరోడా, దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటి, న్యూఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్‌లో నూతన ఫిజిటల్ శాఖను ప్రారంభించింది. ఈ శాఖ విని యోగదారులకు ఆధునిక బ్యాంకింగ్ అనుభవాన్ని అందిం చేందుకు ఉద్దేశించబడింది.బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈవో దేబదత్త చంద్ ఈ శాఖను ప్రారం భించారు. జనరల్ మేనేజర్ మరియు జోనల్ హెడ్ రాకేష్ కుమార్ శర్మ, ఇతర సీనియర్ అధికారులు మరియు కస్ట మర్లు పాల్గొన్నారు.దేబదత్త చంద్ మాట్లాడుతూ, "ఈ ఫిజి టల్ శాఖ ద్వారా కస్టమర్లకు సౌకర్యవంతమైన మరియు ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టు కున్నాము. ఇది దేశవ్యాప్తంగా ఐదవ ఫిజిటల్ శాఖ. ఈ శాఖ స్వీయ-సేవ కియోస్క్‌లు, వీడియో కాంటాక్ట్ సెంటర్ మరియు యూనివర్సల్ సర్వీస్ డెస్క్‌లను కలిగి ఉంది. ఇది కస్టమర్లకు మరింత మెరుగైన సేవలను అందిస్తుంది."ఈ ఫిజిటల్ శాఖలో కస్టమర్లు పాన్ అప్‌డేషన్, అకౌంట్ స్టేట్



మెంట్, టీడీఎస్ సర్టిఫికేట్, నామినీ అప్‌డేషన్ వంటి సేవల ను స్వీయ-సేవ కియోస్క్‌ల ద్వారా పొందవచ్చు. హోమ్ లోన్, సేవింగ్స్ అకౌంట్, టర్మ్ డిపాజిట్, కార్ లోన్ వంటి సమాచారం కోసం వీడియో కాంటాక్ట్ సెంటర్ ద్వారా బ్యాంక్ అధికారులను సంప్రదించవచ్చు. అలాగే, యూనివ ర్సల్ సర్వీస్ డెస్క్‌ల ద్వారా వ్యక్తిగత సేవలను పొంద వచ్చు.ఈ శాఖ ప్రారంభంతో బ్యాంక్ ఆఫ్ బరోడా తన కస్ట మర్లకు మరింత మెరుగైన ఆధునిక సేవలను అందించడా నికి కృషి చేస్తోంది.



## దక్షిణాది తురుపుముక్క..


# పవన్‌కళ్యాణ్.!

జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించన ఘనుడు ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది. హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కల్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ చేసిన ప్రసంగ పాఠం ఆయనలో లోలోతుగా ఉన్నా పరిణతి చెందిన నాయకుడిని చూడవచ్చు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడ తామని ప్రకటించిన తీరును చూశాక తప్పకుండా పవన్ దక్షిణ్యాది రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తారనడం లో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఆయన మాటమీద నిలబడతారని కూడా చెప్పవచ్చు. డిప్యూటి సిఎంగా ఇప్పటికే ఆయన చేపట్టిన పనులు ప్రజల్లో విశ్వాసం నింపాయి. సమస్యలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న తీరు కూడా ప్రజల్లో ఆదరణను పెంచాయి. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని హిందీవ్యతిరేక తీరును గట్టిగానే తూర్పార బట్టారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో చేసిన ప్రసంగం ఇప్పుడు రాకీయాల్లో మార్పుకు శ్రీకారం అవుతుందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లో సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని ఇలా చెబుతూ పోతుంటే...ఆయన ధృడసంకల్పాన్ని చూడవచ్చు. ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజకీయంగా విభేదించినా పవన్ కళ్యాణ్ దక్షిణ భాతర దేశంలో మరో అద్భుతమైన నేతగా నిలబడతారనడంలో సందేహం లేదు.

## సునీతా విలియమ్స్‌కు..

# లైన్‌క్లియర్

### •రోదసీలోకి దూసుకెళ్లిన ఫాల్కన్



వాషింగ్టన్, మార్చి15 (నినాదం న్యూస్): మూడోసారి రోదసీలోకి వెళ్లి అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భూమ్మీద కాలుమోపే దిశగా అడుగులు పడ్డాయి. నాసా-స్పేస్ ఎక్స్‌లు తాజాగా క్రూ-10 మిషన్‌ను చేపట్టాయి. నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు కెన్నడీ స్పేస్‌సెంటర్ నుంచి నింగిలోకి తీసుకెళ్లింది. దాదాపు తొమ్మిది నెలలుగా సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌అంతరిక్ష కేంద్రం లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు మూడు రోజుల క్రితం క్రూ-10 మిషన్ ను చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే చివరి నిమిషంలో సాంకేతిక కారణాలతో ఆ ప్రయోగాన్ని నిలిపేశారు. తాజాగా వారిని తీసుకొచ్చేందుకు మళ్లీ ప్రయోగం చేపట్టారు. డ్రాగన్ క్యాప్సుల్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన వారిలో అన్నె నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ వ్యోమగాములు ఉన్నారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు చేరుకున్నారు. స్టార్‌లైనర్‌లో సమస్యలు తలెత్తడంతో వారు లేకుండానే అది భూమిపైకి చేరింది. దీంతో వారిని తీసుకురావడానికి పలు అవాంతరాల దాదాపు తొమ్మిది నెలల తర్వాత నలుగురు వ్యోమగాములను ఐఎస్ఎస్‌కు పంపించారు.

## మరోవారం రోజుల్లో..

# ఐపిఎల్



### •వేసవిలో మజా ఇవ్వనున్న టోర్నీ

ముంబై, మార్చి15(నినాదం న్యూస్):


క్రికెట్‌లో మరో మజా గేమ్ ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ఈ క్రమంలో ఐపిఎల్‌కు తెరలేవనుంది. అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ సీజన్ 2025కి మార్చి 22న ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్ తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

> ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

రహానె సారథిగా రావడంతో జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఇలా బరిలో ఉన్న పది జట్లలో కూడా ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో మెగా టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగ ళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపిక య్యారు. కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచు కోవాలని ఈ మూడు జట్లు తహతహలాడు తున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానే కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టను న్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకు నేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్ప గించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్ట్‌లు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావం తులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తు న్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా టైటిల్‌పై కన్నేసింది. కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ రెండు విభాగాల్లోనూ సమతూకంగా కనిపిస్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, కమిందు మెండిస్‌లతో హైదరాబాద్ బలంగా ఉంది.

# మరో దుందుడుకు చర్య దిశగా ట్రంప్?

## 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే యోచన



వాషింగ్టన్, మార్చి15(నినాదం న్యూస్): ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అఎ÷-గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయ నున్నారని ప్రచారం. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

## పక్షులు, మూగజీవాలపై దయ చూపండి..

రోజు రోజుకు తీవ్రమవుతున్న ఎండాకాలం, పర్యారాణంలో జరిగిన మార్పుల వలన మామూలుగా ఉండాల్సిన ఎండ తీవ్రత కంటే హెచ్చుగా వీస్తుంది. పెద్ద వాళ్లే ఎండ తీవ్రతను భరించలేకపోతున్నారు, మధ్యాహ్నం అయ్యేసరికి ఎవ్వరు బయటకు సంచరించలేకపోతున్నారు. వృద్ధులు, చిన్నారులకు మరింత కష్టం అవుతుంది. మనుషులే ఈ తీవ్రతను భరించలేకపోతున్నారు, మరి ప్రకృతిలో భాగమైన మూగజీవాలు, పక్షుల పరిస్థితి దయనీయంగా మారింది, ఆక్సిజన్ అందించాల్సిన చెట్లు, ఎండిపోయే పరిస్థితిలోకి వస్తున్నాయి, విపరీతమైన ఈ ఎండ తీవ్రత నుంచి పక్షులను, మూగ జీవాల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపైన ఉన్నది, మీ ఇంటి ఆవరణలో, కార్యాలయం ఆవరణలో, ఎత్తైన భవనాలమీద పక్షులకు కోసం ప్రతిరోజు నీటిని, ఆహారాన్ని ఉంచండి, కాలనీలలో, రోడ్ల పక్కన చిన్న కుండీలను ఏర్పాటు చేసి నీళ్లు పోయండి వీధి శునకాలు, పిల్లులకు, ఇతర జంతువులకు దాహార్తిని తీర్చినవాళ్లు అవుతారు, అవకాశం ఉంటే ఆహారాన్ని కూడా అందించండి. ఎండ తీవ్రతకు మొక్కలు, చెట్లు ఎండిపోతున్నాయి, మీ ఇంటికి దగ్గర్లో, కార్యాలయంకు దగ్గర్లో ఉండే మొక్కలకు, చెట్లకు కొంత నీరును ప్రతిరోజూ అందించండి, వాటి ప్రాణాలకు కాపాడితేనే మీ ప్రాణాలకు ఊపిరి అందుతుంది. ఎవరికీ వాళ్ళు చేసే చిన్న ప్రయత్నం ఎక్కడికక్కడ పక్షులకు, మూగజీవాలకు, చెట్లకు ఉపయోగం ఉంటుంది. అన్నిటికి సంరక్షించుకోవడం మన కనీస దర్మం. ప్రకృతి అంటేనే అన్ని టి కలయిక, అన్ని ఉన్నప్పుడే ప్రకృతి అందంగా కనిపిస్తుంది. అందమైన ప్రకృతిలో మీరు చేసే చిన్న సహాయం చాల గొప్ప సహాయం అవుతుంది. మొక్కలను విరివిగా నాటండి, వృక్షాలు, మహావృక్షాలుగా మారే వరకు సంరక్షించండి, భవిష్యత్తు తరాలకు ప్రకృతి సంపదను అందించండి.


# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

### మార్చి 16 పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా..

**'అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరుతున్నది.**

> **ఆయనదీక్షను చేపట్టాక విరమించడానికి రెండు షరతులు**
> 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం.
> 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం.

మహాత్మాగాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరే కంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు.



1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది."

" పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు." "మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి." అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022 - 66211000. బ్రాంచ్: కోరుకొండ రోడ్ రాజమండ్రి

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము. విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇవ్వబడుతున్నది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల &హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీన త తేదీ | రావల్సిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ.లలో | ఆస్తి తనిఖీ తేదీ | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP011 6012460 | కొండేపూడి క్రాంతి & ఆశాలత కొండేపూడి & వేలంగి నవీన్‌కుమార్ | సర్వే నెం. 293, బ్లాక్ నెం.7 సమీప నెం.8 29, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, జాతీయ రహదారి రోడ్డు దగ్గర, జగ్గంపేట, పి.ఓ. రామవరం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్, పిన్: 533435 | 12-02-2025 | Rs. 3.25,376/- | Rs. 03,24,000/- & Rs. 81,000/- | 19-03-2025 | 15-04-2025 న మ.3.00 గం.ల వరకు |

**వేలం ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. 1వ అంతస్తు, డి.నెం. 24-1-46, వీవర్స్ కాలనీ, వార్డు నెం.12, కోరుకొండ రోడ్, రాజమండ్రి, రిలయన్స్ స్మార్ట్ ప్రక్కన, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 533101.
**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనేందుకు, కాగోరు బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి ద్వారా బయానా నగదును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకపు ధరను అమ్మకం తెలియజేసిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమును కలిగి ఉండరు. (4) ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. (5) అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ నుండి క్లెయిమ్‌లు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన / అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. (7) బయానా మొత్తాన్ని చెల్లించడానికి కాగోరు బిడ్డరు వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ వేళల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చును. (8) ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.
తేదీ: 16.03.2025, ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పవన్‌కళ్యాణ్ మాటలకు..

# చిరంజీవి ఫిదా

- ట్విటర్ వేదికగా పోస్టు



**అమరావతి, మార్చి15(నినాదం న్యూస్):** జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్పీచ్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తమ్ముడు పవన్ స్పీచ్ చూసి ఫిదా అయిపోయానని అన్నారు. తమ్ముడి స్పీచ్ గురించి చెబుతూ చాలా ఎమోషల్ అయ్యారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రియమైన నా తమ్ముడు పవన్ కళ్యాణ్.. జనసేన పార్టీ ఆవిర్భావ సభలో నువ్వు ఇచ్చిన స్పీచ్ చూసి ఫిదా అయిపోయాను. సభలో పాల్గొన్న అశేష జనసంద్రంలాగే నా మనసు కూడా ఉప్పొంగిపోయింది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడొచ్చాడన్న నమ్మకం మరింత బలపడింది. ప్రజా సంక్షేమం కోసం ఉద్యమస్ఫూర్తితో నీ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను. జనసైనికులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. గురువారం పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభలో జనసైనికులు, పవన్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్పీచ్, మాట్లాడిన కొన్ని విషయాలు రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యాయి. స్పీచ్ మొదట్లోనే పవన్ కళ్యాణ్ తెలంగాణ గురించి మాట్లాడారు. ఆంధ్ర గడ్డ మీద జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అంటూ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. ' కరెంట్ షాక్ తగిలి చనిపోయేటువంటి నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు ఆంజనేయ స్వామి దీవెనలు, నా అభిమానుల దీవెనలే. జనసేన పార్టీ జన్మస్థలం తెలంగాణ. నాకు గద్దర్ అంటే అభిమానం. నేను దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యాను. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా అనే మాటలు నిజం చేశాం' అని అన్నారు.

Union Bank of India
**కోటేపల్లి బ్రాంచ్, వికారాబాద్ జిల్లా, మొబైల్ నెం. 8452956592**
ఇ-మెయిల్ ఐడి: ubin0808253@uniobankofindia.bank

**కారు అమ్మకము కొరకు**
మేము కారు వేలము నిర్వహిస్తున్నాము, వాటి వివరాలు దిగువ విధముగా ఉన్నవి.

| రుణగ్రహీత పేరు & చిరునామా | వాహనము నెం. | తయారీ | తయారీ సం॥ | రిజర్వు ధర (రూ.) |
|---|---|---|---|---|
| 1. శ్రీ గడ్డకింది అంజయ్య తండ్రి ఎల్లయ్య, డి.నెం. 10-43, కోటేపల్లి, వికారాబాద్-501106. | TS 34 D 9605 | Maruthi Swift VDI Diesel | 2020 | రూ. 2,50,000/- |

2. శ్రీ గడ్డకింది దినేష్ కుమార్ తండ్రి జి. అంజయ్య, 10-43, కోటపల్లి, వికారాబాద్,
3. శ్రీ పామరి బాల్‌రాజ్ తండ్రి బాలయ్య, 7-48, 7 వార్డు, కోటపల్లి, వికారాబాద్-501106.

వేలం తేదీ మరియు సమయం: 28.03.2025న ఉ. 10.30 గం॥లు.
వేలం ప్రదేశం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటేపల్లి బ్రాంచ్, కోటేపల్లి
కోటేపల్లి వద్ద చెల్లించబడేలా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటేపల్లి బ్రాంచ్ పేరున తీసిన డిడి (గెలుపొందని బిడ్డర్లకు వాపసు చేయబడును) రూపంలో రిజర్వు ధరలోని 10% బయానా మరియు ఆఫర్ లెటరుతో పాటు సీలు వేసిన కొటేషన్లు కోరుతున్నారు. గెలుపొందిన బిడ్డరు వెంటనే నగదు/డిడి రూపములో ఆఫరు మొత్తములోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలినది అమ్మకము తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను. కారు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" నిబంధనపై వేలము వేయబడుతుంది. అధీకృత అధికారి ఎటువంటి కారణము తెలియజేయకుండా ఆఫర్/కొటేషన్లు అంగీకరించవచ్చును/ తిరస్కరించవచ్చును లేదా వేలమును వాయిదా వేయు/రద్దు చేయు అధికారం కలిగియున్నారు. తనిఖీ తేది: 27.03.2025. తదుపరి వివరాల కొరకు సంప్రదించగలరు: 8452956592.
తేది: 06.03.2025, ప్రదేశం: కోటేపల్లి — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India
**మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (Sol Id: 13831)**
మహబూబ్ నగర్ రీజియన్, సంప్రదించు మొబైల్ : 8688794150,
Email Id: ubin0813834@unionbankofindia.Bank
Ref: 13831/SARFAESIA/Demand Notice/ 901250258-1/2024-25 Date: 04-03-2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్**

దిగువ వారికి
**రుణగ్రహీత/దరఖాస్తుదారు:** మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా దాని భాగస్వామి/మేనేజింగ్ పార్టనర్
**మేనేజింగ్ పార్టనర్స్:** శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య **హామీదారు:** శ్రీమతి శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్ **చిరునామా-1:** డోర్ నెం.14-2/24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్‌నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్లగూడెం (గ్రామం), నల్గొండ మండలం & జిల్లా, తెలంగాణ- 508001, **చిరునామా-2:** నెం. ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, కొత్త బస్టాండ్ దగ్గర, బై-పాస్ రోడ్, సూర్యాపేట్, తెలంగాణ - 508213, **చిరునామా 3:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మండలం, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211.
మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com

**మేనేజింగ్ పార్టనర్:** శ్రీ.రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, **చిరునామా-1:** డోర్ నెం.14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్‌నగర్ దేవాలయం (ఓల్డ్ సిటీ), మామిళ్లగూడెం (గ్రామం), నల్గొండ మండలం & జిల్లా, తెలంగాణ- 508001. **చిరునామా -2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, కొత్త బస్టాండ్ దగ్గర, బై-పాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508 213.
మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com

**పార్టనర్:** శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య **చిరునామా-1:** డోర్ నెం.14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్‌నగర్ దేవాలయం (ఓల్డ్ సిటీ), మామిళ్లగూడెం (గ్రామం), నల్గొండ మండలం & జిల్లా, తెలంగాణ- 508001. **చిరునామా-2:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మండలం, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ- 508211.
మొబైల్: 9848993563, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com

**హామీదారు:** శ్రీమతి రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్ **చిరునామా-1:** డోర్ నం.14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్‌నగర్ దేవాలయం (ఓల్డ్ సిటీ), మామిళ్లగూడెం (గ్రామం), నల్గొండ మండలం & జిల్లా, తెలంగాణ- 508001. **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, కొత్త బస్టాండ్ దగ్గర, బై-పాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213
మొబైల్: 9963254353, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com

**సర్/మేడమ్,**
విషయం: సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్య నోటీసు - మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ (రుణగ్రహీత), శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ (మేనేజింగ్ పార్టనర్), తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, శ్రీ తాండు శ్రీనివాసులు (పార్టనర్), తండ్రి తాండు లచయ్య & శ్రీమతి శ్రీ రాపర్తి రమణ (గ్యారంటర్), భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్ వారు మా బ్యాంకు వద్ద వినియోగించుకున్న క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి- 03.03.2025న ఎన్‌పిఎగా వర్గీకరించబడింది.
రుణగ్రహీత మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ (రుణగ్రహీత), శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ (మేనేజింగ్ పార్టనర్), తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, శ్రీ తాండు శ్రీనివాసులు (పార్టనర్), తండ్రి తాండు లచయ్య & శ్రీమతి శ్రీ రాపర్తి రమణ (గ్యారంటర్), భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్ వారు బకాయిలు/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (sol id: 13831) వద్ద మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ (రుణగ్రహీత), శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ (మేనేజింగ్ పార్టనర్), తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, శ్రీ తాండు శ్రీనివాసులు (పార్టనర్), తండ్రి తాండు లచయ్య & శ్రీమతి శ్రీ రాపర్తి రమణ (గ్యారంటర్), భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్ యొక్క వ్యాపార రుణ ఖాతాను 03.03.2025 నుండి వర్తింపుతో ఎన్‌పిఎ గా వర్గీకరించారని మేము మీకు తెలియజేయడమైనది. బకాయి మొత్తం: 04.03.2025 నాటికి రూ.3,43,93,631/- (రూపాయలు మూడు కోట్ల నలభై మూడు లక్షలు తొంభై మూడు వేల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒకటి మాత్రమే) + నేటి వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు సదరు ఖాతాలో క్రింద చూపిన విధంగా బకాయి ఉన్నాయి:

| పరిమితి స్వభావం | పరిమితి మొత్తం (రూ.లక్షలలో) | వర్తించు వడ్డీ రేటు (సాలీన %) | రావల్సిన బకాయి మొత్తం (రూ.లలో) |
|---|---|---|---|
| CCGEN-138315010000005 | 250.00 | 9.40% | రూ.2,51,60,985/- +ఇప్పటి వరకు వడ్డీ & ఇతర చార్జీలు |
| UAILS-138316040000001 | 100.00 | 9.00% | రూ.92,32,646/- +ఇప్పటి వరకు వడ్డీ & ఇతర చార్జీలు |
| | | పూర్తి మొత్తం | రూ.3,43,93,631/- +ఇప్పటి వరకు వడ్డీ & ఇతర చార్జీలు |

మేము పదే పదే డిమాండ్ చేసినప్పటికీ, మీ ఖాతాలో ఉన్న మొత్తం చెల్లించలేదు / మీరు మీ బాధ్యతలను తీర్చలేదు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం, 04.03.2025 నుండి పైన పేర్కొన్న విధంగా ఒప్పంద వడ్డీ రేటుతో కలిపి రూ.3,43,93,631/- (రూపాయలు మూడు కోట్ల నలభై మూడు లక్షలు తొంభై మూడు వేల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒకటి మాత్రమే) మరియు మీరు అమలు చేసిన రుణ పత్రాల నిబంధనలు మరియు షరతుల ప్రకారం నెలవారీ వాయిదాలతో మొత్తాన్ని చెల్లించమని మిమ్మల్ని కోరుతూ ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మీ రుణ బాధ్యతలను పూర్తిగా తీర్చాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము, లేనిచో సదరు చట్టం ప్రకారం ఇవ్వబడిన ఏదైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా బ్యాంకు పేరున మీచే అమలు చేయబడిన సెక్యూరిటీలను అమలు చేయుటకు మేము ముందుకు సాగెదము.

**ప్రైమరీ సెక్యూరిటీ: స్టాక్/బుక్ డెట్స్ & ప్లాంట్ మిషనరీ యొక్క తనఖా.:**
తెలంగాణ- 508001, నల్గొండ మండలం & జిల్లా, మామిళ్లగూడెం (గ్రామం), హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, డోర్ నెం. 14-2-24 వద్ద ఉన్న పైన తెలపబడిన ప్లాంట్ & మెషినరీ మరియు ప్రైమరీ సెక్యూరిటీగా మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ (%ఎఆట అం%: (cif id: 901250258) కు తనఖా పెట్టిబడిన దిగువ ప్లాంట్ & మెషినరీ/ఎక్విప్‌మెంట్/ యుటిలిటీస్.

**పి & ఎం/ ఎక్విప్‌మెంట్ / వినియోగాల వివరణ**
(1) క్లారిటీ కలర్ సార్టర్ 320 ఛానెల్‌లు, 40 ఎంటి సిలో (2 సెట్‌లు) & 8 అంగుళాల బకెట్ ఎలివేటర్ (2 సెట్‌లు), (2) పూర్తిగా ఎలక్ట్రానిక్ లారీ వెయి బ్రిడ్జ్ (3) 32 ఎంటి డ్రైయర్ ప్లాంట్ (రా) & ఫర్నేస్ (4) ఆటోమేటిక్ లోడింగ్ మెషిన్ (5) స్టోన్ సెపరేటర్ (6) బ్లోవర్ 7.5 హెచ్‌పి (7) హస్క్ ఫ్యాన్ (8) సెపరేటర్ విఎఫ్‌డి ప్యానెల్-సిఇ (9) ఆర్‌పిఎస్ 20-సిఇ కొరకు విఎఫ్‌డి ప్యానెల్ సెన్సార్ (10) రైస్ వైటెనర్లు (11) బ్లోవర్ 15 హెచ్‌పి (12) వైటెనర్లు (13) బ్లోవర్ 12.5 హెచ్‌పి (14) సిల్కీ పాలిషర్ (15) బ్లోవర్ 10 హెచ్‌పి (16) లెంగ్త్ గ్రేడర్ (17) సిఫ్టర్ 125 (18) గ్రెయిన్ డిశ్చార్జర్ 28 అడుగులు (19) 10" గ్రెయిన్ డిశ్చార్జర్ (20) మోటార్లు 30 హెచ్‌పి (21) మోటార్లు 40 హెచ్‌పి (22) మోటార్లు 60 హెచ్‌పి.
**కొల్లేటరల్ సెక్యూరిటీ:**

**ఆస్తి యొక్క షెడ్యూల్**
శ్రీమతి రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణకి చెంది ఉంది తెలంగాణ- 508213, సూర్యాపేట్ జిల్లా, చివేముల మండలం, ఐలాపురం గ్రామంలో ఉన్న 2758.10 చ.గ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం.1, 2, 7, 8, 9, 10, 11 & 12 గల సర్వే నెం.లు 94/ఇ1/1, 95ఎ2, 95ఇఇ, 95ఆర్‌యు1, 95ఎ, 95ఎ4, 95వియు1లలోని నివాస ఖాళీ ప్లాట్ యొక్క చట్టబద్ధ తనఖా. **సరిహద్దులు: ప్లాట్ నెం.1 & 2 కొరకు: ప్లాట్ నెం.1 & 2 కొరకు వాస్తవ ప్రకారం: తూర్పు: ప్లాట్ నెం.3 & 4, పశ్చిమం: కాంపౌండ్ వాల్ & రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.5, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు. ప్లాట్ నెం.7 నుండి 12 వరకు: ప్లాట్ కొరకు వాస్తవ ప్రకారం. తూర్పు: 33'-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇతరుల రోడ్డు, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.6**

1. మీరు 60 రోజుల్లోపు బకాయిలను చెల్లించడంలో విఫలమైతే మరియు ఈ చట్టం ప్రకారం బ్యాంక్ తన అన్ని హక్కులను వినియోగించుకుంటే మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకంతో బకాయిలు పూర్తిగా సంతృప్తి చెందకపోతే, మీ నుండి మిగిలిన మొత్తాన్ని తిరిగి పొందడానికి మేము లా/డెట్ రికవరీ ట్రిబ్యునల్‌లో మీపై తగిన చట్టపరమైన చర్య తీసుకోవలసి ఉంటుందని గమనించగలరు.
2. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత, బ్యాంకు అనుమతి లేకుండా సాధారణ వ్యాపార ప్రక్రియలో తప్ప పైన పేర్కొన్న సెక్యూరిటీలను విక్రయించుట లేదా వ్యవహరించడం నుండి మీరు నిరోధించబడ్డారని మీరు గమనించాలి. ఇందులో దేనినైనా మీరు ఉల్లంఘించినట్లయితే, తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని దయచేసి గమనించగలరు.
3. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, నోటీసు ప్రచురించే తేదీకి ముందు లేదా సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి పబ్లిక్ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు లేదా టెండర్లను కోరడం ద్వారా లేదా పబ్లిక్ వేలం కోసం తేదీకి ముందు ఎప్పుడైనా మాకు అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు పైన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడం ద్వారా మీరు సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనవచ్చును.

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (sol id: 13831)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఓటుచైతన్యంతో రాజ్యాధికారం అందించిన మహనీయుడు కాన్షిరాం



**కొడంగల్, మార్చి 15 (నినాదం న్యూస్):** బిఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాన్యవర్ కాన్షిరాం జయంతి వేడుకలు కొడంగల్ పట్టణ కేంద్రంలో, నియోజకవర్గ పరిధిలోని చిల్ముల్ మైలారం గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు.కాన్షిరాం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు.అనంతరం కాన్షిరాం జీవిత చరిత్ర ను గుర్తు చేసుకున్నారు. అగ్రవర్ణాల చేతిలో ఉన్న రాజ్యాధికారం బడుగు బలహీన వర్గాలకు అందివ్వాలని సైకిల్ తొక్కుతూ ఊరూరా ఓటు చైతన్యం చేసి, ఓటు హమారా-సీటు తుమ్హారా-నహీచలేగా, ఓటు హమారా-సీటు హమారా నినాదం తో ఉత్తరప్రదేశ్ లో బడుగు బలహీన వర్గాలకు అధికారం అందించిన మహనీయుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో కొడంగల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, వెంకట్, సాయిలు,జగన్నాథ్, చిల్ముల్ మైలారం లో బి.ఆంజి, ఎం.సాయిలు, డిఎస్పి నాయకులు వెంకట్ రాములు, నిఖిల్ కుమార్, హన్మంతు,శ్రీకాంత్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### తంగడపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో..

## కృత్రిమ మేధోసంపత్తి కార్యక్రమం



**చేవెళ్ల, మార్చి 15(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామం ఎంపీపీ ఎస్ పాఠశాలలో కృత్రిమ మేధోసంపత్తి (ఏఐ) ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా చేవెళ్ల మండల విద్యాధికారి శ్రీపురం దాస్ హాజరయ్యారు. అలాగే గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు యాదవ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపురం దాస్ మాట్లాడుతూ, ఎంపీపీ ఎస్ తంగడపల్లి పాఠశాల రంగారెడ్డి జిల్లాలో ఓ మంచి గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. కృత్రిమ మేధోసంపత్తి ఆధారిత విద్యావిధానం ద్వారా విద్యార్థుల్లో కంప్యూటర్ నాలెడ్జి పెరిగి, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే అవకాశాలు విస్తరించనున్నాయని తెలియజేశారు. చేవెళ్ల మండల పీఆర్టీయూ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దయానందం, రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఆధునిక విద్యా పద్ధతులను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు కొత్తదనం నేర్పే ఈ కార్యక్రమం ద్వారా వారికి మెరుగైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కృత్రిమ మేధోసంపత్తిపై అవగాహన పెంచుకున్నారు.

### వినియోగదారులకు హక్కులతో పాటు..

## బాధ్యతలు ఉండాలి




**భూపాలపల్లి, మార్చి 15 (నినాదం న్యూస్):** వినియోగదారులకు హక్కులతో పాటు భాధ్యతలు కూడా ఉంటాయని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డీఓ నరేష్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులు, సరైన ధర, భద్రతా ప్రమాణాలు కలిగిన వస్తువులు పొందడం వినియోగదారుల హక్కు అని, వస్తువుల పట్ల అవగాహన కలిగి విక్రయాల్లో మోసాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు అనేక చట్టాలున్నప్పటికీ, ప్రజలు తమ హక్కులపై అప్రమత్తంగా ఉండాలని వారు వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు, నాణ్యమైన వస్తువులు, వస్తు తూకములో అక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే "స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన" అంశము మీద క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్, లీగల్ మెట్రాలజీ టెక్నికల్ అసిస్టెంట్ డి రాజగోపాల్, డీఈఓ కార్యాలయ ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లయ్య, డీలర్స్ అసోసియేషన్ నుండి రాధాకృష్ణ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### నా జీవితంలో..

# ఎన్నో అలుపెరుగని పోరాటాలు

- సహకరించండి.. మరింత అభివృద్ధి చేస్తాం
- 22 ఏళ్లలో రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తా..
- ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు



**అమరావతి, మార్చి15(నినాదం న్యూస్):** జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంను ప్రజలు పలు ప్రశ్నలు వేశారు. దానికి చంద్రబాబు సమాధానం ఇచ్చారు. '47 ఏళ్ల క్రితం అసెంబ్లీకి వెళ్లాను. 41 ఏళ్లుగా అసెంబ్లీకి వెళుతున్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నా జీవితం అంతా అలుపెరుగని పోరాటం. నా చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేయాలనేదే నా సంకల్పం. ఇప్పటి వరకు ఎంత పనిచేశాం, రాబోయే 5, 10 ఏళ్లలో అంతకంటే రెట్టింపుగా పనిచేస్తాను. మీ సహకారం ఇవ్వండి. రాబోయే 22 ఏళ్లలో మన రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తాం' అని చంద్రబాబు తెలిపారు. అలాగే అడిగిన మరికొన్ని ప్రశ్నలకు కూడా సీఎం రిప్లై ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కొన్ని టెస్టులు చేయడం లేదని ఓ మహిళ ప్రశ్నించారు. అలాగే పెన్షన్ కోసం సదరం సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసిన ఇవ్వడం లేదని మరొకరు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. 'నేను వచ్చింది మీకు బాధ్యతలు కూడా గుర్తు చేయడానికి. ఇలా ఏ సీఎం అయినా నాలాగా వచ్చారా.. ఎవరైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చారు. విమానంలో అలా తిరిగి వెళ్లిపోయేవారు. ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది' అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజాప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. బటన్లతో విపరీతంగా అప్పులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు. మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారు...దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. ఇదివరకు పార్కింగ్ డెవలప్ చేశానని, కాని దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు. 'ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినప్పుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. ఒకప్పుడు పారిశుధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారికి గౌరవం పెరిగింది.. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు..వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం. పశువులు వాటిని తిని, చనిపోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిదాం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

### రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యం

# మరింత బలోపేతం






- పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు
- ఘనంగా ఆర్‌కె ఎస్‌సి నాలుగో వార్షిక జనరల్ బాడీ సమావేశం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి15(నినాదం న్యూస్):** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నేరెడ్ మెట్ రాచకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్ కె ఎస్ సి సభ్య కంపెనీల ప్రతినిధులు పలువురు డీసీపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ కోసం, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమవంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు ఆర్ కె ఎస్ సి ను కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను రేపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ గారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ప్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ కె ఎస్ సి జనరల్ సెక్రటరీ రఘువీర్ సంస్థ యొక్క వార్షిక బ్యాలెన్స్ షీట్ సభ్యులకు చదివి వినిపించారు. రాజంబాల్ సంబంధించిన బ్యాలెన్స్ షీట్ను చదివి వినిపించారు. జాయింట్ సెక్రటరీలు ఈ సంవత్సరం ఆర్ కె ఎస్ సి సంస్థ తరఫున చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్ ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో గ్రీవెన్‌సెల్ నిర్వహించాలి

- మండల తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



**భూపాలపల్లి, మార్చి 15 (నినాదం న్యూస్):** జిల్లాలో ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ సెల్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ప్రజావాణి ఈ కార్యక్రమం నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కరించాలని సూచించారు. వచ్చే సోమవారం నుండి ఉదయం 10.30 గంటల నుండి అన్ని మండలాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలపై దరకాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారంలో కనీసం రెండు రోజులకు తగ్గకుండా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లను తనిఖీ చేయాలని, తనిఖీ నివేదిక అందచేయాలని ఆదేశించారు. అధికారులు గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ప్రేమ జంట ఆత్మహత్య?

### -బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన...



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఒక ప్రేమ జంట ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మండలంలోని పాపయ్య పల్లె బిజిగిరి షరీఫ్ మధ్య రైల్వే ట్రాక్ సమీపాన ఒక జంట మృతదేహాలు పడి ఉన్నాయన్న సమాచారం మేరకు స్థానికులు అక్కడికి చేరుకొని రైల్వే అధికారులకు సమాచారం అందించారు. అయితే ఆ జంట ఎక్కడినుండి వచ్చారు ప్రమాదం జరిగిన తీరు అనుమానాస్పదంగా ఉండడంతో అది ఆత్మహత్యనా ?లేక ఎవరైనా హత్య చేసిపడేశారా ?అనే అంశాలు తెలియాల్సి ఉంది. అధికారులు పూర్తి విచారణ చేపట్టే తప్ప సమాచారం తెలిసే అవకాశాలు లేవు.

## ఖానాపురం గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో సుష్మ

### -పారిశుద్ధ్యం పనులలో అలసత్వం వహిస్తే సహించేది లేదు


ఖానాపురం గ్రామంలో సిబ్బందితో డ్రైనేజీ పూడికలు తీయిస్తున్న ఎంపీడీవో సుష్మ కార్యదర్శి అక్షయ్ తేజ.

**కోదాడ/అనంతగిరి, మార్చి 15 (నినాదం న్యూస్):** నినాదం కథనానికి అనంతగిరి మండల ఎంపీడీవో సుష్మ స్పందించారు. మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, నినాదం దినపత్రిక శుక్రవారం "ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్తం కరువైన ప్రజలకు జవాబిదారితనం" అంటూ ఓ కథనాన్ని ప్రచురించింది. శనివారం మండలంలోని ఖానాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. పారిశుద్ధ్యం పనులలో అలసత్వం వహించవద్దని సంబంధిత కార్యదర్శి అక్షయ్ తేజకు ఆమె సూచించారు .సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సిబ్బందితో డ్రైనేజీ పూడికలను తీయించారు.తప్పనిసరిగా ప్రతి గ్రామంలో పర్యటిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

**పెద్దపల్లి రూరల్ మార్చి 15 (నినాదం న్యూస్):** అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదా రులకు అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా,మరింత మెరు గైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని,పెద్దపల్లి జిల్లా సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె. మాధవరావు తెలిపారు. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ లో అన్ని 33 కె.వి,11 కె.వి స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను చేపట్టామని,ఇప్పటి వరకు 33 కె.వి, పోల్ నంబరింగ్ 5658 పూర్తి అయ్యాయని ,11 కె.వి,పోల్ నంబరింగ్ 28,231 పూర్తి చేశామని తెలిపారు.ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరిత గతిన పరిష్కరించవచ్చని అన్నారు.దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఇట్టి యూనిక్ పోల్ నంబరింగ్ వలన 33 కె.వి 11 కె.వి విద్యుత్ లైన్ల క్రమబద్ధ నిర్వహణ.యూనిక్ పోల్ నంబర్లను ఉపయోగించి విద్యుత్ లైన్లు క్రమబద్ధంగా సిబ్బంది పరంగా విభజించి,దశల వారీగా నిర్వహణ చేపట్టి,అట్టి నిర్వహించిన తాలూకు వివరాలు నమోదు ప్రక్రియ సులభతరంగా చేపట్టవచ్చున్నారు. విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించడంలో యూనిక్ పోల్ నంబరింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన,మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని ప్రకటనలో వివరించారు.

## లారీని ఢీ కొట్టిన ఆటో

### -విద్యార్థులకు తీవ్ర గాయాలు

### -ఆటోలో ప్రయాణిస్తున్న ఆల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులకు తీవ్ర గాయాలు

### -ఆదిత్యనుమెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలింపు



**సుల్తానాబాద్,మార్చి 15( నినాదం న్యూస్ ):** ఆగి ఉన్న లారీని ఆటో ఢీ కొట్టిన సంఘటన సుల్తా నాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో జరిగింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆల్ఫోర్స్ విద్యార్థులకు గాయాలయ్యాయి.సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ స్కూల్ లో చదువుతున్న పెద్దపల్లి కి సంబంధించిన 8 మంది పదవ తరగతి విద్యా ర్థులు స్టడీ అవర్స్ ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో ఈ ఘటన జరిగింది. నెల వారిగా ఆ టోను ఎంగేజ్ తీసుకొని స్కూల్ కి వస్తూ శనివారం రోజువారి ఆటో రాకపోవడంతో స్కూల్ నుండి బ స్టాండ్ కి వెళ్లి అక్కడ రన్నింగ్ ఆటో ఎక్కారు. చి న్న కలువల సమీపం రాజీవ్ రహదారిపై చత్తీస్గడ్ కు వెళ్తున్న లారీ రోడ్డు పక్కన నిలవడంతో ప్రమా దవశాత్తు ఆటో ఢీకొట్టింది. సంఘటన స్థలానికి పె ద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ చేరుకొని, స్థాని కుల సహాయంతో వెంటనే విద్యార్థులను అంబు లెన్స్ లో పెద్దపల్లిప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. ఇందులో ఆదిత్య అనే విద్యార్థికి కాలు విరగ డంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్అతిగా మద్యం సేవించడం తోనే ఈ ప్రమా దం జరిగిందని విద్యార్థులు తెలుపుతున్నారు. స మాచారం అందుకున్న సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ సంఘటన స్థలాన్ని ప రిశీలించి ప్రమాదానికి గల కారణమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వస్తువులు వితరణ





**చెన్నూరు మార్చి 15, (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం విశాఖ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గొల్లగూడెం 10 బెంచీలు, చెల్లాయిపేట ప్రాథమిక పాఠశాలలో 10 బెంచీలు అందజేశారు.. ఈ సందర్భంగా వివేక్ యువసేన తనుగుల రవికుమార్ మాట్లాడుతూ..ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఎల్లప్పుడూ ముందు ఉంటూ, ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు..నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు ఇప్పటివరకు బోర్లు, బెంచీలు, విశాఖ రేకులు ట్రస్ట్ ద్వారా అందజేశారని తెలిపారు..విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురయినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే సమస్యను పరిష్కరించే మంచి మనసుగల మారాజు వివేక్ వెంకటస్వామి అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గొల్లగూడెం %ఎవీ +%. రజిత మరియు చెల్లాయిపేట సునీత తదితరులు పాల్గొన్నారు..

## ఆంజనేయులు మృతి బాధాకరం



**కోదాడ/మునగాల,మార్చి 15(నినాదం న్యూస్):** మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు ఆంజనేయులు మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. శనివారం ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆంజనేయులు కుమారుడు సైతం బ్రహ్మం మా కళాశాలలో పనిచేస్తున్నారని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంటయం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు, యెల్ యెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు బాణోతు బాబు నాయక్,రామాపురం కాంగ్రెస్ నాయకులు బారి వెంకన్న పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాన్షీరాం ఆశయ సాధనకై పని చేయాలి

- జినక సువార్త కృష్ణ మూర్తి
- బిసిల రిజర్వేషన్ కాన్సీరాం బహుజన ఉద్యమ ఫలితమే
- జినక కృష్ణ మూర్తి
- బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి వేడుకలు
- గుగులోత్ మోహన్ నాయక్



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 15(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని డోర్నకల్ నియోజక వర్గ బీఎస్పీ కార్యాలయంలో ఇంచార్జ్ పార్వతి రమేష్ నాయక్,మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ అధ్యక్షతన బాంసేఫ్,డి ఏస్ 4 , బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత మాన్యవర్ కాన్సిరం జయంతి రోజున పూల మాలలు వేసిన బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు.ఈ కార్య క్రమానిక్ ముఖ్య అతిథిగా నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణ మూర్తి,విశిష్ట అతిథి గా మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి హాజరు అయ్యారు.బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణ మూర్తి మాట్లాడుతూ భారత దేశం లో ఉన్న బీసీ ల రిజర్వేషన్ల కోసం ఆ రోజు అంబేద్కర్ కమిషన్ కోసం పట్టు పడితే కాకా కాలేర్కార్ కమిషన్ ను వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల కు రిజర్వేషన్ లు ఇవ్వకుండా ఉన్న సమయం లో బీసీ లకు రిజర్వేషన్ లు ఇస్తాము అని ప్రభుత్వము లో వచ్చిన జనతా ప్రభుత్వం ను ఒత్తిడి చేయగా వారుకూడా కాకా కలేర్కర్ కమిషన్ రిపోర్ట్ పాతది అని బి పి మండల్ కమిషన్ ను వేసి తప్పుకున్నది.ఆ తరువాత కూడా బీసీ కమిషన్ సిఫార్సు లు ఇచ్చిన కూడా కాలయాపన చేసి 1994 లో అది కూడా రిజర్వేషన్ ల మీద 50% సీలింగ్ పెట్టి స్వతంత్ర భారత దేశం బీసీ లకు రిజర్వేషన్ 45 సంవత్సరాల తరువాత ఈ మనువాద పార్టీ లు వారి వారసులు ఇవ్వడం జరిగింది ఈ మొత్తం ప్రక్రియలో తన జీవితాంతం ఉద్యమము చేసింది కన్షీరాం మాత్రమే అని జీనక కృష్ణ మూర్తి తెలిపారు.విశిష్ట అతిథి గా బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి హాజరు అయ్యి మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్ల కోసం దేశ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు,ఎన్నో సెమినార్ లు చేసి బీసీ ల రిజర్వేషన్ లు సాధించి పెట్టినది మాన్య వార్ కాన్షీరం అని వారి ఉద్యమ ఫలితమే బీసీ ల రిజర్వేషన్ అని తెలిపారు.భారతదేశం లో ఎంఎల్ఏ లు గా, యంపీ లు గా బీసీ లకు ఎవరు బి ఫారం ఇవ్వని నిస్సహాయ స్థితి లో బీసీ లకు బి ఫారం లు ఇచ్చి భారత దేశ లో రాజ్యాధికారం లో భాగస్వామ్యం చేయడం కోసం మాత్రమే బహుజన్ సమాజ పార్టీ నీ కాన్షీరం ఏర్పాటు చేసారు అని కృష్ణ మూర్తి గుర్తు చేశారు.అలాగే మోహన్ నాయక్ గారు మాట్లాడుతూ ఈ రోజు దేశం లో బీసీ లకు శత్రువులు ఎవరో మిత్రులు ఎవరో తెలుసుకోలేని మొద్దు నిద్రలో బీసీ లు ఉన్నారాని తెలిపారు.త్వరలో మండలం లో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ తో శిక్షణ తరగతులు జరుపుతము అని అందుకోసం మండలంలో ఉన్న ప్రతి పంచాయతీ నుండి బహుజన సమాజ పార్టీ కోసం పని చేయగల సమర్థులకు మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో పార్టీ లో బాధ్యతలు ఇస్తాము అని మీరు ఈ పార్టీ లో ఉన్న మీరు మాత్రమే బాగుపడతారు.కానీ మన యొక్క పిల్లల భవిష్యత్ ను నాశనం చేసిన వారు అవుతారు. కావున అతి త్వరగా మన ఇంటి పార్టీ లోకి రావాలని దాని కోసం మహనీయుల మార్గం లో కన్షిరం పని విధానం లో పని చేస్తాము అని తెలిపారు.అలాగే మండల ఇ సి సభ్యులు రామారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చాటాలి అని అందరూ సిద్ధముగా ఉండాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో మండల సీనియర్ బహుజన్ నాయకులు గుగులోత్ దేవేందర్,జినక ఉపేందర్, కత్తుల శ్రీను,కార్తీక్,శ్రీకాంత్,మరియు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి పై దాడికి రూ.50 వేలు సుఫారి

### 24 గంటల్లో చేదించిన పోలీసులు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 15(నినాదం న్యూస్) :**కుటుంబ కలహాలు నేపథ్యంలో కన్న తండ్రినే సుఫారి ఇచ్చి దాడి చేయించిన సంఘటనలో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ మాట్లాడుతూ వేంపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్యానందం - సరస్వతి దంపతులకు రమేష్ కుమారుడు ఉన్నాడు. గత కొంత కాలంగా కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లిదండ్రులు, కుమారుడికి గొడవలు జరుగుతున్నాయి. దీంతో కుమారుడు రమేష్ తండ్రిపై దాడి చేయాలని పన్నాగం పన్నాడు. తన పరిచయస్తుడైన అవినాష్ కు రూ.50 వేలు సఫారీ ఇచ్చాడు. ఈనెల 14న నాగిరెడ్డి సత్యానందం-సరస్వతి దంపతులు ఇంట్లో ఉన్నారు. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బాదితుడిని ఇష్టం వచ్చినట్టు చేతులతో తలమీద మరియు మొఖం మీద కొట్టి మెడలో ఉన్న 1 తులం బంగారు చైన్ ఎత్తుకొని పోయినారు అని బాదితుడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ. అంబర్ కిషోర్ ఝా ఆదేశానుసారం మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఏసీపీ రత్నపురి ప్రకాష్ గారి పర్యవేక్షణలో, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, హాజీపూర్ ఎస్సై గోపతి సురేష్, నస్పూర్ ఎస్సై నెల్కి సుగుణాకర్ గార్లతో మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేయుచుండగా అనుమానితుడైన బాధితుని ఏకైక కుమారుడు అయినటువంటి నాగిరెడ్డి రమేష్ ( 43) విచారించగా దాడి చేయించింది నేనే అని ఒప్పుకున్నాడు. నేరస్తునికి తన యొక్క తండ్రికి గత కొన్ని సంవత్సరాలుగా కుటుంబ కలహాలు మరియు గొడవలు జరుగుతున్నాయని ఇట్టి విషయాలను మనసులో పెట్టుకొని తన తండ్రి పై దాడి చేయించాలన్న ఉద్దేశం తో తనకు పరిచయస్తుడు అయినటువంటి సొల్లు అవినాష్ ఏ చింటు అనునతనికి రూ. 50 వేలు సుపారి ఇచ్చానని ఒప్పుకున్నాడు. అవినాష్ తన యొక్క పాత స్నేహితులు అయినటువంటి మామిడిపల్లి చందు, అట్లా సంతోష్, అందే అశోక్ మరియు చింతల కృష్ణ లతో పథకం పన్ని హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14న రోజున అవినాష్ బాధితుని ఇంటి దగ్గరికి వెళ్లి పక్కనే ఉన్నటువంటి రమేష్ యొక్క లడ్డూ షాప్ లో రమేష్ తో పాటు అక్కడే కూర్చోగా ముందుగా అనుకున్న పథకం ప్రకారం మిగిలిన నేరస్తులు అందరూ కూడా అందాజ మధ్యాహ్నం బాధితుని ఇంటికి చేరుకొని ఇద్దరు నేరస్తులు గేటు వద్ద ఉండగా మరో ఇద్దరు బాధితుని ఇంటిలోపలికి చొరబడి దాడి చేసి బంగారు చైన్ లాక్కుని నలుగురు అక్కడినుండి పారిపోయినారు. తర్వాత కొద్ది సేపటికి మిగిలిన ఇద్దరు నేరస్తులు అయిన రమేష్ మరియు అవినాష్ లు ఎవరికీ అనుమానం రాకుండా అక్కడినుండి వెళ్లిపోయినారు. ఈనెల 15న ప్రధాన నిందితుడు అయిన రమేష్ ను తన ఇంటి వద్ద పట్టుకొని విచారించగా నేరం ను ఒప్పుకున్నాడు. తర్వాత ఐదుగురు నిందితులను ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రోడ్, మంచిర్యాలలో పట్టుకొని విచారించగా వారందరూ నేరం ను ఒప్పుకోగా వారి నుండి దోపిడీ చేసినటువంటి ఒక తులం బంగారు చైన్ మరియు 30,670 రూపాయలు, 2 ద్విచక్ర వాహనాలను స్వాదీనపరచుకున్నామని తెలిపారు .ఇట్టి కేసును 24 గంటలలో చేదించి, దర్యాప్తులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను రామగుండం సిపి అభినందించారు.

## పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

- పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



**కోదాడ,మార్చి 15(నినాదం న్యూస్):** కోదాడలో నేటి నుంచి మూడు రోజులపాటు జరిగే పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డితో కలిసి వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో పెన్షనర్లకు క్రీడా,సాహిత్య, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నేడు ప్రారంభోత్సవానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆల్ ఇండియా పెన్షనర్స్ సమైక్య జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 500 మంది పెన్షనర్లు క్రీడా పోటీల్లో పాల్గొంటారని జిల్లాలోని పెన్షనర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు,కార్యదర్శి రఘువర ప్రసాద్, ప్రచార కార్యదర్శి వీరబాబు, ఖలీల్ అహ్మద్, జార్జి,చంద్రశేఖర్, సోమయ్య, వరప్రసాద్, పూర్ణచంద్రారెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట


సమావేశంలో సభ్యులు ఎండి పాషా బండారు నరసింహ పర్నె ధర్మారెడ్డి సప్పిడి శ్రీనివాసరెడ్డి జంగయ్య మొగుదల రాములు బొడ్డు అంజిరెడ్డి బొమ్మ కంటి కృష్ణ ఎండి జానీ తదితరులు పాల్గొనడం జరిగింది.

**చౌటుప్పల మార్చి15(నినాదం న్యూస్)** మున్సిపాలిటీలోని స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు . కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బత్తుల దాసు అధ్యక్షతన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డుల్లో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి ఆయా సమస్యల సాధనకై చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని ఇండ్లు ఇళ్ల స్థలాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణాలు స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల సాధనకై పోరాటం చేయాలనే అన్నారు చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారడం వల్ల ఇంటి పన్ను మాత్రం పదింతలు పెరిగింది తప్ప సమస్యలు మాత్రం అలానే ఉంది అన్నారు.ఈ

## ప్రజల పక్షాన గళం వినిపిస్తున్న జగదీష్ రెడ్డి సస్పెన్షన్ సరికాదు

### -బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూగులోతు శ్రీనివాస్ నాయక్



**కోదాడ /అనంతగిరి ,మార్చి 15 (నినాదం న్యూస్):** ప్రస్తుత అసెంబ్లీ సమా వేశాలకు సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం సరికాదని బీఆర్ఎ ఎస్ పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్ శనివారం పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకాక ప్రజా గొంతుకై మాట్లాడు తున్న జగదీష్రెడ్డిని సస్పెండ్ చేశారని వివరించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచడం లేదని ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అసెంబ్లీ స్పీకర్‌కు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజా సమస్యలను అసెంబ్లీలో గలం వినిపిస్తున్న జగదీష్ రెడ్డిని కావాలని సస్పెండ్ చేశారన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటుతామని తెలిపారు.

## వద్దెబోయిన గోపి మృతి బాధాకరం

### -గోపి కుటుంబానికి అండగా ఉంటాం

### -మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**కోదాడ/అనంతగిరి,మార్చి 15(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన వద్దబోయిన గోపి మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం గ్రామంలో గోపి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గోపి కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట.... బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ నేలకుర్తి ఉషారాణి, సీనియర్ నాయకులు నేలకుర్తి హనుమంతరావు , కలవకుంట్ల బిక్షమయ్య, శ్రీరామ్ గోపిరెడ్డి, చిన్న వెంకన్న, తదితరులు ఉన్నారు

## 22కిలోల గంజాయి స్వాదీనం



**చౌటుప్పల్, మార్చి15(నినాదంన్యూస్):** గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు నింధితులను అరెస్టు చేసినట్లు ఎస్సై యాదగిరి తెలిపారు. ఎస్ఓటి బృందం, స్థానిక పోలీసులు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుండి హైదరాబాద్‌కు గంజాయి రవాణా చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన మొహమ్మద్ ఇమ్రానుద్దీన్(32),అబ్దుల్ ఆసిఫ్(26), మోసిన్‌ఖాన్ (26), మొహమ్మద్ అమీర్ (26), సయ్యద్ ఇస్మాయిల్ (24)లను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 22 కిలోల గంజాయి , 5 మొబైల్ ఫోన్లు, స్విఫ్ట్ కార్,మహేంద్ర థార్ కార్‌లను స్వాదీనం చేసుకున్నారు.నింధితులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.

## విద్యార్థులు వికసిత్ భారత్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి మార్చి 15 (నినాదం న్యూస్) :** వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మార్చి 16 ఆదివారం లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 వ తేదీన పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ కార్యక్రమానికి సంబంధించిన పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. విద్యార్థులు ఆమోదించబడిన భాషలో ఒక నిమిషం పాటు వీడియోను తీసి అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. భారతదేశ భవిష్యత్తులో యువత కీలకమని అన్నారు.

## కోదాడ ప్రాంత వాసుకి అమెరికాలో అరుదైన పురస్కారం

**కోదాడ/అనంతగిరి, మార్చి 15 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు డాక్టర్ గద్దె మురళికి అమెరికాలోని సొసైటీ ఫర్ మైనింగ్ మెటలర్జీ అండ్ ఎక్స్ ప్లోరేషన్ సంస్థ ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ రాక్స్ మెకానిక్స్ అవార్డును అందించింది.భూగర్భ గనుల స్తంభాల రూపకల్పన (పిల్లర్ డిజైన్) స్థానిక ఒత్తిడి విశ్లేషణ ఇన్సిట్ (స్ట్రెస్ అనాలిసిస్ లో చేసిన ఆయన అవిరాల కృషి ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్తమ పద్ధతులను రూపొందించడంలో కీలకపాత్ర పోషించింది. 900 కు పైగా ప్రాజెక్టులను వివిధ దేశాలలో నిర్వహించి 33 పరిశోధన పత్రాలను ప్రచురించిన ఆయన గనుల భద్రత మరియు ఉత్పాదకతను మెరుగుపరచడంలో నిర్ణయాత్మక సహకారం అందించారు.

# కేకే ఫుడ్‌కోర్ట్, రెస్టారెంట్ బిర్యానిలో ఈగలు

- **విచ్చలవిడిగా, అక్రమంగా మద్యం అమ్మకాలు" పట్టించుకోని అధికారులు"**
- **పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ లాపై చర్యలు తీసుకోవాలి**

**చేవెళ్ల మార్చి 15(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని మొకిలలో ఉన్న కె కె ఫుడ్ కోర్టు రెస్టారెంట్‌లో ఆహార ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారాయి.కొండకల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆ రెస్టారెంట్ నుండి హెూం డెలివరీ ద్వారా బిర్యాని ఆర్డర్ చేసుకొని తినే సమయంలో అందులో ఈగలు కనిపించాయని ఆరోపించారు. ఈ ఘటనతో యువకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పరిశుభ్రత




పాటించని రెస్టారెంట్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. స్థానికులు కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా కె కె ఫుడ్ కోర్టులో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కేకే ఫుడ్ కోర్ట్ ఇన్చార్జి రాజు (పేరు మార్పు ముస్లిం వ్యక్తి) ఆధ్వర్యంలో అనేక గొడవలకు, కారకుడు అయ్యాడు. తనకు నచ్చని పార్టీ వాళ్లు ఎవరైనా వస్తే ఇష్టానుసారంగా ప్రవర్తించడం, వారి పైన గొడవలకు ప్రేరేపించడం ఇన్చార్జి నైజం. ఇకనైనా అధికారులు చర్య తీసుకొని ఆ డాబాను మూసి వేయాల్సిందిగా కోరుచున్నారు ప్రజలు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి మార్చి 15 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజక వర్గంలోనీ భీమదేవరపల్లి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య అందించారు. మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన నూనె రాజుకు రూ.50 వేలు, గోనెల ధనలక్ష్మి కి రూ.60 వేలు, ముల్కనూర్ గ్రామానికి చెందిన వంగ రాధిక కు రూ.24 వేలు, వీర్లగడ్డ తండాకు చెందిన గుగులోతు జముకు రూ.22,500 సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లోనిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి సుమన్, పోల్సాని గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అన్నచిత వాక్యాలు తగదు

### భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్



**మహేశ్వరం, మార్చి15 ( నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడం సిగ్గు చేటని భారత్ గోర్ బం జారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నా యక్ విస్లా వత్ అన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్య మంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి దళిత జాతి ముద్దుబిడ్డను శాసనసభస్పీకర్ గా నియమిస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఓర్వలేక స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు ఆయన దురంకారానికి నిదర్శనమని ఆయన అన్నారు.మ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలు తక్షణమే వెనుకకు తీసుకొని దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 65 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఆయా నియోజవర్గాల ప్రజలు గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మింగుడు పడక అధికారం కోల్పోయిన భ్రమలో తన ఇష్టానుసారంగా ప్రవర్తించడం వల్ల రాబోయే కాలంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో బొంద పెట్టడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి బహిష్కరించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు.

## వాలంటీర్లు ముందుకు రావాలి

**భూపాలపల్లి, మార్చి 15 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతీ గ్రామంనుండి డిగ్రీ చదువుకొని ఉచితంగా సేవచేయాలనే గుణం కలిగిన యువత కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి . నారాయణ బాబు తెలిపారు. కేసులను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే బృహత్తర కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ శ్రీకారం చుట్టిందని వారు అన్నారు. కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి విలువైన డబ్బులు, సమయాన్ని కోల్పోతున్నారని, వివాదలు లేని సమాజ నిర్మాణం కోసం రాజి మార్గంలో కేసులను పరిష్కారం చేయడం జరుగుతుందని జడ్జి అన్నారు. ప్రతి గ్రామం లోని ప్రతి కమ్యూనిటీ నుంచి డిగ్రీ చదువుకున్నటువంటి యువత (ముగ్గురు యువకులు, ఒక యువతి) డబ్బులు ఆశించకుండా, స్వచ్ఛందంగా సేవచేయాలనే గుణం కలిగిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్కారు బడిలో కృత్రిమ మేధతో బోధన






**మల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే డిజిటల్ నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృత్రిమ మేధను పరిచయం చేయనుంది. అందులో భాగంగా సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( కృత్రిమ మేధ) ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక అయిన కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ల్యాబ్ ను మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల 3,4,5 వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం భోధించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన జరుగుతుందని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. కొత్త దాంరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధన ను ప్రారంభిస్తున్నామని వచ్చే అకడమిక్ లో మండలంలోని అన్ని పాఠశాలలో ప్రారంభిస్తామని తెలియజేశారు. ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు విజయ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఉపాధ్యాయులు రాజయ్య, పరమేశ్వర్, గంగాధర్, శైలజ, ప్రజ్ఞ, గ్రామ పంచాయతి కార్యదర్శి వంశీధర్ రెడ్డి, గడ్డం నవీన్ రెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులుపాల్గొన్నారు .

## జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి విజయవాడకు ప్రత్యేక బస్సు సౌకర్యం

- **ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి.**
- **జీడిమెట్ల ఆర్టీసీ డిపో బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు 10% రాయితీ సౌకర్యం**
- **డిపో మేనేజర్ ఆంజనేయులు**




**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి విజయవాడకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతిరోజు మూడు సమయాలలో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు విజయవాడకు బయలుదేరే బస్సులు( ఓ పి ఆర్ ఎస్ నెంబర్ 1916) ఉదయం 11:30 నిమిషాలకు, రాత్రి 8:45 నిమిషములకు రాత్రి 9: 30 నిమిషాలకు బస్సులు జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి బయలుదేరుతాయన్నారు. స్థానిక ప్రయాణికులకు ఈ బస్సులు షాపూర్ నగర్ చింతల్ బాల్నగర్ మూసాపేట్ ఎస్ ఆర్ నగర్ అమీర్పేట్ లక్డికాపూల్ ఎంజీబీఎస్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ల నుండి ఈ సూపర్ లగ్జరీ బస్సులు బయలుదేరి వెళ్తాయన్నారు. విజయవాడ నుండి ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల 20 నిమిషాలకు, 9: 30 నిమిషములకు, రాత్రి 10: 30 నిమిషాలకు జీడిమెట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు బయలుదేరుతాయన్నారు. ఈ బస్సులో ప్రయాణించే ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం 10 శాతం రాయితీ పథకాన్ని అమలు చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రకటన ద్వారా వివరించారు.ప్రయాణికులసౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం చేపడుతున్న అనేక పథకాలలో సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు 10% రాయితీ కల్పించడం ప్రయాణికులను ఆర్టీసీకి మరింత చేరువ చేయడానికి ఎంతగానో దోహదపడుతుందనిడిపో మేనేజర్ ప్రయాణికులకు సూచించారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు


**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి మార్చి 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో బహుజన రాజ్య సాధకుడు కాన్సీరామ్ 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన సామాజిక శాస్త్రవేత్త కాన్సిరాం

పంజాబ్ రాష్ట్రంలోని రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలో 1934 మార్చి 15న కాన్సిరాం జన్మించారు వారి విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత డి ఆర్ డి ఓ లో జూనియర్ సైంటిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో అక్కడ జరిగిన పరిణామాలు తన తోటి స్నేహితుల ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ ప్రయాణాన్ని తెలుసుకొని ప్రేరణ స్ఫూర్తిని పొందారు కాన్సిరాం అప్పటినుండి తన జీవితాన్ని త్యాగం చేసి బహుజన సమాజమే తన కుటుంబంగా భావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ రథాన్ని ముందుకు తీసుకెళ్లారు సైకిల్ ప్రధాన సాధనంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేస్తూ అణగారిన ప్రజలను చైతన్యం చేసిన చైతన్య మూర్తి కాన్సిరాం అని కొనియాడారు బామ్ సేఫ్ మరియు డిఎస్ 4 సంస్థలను స్థాపించి విద్యావంతులను సామాజికంగా సాంస్కృతికంగా సంఘటిత పరిచారు తదుపరి బహుజన సమాజ్ పార్టీ స్థాపించి మన ఓటు మన ప్రభుత్వం ఎవరి జనాభా ఎంతో చట్టసభల్లో వారి వాటా అంతా అని నినదిస్తూ బహుజనులను రాజకీయ చైతన్యం చేస్తూ భారత దేశ రాజకీయాలకు గుండెకాయ లాంటి ఉత్తరప్రదేశ్లో బహుజన రాజ్యాధికారాన్ని సాధించి మూడుసార్లు దళిత మహిళ శ్రీమతి మాయావతిని ముఖ్యమంత్రి చేశారు ఉత్తరప్రదేశ్లో బహుజన రాజ్యాధికార ఫలాలను పీడిత ప్రజలకు అందించారు అనతి



కాలంలోనే బీఎస్పీ పార్టీని జాతీయ పార్టీగా తీర్చిదిద్దారు మండల్ కమిషన్ అమలయ్యేలా ఢిల్లీలో 46 రోజుల పాటు మహా ధర్నా చేసి నేడు 27 శాతం బీసీలు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందేలా మహత్తరమైన పోరాటాన్ని నిర్వహించారు కాన్సీరామ్ అని గుర్తు చేశారు బహుజన ప్రజల సకల సమస్యల విముక్తికి మహాత్మా పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్షీరాం మార్గమే శరణ్యము అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని బహుజనులందరూ %శ్రీ% కాన్షిరాం నుండి స్ఫూర్తిని పొంది ప్రేరణ పొంది బహుజన రాజ్య సాధనకు సంఘటితం కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణుకుంట్ల సాంబయ్య బీసీ సంఘం నాయకులు వేముల కృష్ణకర్, అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు అంబాలసుమన్,ఎర్ర ప్రకాష్, అంబాల సమ్మయ్య, పృద్వి, శనిగరపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో కృత్రిమ మేధతో బోధన



**మల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే డిజిటల్ నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృత్రిమ మేధను పరిచయం చేయనుంది. అందులో భాగంగా సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( కృత్రిమ మేధ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక అయిన కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ల్యాబ్ ను మండల విధ్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విధ్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల 3,4,5 వ తరగతి విద్యార్థులకు ప్రస్తుతం భోధించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన జరుగుతుందని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. కొత్త దాంరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని వచ్చే అకడమిక్ లో మండలంలోని అన్ని పాఠశాలలో ప్రారంభిస్తామని తెలియజేశారు. ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు రాజయ్య, పరమేశ్వర్, గంగాధర్, శైలజ, ప్రజ్ఞ, గ్రామ పంచాయతి కార్యదర్శి వంశీధర్ రెడ్డి, గడ్డం నవీన్ రెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## జగదీశ్వర్ రెడ్డి మాటలపై, "కాంగ్రెస్ నేతల ఆందోళనలు"



**చేవెళ్ల మార్చి 15 (నినాదం న్యూస్):** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట కలిపినందుకు నిరసనగా నేడు (ఆదివారం ఉదయం) చేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భీమ్ భరత్ కోరారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ

### - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడాల జానార్దన్



**చేవెళ్ల, మార్చి15(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడాల జనార్దన్ స్పష్టం చేశారు. శనివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎమ్మెల్యే కాలె యాదయ్య కృషితో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని వెల్లడించారు. ముడిమ్యాల గ్రామ స్టేజీ నుంచి మేడిపల్లి స్టేజీ వరకు 8.2 కిలోమీటర్ల మే డబుల్ లేన్ రోడ్డుకు ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ రోడ్డు పనులకు ఇటీవల అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేయగా.. పనులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. ఇందులో భాగంగా ముడిమ్యాల గ్రామ పరిధిలో సీసీ వేస్తున్నారని, ఇది 80 శాతం పూర్తయ్యిందన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉన్నా .. రోడ్లను పట్టించుకోలేదని కాగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రోడ్లను బాగుచేస్తుందని వెల్లడించారు.

## ముల్కనూర్ పాఠశాలలో కృత్రిమ మేదతో విద్య బోధన

### ప్రారంభించిన ఎంఈఓ సునీత రాణి



**భీమదేవరపల్లి మార్చి 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శనివారం ప్రాథమిక పాఠశాల కృత్రిమ మేధా, ఏ ఐ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో విద్యాబోధనను మండల విద్యాధికారి మారేపల్లి సునీత రాణి ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు తీసుకుని నిర్ణయంలో భాగంగా కంప్యూటర్ సహాయంతో విద్యాబోధన, ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కృత్రిమ మేద ను తీసుకువచ్చింది. విద్యార్థులతో స్వయంగా భాషా సామర్థ్యాలు సాధన చేసే ఆంగ్ల భాష పై పట్టు సాధించవచ్చు అని అన్నారు. తెలుగు ద్వారా ఆంగ్లభాషను నేర్చుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలుర కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రవి ప్రకాష్, కొమురయ్య, రాజ్య ప్రభ, శ్రీదేవి, రాధిక, రాజు నాయక్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవార్చుకోవాలి




**నర్సంపేట, మార్చి 15(నినాదం ):** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంఅలవర్చుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని డిప్యూటీ డిఎంఎచ్ఓ డా. రవీందర్ అన్నారు. వరంగల్ జిల్లా పరిషత్ హై స్కూల్ మల్లంపెల్లిలో స్ఫూర్తి కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరించారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులన్నారు.కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. డేమో అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి, కానీ మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని వేసుకోవాలని కోరినారు. డాక్టర్ రవీందర్ డిప్యూటీ డిఎంహెచ్వో, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన పౌష్టిక ఆహారం అందించాలి

- **మండల విద్యాధికారి మంతెన హేమలత**
- **దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ**

**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్)** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆదేశానుసారం గత నెలలో ఆర్ బి యస్. కె టీం ద్వారా అన్ని పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కంటి పరీక్షలలో జమ్మికుంట మండలంలో 55 మంది కంటి దృష్టిలోపం ఉన్న విద్యార్థి ని విద్యార్థులను గుర్తించి వారికి కంటి అద్దాలను అందించడం జరిగిందని మండల విద్యాధికారి హేమలత అన్నారు.దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి ఆదేశానుసారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం లోని మైనారిటీ బాలికల పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు మండల విద్యా శాఖాదికారి హేమలత ముఖ్య అతి తీగా హాజరై, వారి చేతుల మీదుగా కంటి అద్దాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ రాజేష్, డాక్టర్ మొగిలి కండ్ల సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినారు. డాక్టర్ చందన హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పోషకహారం, వ్యక్తి గత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, రక్త హీనత మొదలగు



వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి నారు. మంచి పోషకహారం, పండ్లు, పాలు, గుడ్లు, చేపలు, ఆకు కూరలు తీసుకున్నట్లు ఐతే ఆరోగ్యం ఉంటారని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పినారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ హేమలత ,డాక్టర్ రాజేష్, డాక్టర్ చందన, డాక్టర్ మొగిలి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, సదానందం, నదియా ఫార్నాజ్ స్కూల్ హెడ్ మాస్టర్స్, ఆర్ బి యస్ కె వైద్య సిబ్బంది, స్కూల్ టీచర్స్, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికత- మహిళా హక్కులపై సదస్సు



**జవహర్‌నగర్, మార్చి 15 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా' మహిళా సాధికారికత- మహిళ హక్కులు' అంశంపై జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం 11 గంటలకు ప్రజాసంఘాల ఆఫీస్ (చాకలి ఐలమ్మ) భవన్లో మేదో మదన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు స్ఫూర్తి గ్రూప్ చైర్మన్ శివన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సు ప్రారంభ సూచికగా ఈ మధ్యనే మరణించిన దావత్ అంజమ్మకు నివాళులర్పించారు. మల్కాజ్గిరి మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల సాధన కొరకు పోరాటాలు చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాధించుకున్నారని తెలిపారు. ఆనాడు శ్రామిక మహిళలు 12 గంటల నుండి 18 గంటల వరకు పనిచేస్తూ గంటల తరబడి పనుల్లో మగ్గిపోతున్న సందర్భంలోనే దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున 1908లో అమెరికాలో పెద్ద ఊరేగింపు జరిగింది దాని క్రూరంగా అనిసి వేయబడదని ఆనాటి ప్రభుత్వం ధమనకాండ ఫలితంగా వందలాదిమంది మహిళలు అసువులు భాషారణి అని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ దేశాలు ఆమోదించవలసి వచ్చింది. ఆనాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు చేస్తున్న మహిళలకు బాసటగా సోషలిస్టు దేశాలు అండగా ఉంటే భారతదేశం లాంటి పెట్టుబడి దారి సమాజంలో మహిళలను రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నారు అని వారి చేసిన శ్రమకు విలువ లేకుండా పోతుందని అన్నారు. దాని కొరకు ఐద్వా శ్రామిక మహిళలు సమాన పనికి సమాన వేతనం కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు. అంతేగాకుండా చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించడానికి 2029 అని చెబుతున్నారు ఇది సరికాదు ఇప్పటినుండే దాన్ని అమలుపరచాలని ఏకంఠంతో పోరాడుతున్నామని చెప్పారు. భవిష్యత్తులో మహిళ మీద జరుగుతున్న ఆకృత్యాలు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేక లలిత యాదవ్, దావత్ నాగేష్, బాలు, అంబటి సాయి శ్రీమతి పద్మ, ట్రేడ్ యూనియన్ నాయకులు షేక్షావలి, పుణ్యవతి, సీనియర్ నాయకులు వెంకటాద్రి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీలపై మారణ హోమాన్ని ఆపాలి

- ఐఎఫ్ఎయూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి



**జవహర్‌నగర్, మార్చి 15(నినాదం న్యూస్):** ఆదివాసీలపై పారామిలటరీ బలగాల మారణ హోమాన్ని ఆపాలని, అటవీ భూముల్లో సంపదను కొల్లగొట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త నాటకానికి తెరలేపి అమాయక గిరిజనులను మావోయిస్టులుగా ముద్రవేసి మట్టుబెట్టడం దుర్మార్గమని, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే విరమించుకోవాలని ఐఎస్ఓయూ జాతీయ కన్వీనర్ షేక్షావలి కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఎత్తిపట్టండని ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ విముక్తి, ఇచ్చిన పిలుపులో భాగంగా పెర్క సునీత ఆధ్వర్యంలో జవహర్ నగర్ కార్పొరేషన్ శనివారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా షేక్ షావలి హాజరై మాట్లాడుతూ ఆకాశంలో అందలం మానవజాతిపోరులో సగభాగమైన మహిళలు అసమానతలు, వివక్షతను నేటికి ఎదుర్కొంటున్నారని, మహిళలు సంఘటితంగా ఏకమై తమ హక్కులను తాము సాధించుకోవలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలపై కక్ష కట్టి కేంద్ర బలగాలను ఉసిగోల్పుతున్నారని. ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేసి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకోల్పేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. దేశంలో మహిళపై దాడులు నిత్యం జరుగుతూనే ఉన్నాయని, శాంతిభద్రతలో ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుని మహిళల పై అరాచకాలను ఆపాలని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంబరంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, జమున, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ స్టోర్‌ను ప్రారంభించిన భీమ్ భరత్



**చేవెళ్ల, మార్చి 15 (నినాదం న్యూస్):** చేవెళ్లలో అత్తెలి రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి నూతనంగా న్యూ శ్రీనివాస మొబైల్స్ శావోమి ఎమ్ఐ స్టోర్‌ను ప్రారంభించారు. ఈ నూతన మొబైల్ స్టోర్ ప్రారంభోత్సవానికి చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా పాల్గొన్నారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మొబైల్ షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి రంగాలు రాణించి ఆర్థికంగా ఎదగాలను సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు గుండాల రాములు సుశాంత్ ఇతరులు పాల్గొన్నారు.


## ఘనంగా నర్ల సురేష్ పుట్టినరోజు వేడుకలు



**అల్వాల్, మార్చి 15 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారానికి చెందిన ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్ల సురేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న మీ సేవలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, డప్పు రాజు, శ్రవణ్, రాజేష్ ,శ్రీరాములు, అంజిరెడ్డి, రమేష్, ధనరాజ్ బాలేష్ స్థానికులు పాల్గొన్నారు.

### అల్ఫా బ్రిడ్జ్ కన్సల్టెన్సీ ఓవర్సీస్..

## ఎడ్యుకేషన్ సెంటర్ ప్రారంభం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి15(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధి మెయిన్ రోడ్‌లో నూతనంగా అల్ఫా బ్రిడ్జ్ కన్సల్టెన్సీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సెంటర్ ను ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విదేశాల్లో విద్యను అభ్యసించిచేందుకు ఇలాంటి కన్సల్టెన్సీ ఎంతగానో ఉపయోగపడుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ

- రంజాన్ వేల రియాజ్ సేవలను అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి15(నినాదం న్యూస్):**

ఉప్పల్ నియోజక వర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధి అనుపురం ఫంక్షన్ హాల్ దగ్గర లో గల మాజిద్ లో రియాజ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎన్నో యేండ్ల నుండి పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రియాజ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ



కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,



బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార్ స్వామి, మానెమ్మ, బాల రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

# రిలే నిరసన దీక్షలు



**అల్వాల్, మార్చి 15 (నినాదం న్యూస్):** ఆల్వాల్ మండల్ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాటా సమితి ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు న్ వినయ్ మాదిగ ఆధ్వర్యంలో భారీగా వికలాంగులు దీక్షకు శనివారం పాల్గొన్నారు.ఈ దీక్షలను ఎమ్మార్పీఎస్. ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి కేశపాగా రాంచంధర్ మాదిగ దీక్షలను ప్రారంభించారు. రాంచంధర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత గౌరవ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్‌ల అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గ్రూప్ 1,2,,3 అన్ని ప్రభుత్వ ఫలితాలను వాయిదా వేయాలని నిరసన దీక్షలు చేపట్టారు. అందులో భాగంగా నే ఈ ఆల్వాల్ కేంద్రంలో 4 వ రోజు కూడా విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, పరీక్ష ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం లు చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ దీక్ష కార్యక్రమం లో విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్మాదిగ,వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. సురేష్ కుమార్ షేక్. షబానా జి. నర్సింహా డి. మధుసూదన్ రెడ్డి వై. రాము కె. రేణుక బి. లక్ష్మి జి. శోభా చంద్ర ఆర్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రోడామేస్త్రి నగర్(బి) కాలనీవాసుల విన్నపం మేరకు 55 లక్షలతో, సుభాష్ చంద్రబోస్ నగర్ (బి) లో 60 లక్షలతో మంజూరైన సిసి రోడ్లను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం ఈద్గాను పరిశీలించి బస్తివాసుల మంచినీటి,డ్రైనేజీ,శానిటైజింగ్ సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో కొబ్బరికాయలకె పరిమితమైన పనులు కూన శ్రీశైలం గౌడ్ దృఢ సంకల్పం, చొరువతో సంపూర్ణంగా అభివృద్ధికి నోచుకున్నాయి. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఆయా కాలనీలలో మంచినీటి,డ్రైనేజ్, శానిటైజింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మన నియోజకవర్గానికి అభివృద్ధి సాధ్యమౌతుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మన నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి ఆరిఫ్,సయ్యద్ జహంగీర్ హుస్సేన్, బలరాం,ఎండి చాంద్ భాయ్, గుండమ్మ, హైదర్ బేక్ సహబ్, ఆంజనేయులు, నవీన్ సాగర్, బలరాం, కొండప్ప, యాదగిరి, మధు, వెంకటేష్, శ్రీనివాస్, సిద్దు, హరీష్, నామ ఆంజనేయులు, రఘు నరసింహ, చందర్, నజీర్ మియా, నాగమణి, సతీష్ గౌడ్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సత్యంకు సన్మానం



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సత్యం ను సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఉద్యమకారుడు,ప్రజా ఉద్యమాలను నిర్మించి జైలు జీవితం అనుభవించి అనేక అటుపోట్లు వచ్చినప్పటికి పార్టీ సిద్ధాంతం తో పని చేస్తున్న క్రమశిక్షణ కలిగిన నాయకుడు సత్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎన్నుకోబడిన సత్యం మాట్లాడుతూ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే పదవులు అవే వస్తాయని,ప్రజల కోసం నిరంతరం పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, వి శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, విద్యార్థి నాయకుడు జంబు పాల్గొన్నారు.

# నాగార్జుననగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా రవి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి09(నినాదం న్యూస్):** కాప్రా సర్కిల్ నాగార్జున నగర్ కాలనీ అధ్యక్షుడు నామాల కృష్ణ పదవికి రాజీనామా చేసిన కారణంగా శనివారం ప్రధాన కార్యదర్శి యావపురం రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా యావపురం రవి, ప్రధాన కార్యదర్శిగా మొగిలి కరుణాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ సాదిక్, బైరంకొండ గోపాల్ యాదవ్, మచ్చ మహేందర్ గౌడ్, ఉప కోశాధికారిగా యేరుపుల సాయి వివేక్, సహాయ కార్యదర్శులుగా మేడిపల్లి శ్రీశైలం, బైరగోని వెంకటేష్ గౌడ్, సిద్ధగొని నాగరాజ్ గౌడ్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా మహమ్మద్ జహంగీర్ పాషా, చింతల కొండల్ రెడ్డిని ఎన్నుకున్నారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని..

## సద్వినియోగం చేసుకోవాలి

- సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ శ్రీనివాస్ నగర్ చౌరస్తాలో ఆదివారం శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లలితా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎటువంటి ఫీజు లేకుండా ఎముకలకు సంబంధించిన వైద్యులు స్త్రీల వ్యాధులకు సంబంధించిన వైద్యులు సాధారణ జబ్బులకు కావలసిన పరీక్షలు నిర్వహించుటకు వైద్యులు ఈ శిబిరంలో పాల్గొంటారని అవసరమైన వారు ఉచిత వైద్య శిబిరము స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### టంగుటూరు ఎంపీపీ స్కూల్..

## కృత్రిమ మేదో సంపత్తి (ఏఐ)కి ఎంపిక




**చేవెళ్ల, మార్చి 15 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం టంగుటూరు గ్రామ ఎంపీపీ పాఠశాలలో కృత్రిమ మేధ సంపతి (ఏఐ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ.పీ.ఎస్, ఏఐఎఫ్ఎల్ఎన్‌కు టంగటూరు పాఠశాల రంగారెడ్డి జిల్లా నుండి ఎంపిక కావడం హర్షనీయమని అన్నారు. ఈ సదావకాశాన్ని పిల్లలు సద్వినియోగపరుచుకోవాలని అలాగే బాగా చదువుకొని ఉన్నత స్థాయిలను చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు కంప్యూటర్ నాలెడ్జ్ పెరుగుతుందని వారి అభివృద్ధికి ఉపయోగపడుతుందని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జీవనజ్యోతి, హై స్కూల్ హెడ్మాస్టర్ సుసాల్ విల్సన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరిఫ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునంద, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### భారతీనగర్ కాలనీలో..

## హోలీ సంబరాలు



**అల్వాల్, మార్చి 15 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధిలో భారతి నగర్, శ్రీరాం నగర్ కాలనీలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. సహజ సిద్ధమైన రంగులతో పెద్దలు, చిన్నలు రంగులు చల్లుకుంటూ ఆటలాడుతూ హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కవిత, దీపిక, లోకేష్, అరున్య, రిషీవీక్, రైనిష్ పాల్గొన్నారు.

## ఇంటింటిసర్వేను విజయవంతం చేయాలి

- కీలుకానీ లక్ష్మణ్




**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కారానికై చేపట్టిన ఇంటింటి సర్వే పోరుబాట కార్యక్రమమును జయప్రదం చేయాలని సిపిఎం, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధి సూరారం డివిజన్ షాపూర్ నగర్ కళావతినగర్‌లలో ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావడానికి ఈనెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తామన్నారు. బస్తీలలో వచ్చిన సమస్యలు వింటే ప్రభుత్వ అధికారులు ఉన్నారా లేరా అని సందేహం కలుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని వేసవి ప్రారంభానికి ముందే భూగర్భ జలాలు అడుగంటి మొత్తం బోరు బావులు ఎండిపోయి మంచినీళ్ల కోసం ఎదురుచూడడం జరుగుతుందన్నారు. బస్తీలలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు రావుల స్వాతి, కే శీను, సంతోష్, సత్యం సాయి, ముని, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందులు..

## మత సామరస్యానికి ప్రతీకలు

- మేనేజ్మెంట్ డైరెక్టర్ మహమ్మద్ హసన్ అలీ



**మహేశ్వరం, మార్చి 15(నినాదం న్యూస్):** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని హోమజాకార్స్ గ్రూప్ మేనేజ్మెంట్ డైరెక్టర్ మహమ్మద్ హసన్ అలీ స్పష్టం చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఆలేఖ్య టవర్స్ వద్ద మహమ్మద్ ముజాహిద్ అలీ, మహమ్మద్ జహీద్ అలీ, మహమ్మద్ ఆబిద్ అలీ, మహమ్మద్ అమిత్ అలీ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇ ఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మత పెద్దలు అభిమానులు స్నేహితులు బంధువులు మిత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సిబ్బంది స్నేహితులు బంధువులు అభిమానులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నిరసన



**అల్వాల్, మార్చి 15 (నినాదం న్యూస్):** గడిచిన అసెంబ్లీ సమావేశంలో కేసీఆర్‌పైన ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ టిఆర్ఎస్ శ్రేణులతో కలసి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశాను.

# పదో తరగతి విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేస్తాం

- హాస్టళ్లలో బాలికలకు సదుపాయాలు కల్పిస్తాం
- ఆడపిల్లల కోసం కేంద్రం అనేక సంక్షేమ పథకాలు
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తా మని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా వందమంది ప్రభు త్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను అందజేశారు. టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజర య్యారు. బాలికలకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవ త్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వాహించ చడం అభినంద నీయమని అన్నారు. ఆడపిల్లలు భారం కాదని కుటుంబా నికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాబో యే విద్యా సంవత్సరంలో 10వ తరగ తి చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తా మని తెలిపారు. బాలికల హాస్టల్ లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. బేటీ బచావో బేటీ పడావో లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. బేటి బచావో బేటీ పడావో పథకంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి సైకిల్ అందజేస్తు న్నామని అన్నారు. ఇందులో 30 సైకిళ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందజేసిందని అన్నారు. జిల్లాలో పదో తరగతి మధ్యలో ఆపేసిన 110 మంది విద్యార్థులు గుర్తించి వారందరికీ పరీక్ష రాయించామని, 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆడపిల్లలకు విద్య ఎంతో అవసరమని, చదువుతో బాలికలు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఎస్బిఐ ఏజీఎం ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | పాకాల గోవర్ధన్ రెడ్డి, గడ్డం నరేందర్ బాబు, పాకాల స్వప్న, [illegible] /NLAP0110005939/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 505209, కరీంనగర్, [illegible] | 20-11-2023 & Rs.14,63,467/- | 13-03-2025 |

తేది: 16 మార్చి, 2025 ప్రదేశం: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

- ఆసిఫ్ నగర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ల్యాబ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మర్చి 15(నినాదం న్యూస్):** పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన 3,4,5 తరగతుల విద్యార్థుల కోసం పాఠశాల విద్యా శాఖ ప్రవేశ పెట్టిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్ కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన పలు పాఠశాలల్లో ఈ ల్యాబ్ లు శనివారం ప్రారంభం కాగా కరీంనగర్ జిల్లాలో 18 పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లు ప్రారంభమయ్యాయి. ఆసిఫ్ నగర్ లో ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఒకే చోట ఉన్న జిల్లాలోని 18 స్కూళ్లను కంప్యూటర్ ల్యాబ్ ల ప్రారంభానికి ఎంపిక చేశామని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం లో వెనుకబడిన విద్యార్థులకు ఈ టెక్నాలజీ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. అందులో ఉన్న విషయపరిజ్ఞానం వల్ల విద్యార్థులకు చక్కటి అవగాహన వస్తుందనీ తెలిపారు. తక్కువ సమయంలో ప్రాక్టికల్ గా విద్యార్థులు విషయాన్ని నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏఐ టెక్నాలజీ ద్వారా విద్యార్థుల పరిజ్ఞానాన్ని అంచనా వేసి సాఫ్ట్ వేర్ బోధన అంశాలను నేర్పుతుందని తెలిపారు. జిల్లా విద్యాధికారి జనార్ధన్, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ఆనందం, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి ధన్యవాదములు తెలిపిన టీఎన్జీవో నాయకులు



**కరీంనగర్, మార్చి 15(నినాదం న్యూస్) :** స్థానిక టీఎన్జీవోల సంఘం కమ్యూనిటీ హాల్లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన 100 సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోల సంఘ భవనానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా టిఎన్జీవోల సంఘ నాయకులు కలవడం జరిగింది ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మొన్న జరిగిన కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగులకు ఐటి పరిధిని పెంచినందుకు గాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. టీఎన్జీవోల సంఘ కమ్యూనిటీ హాల్ లో గల మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీ నిధుల ద్వారా గతంలో పది లక్షలు ఇవ్వడం పై కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఎంపీ నిధుల ద్వారా పూర్తిస్థాయిలో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్, మరుగుదొడ్ల నిర్మాణానికి తగు నిధుల కేటాయింపు చేయాలని కోరడం జరిగింది మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, 2024-25 సంవత్సరపు ఎంపీ నిధుల ద్వారా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘ నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్ ప్రభాకర్ రెడ్డి టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు నాయకులు మల్కా రాజేశ్వరరావు బరిగేల శ్రీనివాస్ శంకర్ యాదవ్ నకీర్తి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్‌డీ డబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. జమ్మికుంట పట్టణంలోనీ కొత్త పెల్లిలో గల స్పందన అనాధ ఆశ్రమంలో శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వలిపిరెడ్డి సరోజ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో మహిళ సంక్షేమానికి 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు. మహిళల హక్కులు మహిళలపై జరుగుతున్న అరాచకాలు అభివృద్ధి గూర్చి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వలిపీ రెడ్డి సరోజ, నారగోని కాకతీయ వలిపిరెడ్డి లక్ష్మి , శనిగరపు లత వనం శారద వడ్లూరి రజిత పబ్బు మల్లిక డి సునీత లక్ష్మి శ్రీభానులత మేరి నమిత సుమలత శారద తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాత రథోత్సవం

**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ 29వ వార్షికోత్సవ సందర్భంగా వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వాసవి మాత రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాసవి మాత ఆలయాన్ని నిర్మించి 29 సంవత్సరాలు అయిన సందర్భంగా అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజ చేసి అమ్మవారి విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. మహిళ భక్తుల కోలాటాల వాసవి మాత ఆలయం నుండి రథోత్సవం బయలు దేరగా పట్టణవాసులు స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని అందులో భాగంగానే ఆదివారం అమ్మవారికి ప్రత్యేక వెండి తొడుగు భక్తులందరూ ఏర్పాటు చేస్తున్నారని మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అనుదీప్ అకాల మరణం బాధాకరం

- మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు
- మైనర్లకు వాహనాలను ఇచ్చి ప్రోత్సహించకండి
- అన్న ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డి





**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :** హోలీ పండుగ రోజున ఇల్లంతకుంట మండలం లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి మ్యాదరి అనుదీప్ (15) అనే బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ లో బాలుడికి పోస్టుమార్టం నిర్వహించగా అక్కడికి చేరుకున్న మృతుడి తల్లిదండ్రులు బంధువుల అర్ధనాథాలతో హాస్పటల్ ప్రాంగణం దద్దరిల్లింది. చిన్న వయసులోనే నూరేళ్లు నిండడంతో ఆ తల్లిదండ్రుల ఘోష వర్ణన తీరం. టీపీసీసీ సభ్యులు అన్నా ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తో కలిసి హాస్పటల్ కు చేరుకొని అనుదీప్ మృతదేహానికి ఘన నివాళులు అర్పించి తల్లిదండ్రుల ను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదం రూపంలో అనుదీప్ మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆ భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని వారికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

**మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు..**

అనంతరం పత్తి కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మృత్యువు ఏ రూపంలో ఎప్పుడూ ఎవరిని వరిస్తుందో తెలియదు కానీ మన జాగ్రత్తలో మనం ఉండాలని మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయని కుటుంబ సభ్యులు బంధువులు ఈ విషయాన్ని గమనించి మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలను అందించి ప్రోత్సహించద్దని ఆయన సూచించారు. చిన్న వయసులోనే నిండు నూరేళ్లు నిండిన ఆ బాలుడి తల్లిదండ్రులను చూస్తే కంట నీరు ఆగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులో అనుభవం లేక వాహనం నడిపే పద్ధతి తెలియక ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ఇకపై ఎవరైనా సరే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారం మహేష్ రంజిత్ రెడ్డి పాతకాల ప్రవీణ్ శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు సర్వం సిద్ధం



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :** హుజరాబాద్ పట్టణంలోని స్థానిక హై స్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం నుండి ఎనిమిదవ సీనియర్ తెలంగాణరాష్ట్రస్థాయి మెన్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హుజురాబాద్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. 16, 17, 18, తేదీలలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు, ఈ టోర్నమెంట్ కి రాష్ట్రం లోని 10 ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ టోర్న మెంట్ ప్రారంభోత్సవానికి. బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురా బాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వస్తున్నట్లు తెలిపారు.

**జెర్సీల ఆవిష్కరణ..**

ఎనిమిదవతెలంగాణ హాకీ మెన్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ లో పాల్గొనే కరీంనగర్ జట్టు క్రీడాకారులకు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ సర్దార్ సురేందర్ సింగ్, జెర్సీలు ఆవిష్కరించి క్రీడాకారులకు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ టోర్న మెంట్లో కరీంనగర్ జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి టోర్నమెంట్ విజేతగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కళ్యాణి సర్దార్,కరీంనగర్ జిల్లా హాకీ అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ సెక్రటరీ గంగిశెట్టి ఉమామహేశ్వర్, హుజరాబాద్ హాకీ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేముల రవికుమార్, సీనియర్ క్రీడాకారులు, లక్ష్మీనారాయణ గుడ్డేలుగుల సమ్మయ్య, చింత శ్రీనివాస్, మౌటం రవీందర్, భూసారపు శంకర్, టి శ్రీనివాస్, సాయి కృష్ణ, రాజేష్, తిరుపతి, శ్యామ్, విక్రమ్, రాజేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రశాంతంగా రాయండి

- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు
- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**జమ్మికుంట, మార్చు 15 (నినాదం న్యూస్) :** యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కెల్ విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ... చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని 10 వ తరగతి తోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు. అదే విధంగా పదవ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పదవ పరీక్షల్లో కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట మండలం అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. అదే విధంగా 10/10 సాధించిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అకినపల్లి శ్యామ్, మెరుగు శ్రీధర్, అమృత శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

- పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి
- ఏసీపీకి సూచించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, హుజురాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ జి తిరుమల్ తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, మర్చి 14(నినాదం న్యూస్) :** గ్రామాలు, మండల కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ, జిల్లా పరిషత్తు అభివృద్ధి పనులపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెల ముగుస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పలు ప్రభుత్వ భవనాల మరమ్మతు పనులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇంతకుముందే కేటాయించిన నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. వేసవిలో మంచినీటి సరఫరా కోసం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పైపుల లీకేజీ, మరమ్మతులు ఉంటే గుర్తించి పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిఆర్‌డిఓ శ్రీధర్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏఈలు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**మల్యాల, మార్చి 15 (నినాదం న్యూస్):** మల్యాల మండల పర్యటనలో భాగంగా శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ :కోటి రెండు లక్షలతో చేపట్టిన పనులను సిసి రోడ్లను కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పరిశీలించారు .బలవంతపూర్ గ్రామంలో రూ :ఐదు లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డును పార్టీ కార్యకర్తలు ,స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. లంబాడి పల్లి గ్రామంలో కార్యకర్త ఇంటిలో భోజనం చేసి పోలీస్ వందనం స్వీకరించారు. ముత్యంపేట గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బొడిగె శోభ ,సుద్దాల దేవయ్య, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి, బోట్ల ప్రసాద్, నేరెళ్ల శ్రావణ్ ,సంగని రవి, కెల్లెటి రమేష్ ,కోన్ లక్ష్మణ్ ,కటకం లత అవుదుర్తి రమ, కోన శ్రీనివాస్, బొమ్మను పరమేష్ ,నీలం రవి, పాల్గొన్నారు.

## రైలు ఎక్కబోతూ జారిపడి
# రైల్వే ఉద్యోగి మృతి

**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట రైల్వే స్టేషన్లో దానాపూర్ ఎక్స్ప్రెస్ రైలు ఎక్కబోతూ ప్రమాదవశాత్తు జారిపడి కొమురయ్య అనే రైల్వే ఉద్యోగి మృతి చెందాడు.ఇతడి స్వగ్రామం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సోమిడి గ్రామం. మృతుడు బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ పరిధిలో గ్యాంగ్ మెన్ గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో బిజిగిరి రైల్వే స్టేషన్లో రైలు సౌకర్యం లేక జమ్మికుంటలో రైలు ఎక్కేందుకు వచ్చాడు. దానాపూర్ జనరల్ భోగిలో ఎక్కే క్రమంలో కాలు జారీ ప్లాట్ ఫామ్ పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కాజీపేట రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# బొప్పాయి ఆకుల రసం

## ఎన్నో అనారోగ్యాలకు దివ్య ఔషధం

***బొప్పాయి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అందరికీ తెలిసే ఉంటుంది. కానీ వీటి ఆకుల్లోనూ ఎన్నో ఔషధ గుణాలున్నాయని మీకు తెలుసా? బొప్పాయి ఆకుల నీరు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుం ది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అంది స్తుంది. ఇది డెంగ్యూ జ్వరంలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచు తుంది, జీర్ణక్రియను కాపాడుతుంది. వాపును తగ్గిస్తుంది మరియు కాలే యం మరియు చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. అదనంగా, ఇది మధుమేహాన్ని తగ్గించడంలో నూ.. రోగనిరోధక శక్తిని పెంచడానికి, జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలోనూ బొప్పాయి ఆకులకు ఎంతో ప్రాముఖ్యం ఉంది.***

**డెంగ్యూతో పోరాడుతుంది...**
డెంగ్యూలో బొప్పాయి ఆకుల నీరు ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచుతుందని నమ్ముతారు. ఇన్ఫెక్షన్ సోకినప్పుడు బొప్పాయి ఆకుల సారం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ల స్థాయిలు పెరుగుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. డెంగ్యూ ప్లేట్‌లెట్ల సంఖ్య వేగంగా తగ్గుతుంది, దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం కావచ్చు.

**శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు...**
బొప్పాయి ఆకులలో విటమిన్ సి, విటమిన్ ఇ, వివిధ ఫ్లేవనాయిడ్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి కాపాడతాయి. కణాల నష్టాన్ని నివారిస్తాయి. బొప్పాయి ఆకు నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మీ శరీరం ఈ ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో సహాయపడుతుంది. బొప్పాయి ఆకు నీటిలోని యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బులు, మధుమేహం మరియు కొన్ని రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**జీర్ణ సమస్యలకు...**
కడుపు ఉబ్బరం, మలబద్దకం లేదా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్) వంటి జీర్ణ సమస్యలు ఉన్నవారికి బొప్పాయి ఆకుల సారం బాగా పనిచేస్తుంది. బొప్పాయి ఆకుల నుండి నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. వాపులు తగ్గుతాయి మరియు ఆరోగ్యకరమైన పేగు బాక్టీరియా పెరుగుదలకు కూడా సహాయపడతాయి.

**దీర్ఘకాలిక వ్యాధులకు...**
ఆర్థరైటిస్, ఉబ్బసం మరియు ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్ వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు వాపు మూల కారణం. బొప్పాయి ఆకుల నీటిలో ఆల్కలాయిడ్స్ మరియు ఫ్లేవనాయిడ్లు వంటి ముఖ్యమైన సమ్మేళనాలు ఉన్నాయి.
ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. బొప్పాయి ఆకుల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు మరియు ఇతర లక్షణాలతో బాధపడేవారికి ఉపశమనం లభిస్తుంది.

**కాలేయ ఆరోగ్యానికి..**
వివిధ శారీరక విధులను నియంత్రించడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. బొప్పాయి ఆకులలో అసిటోజెనిన్‌లు ఉంటాయి, ఇవి కాలేయాన్ని క్లీన్ చేయడంలో సహాయపడతాయి. విష పదార్థాలు, మందులు, ఆల్కహాల్ వినియోగం వల్ల కలిగే డ్యామేజ్ నుండి రక్షిస్తాయి. తద్వారా కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి.

**చర్మ ఆరోగ్యానికి..**
బొప్పాయి ఆకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు, విటమిన్ ఎ మరియు సి వంటివి ఆరోగ్యకరమైన చర్మానికి చాలా అవసరం. ఈ పోషకాలు దెబ్బతిన్న చర్మ కణాలను రిపేర్ చేయడానికి, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి మరియు ముడతలు మరియు సన్నని గీతలు వంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి సహాయపడతాయి. ఈ ఆకుల నీటిలో సహజ యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి, ఇవి చర్మ వ్యాధులు, మొటిమలు తామరను ఎదుర్కోవడంలో సహాయపడతాయి.

**మధుమేహానికి..**
బొప్పాయి ఆకుల నీరు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. ఇది డయాబెటిస్ నిర్వహణకు ఉపయోగకరమైన సహజ నివారణగా మారుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్న వారికి ఇది సహాయపడుతుంది.

**జుట్టు పెరుగుదలకు..**
బొప్పాయి ఆకుల నీరు జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. బొప్పాయి ఆకులలోని విటమిన్లు మరియు ఖనిజాలు, కాల్షియం, ఇనుము మరియు జింక్ వంటివి నెత్తికి పోషణనిస్తాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలంగా చేస్తాయి.

# కిడ్నీ రాళ్ల సమస్య వేధిస్తోందా?



మన రోజువారీ జీవనశైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అనారోగ్యకరమైన అలవాట్లు కిడ్నీ ఆరోగ్యాన్ని దెబ్బతీసి రాళ్ల ఏర్పాటుకు దారితీసే ప్రమాదం ఉంది. అయితే సరైన జీవనశైలిని అవలంబించడం ద్వారా మూత్రపిండాలను రాళ్ల సమస్య నుండి కాపాడుకోవచ్చు. మూత్రంలో ఖనిజాలు అధికంగా ఉన్నప్పుడు, అవి సంక్రమించి ఘన పదార్థాలుగా మారి రాళ్లుగా ఏర్పడతాయి. వీటి వల్ల తీవ్రమైన నొప్పి, అసౌకర్యం కలుగుతుంది. ముఖ్యంగా, తగినంత నీరు తీసుకోకపోతే మూత్రంగా మారి రాళ్ల ఏర్పాటుకు కారణమవుతుంది. అందుకే, ద్రవాలను ఎక్కువగా తీసుకోవడం అత్యవసరం. శరీరానికి తగినంత నీరు అందించడంతో మూత్రంలోని పోషకాలు పలుచనై, అవి రాళ్లుగా మారకుండా నివారించగలుగుతాయి. రోజుకు కనీసం 8–10 గ్లాసుల నీరు తాగడం మంచిది. అధిక శ్రమ చేసే వాళ్లు లేదా వేడి వాతావరణంలో ఉంటే మరింత నీరు తీసుకోవాలి. మూత్రం రంగు లేత పసుపు లేదా తెలుపు రంగులో ఉంటే, శరీరానికి తగినన్ని ద్రవాలు అందుతున్నట్లు అర్థం. ఉప్పు తీసుకోవడం పరిమితం చేయండి: మీ ఆహారంలో ఎక్కువ ఉప్పు కలపడం వల్ల మీ మూత్రంలో కాల్షియం పరిమాణం పెరుగుతుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది కాబట్టి టేబుల్ సాల్ట్ వినియోగాన్ని తగ్గించండి . దుంపలు, ఊరగాయలను తరచుగా తినకూడదు. ఉప్పు ఎక్కువగా ఉండే ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. ఆహారంలో ఉప్పును తగ్గించడం వల్ల అధిక రక్తపోటు , ఇతర గుండె జబ్బుల నుండి రక్షిస్తుంది. మటన్, కోడి గుడ్లు, చేపలను అధికంగా తీసుకోవడం మూత్రంలోని యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచుతుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల ఏర్పాటుకు దారితీస్తుంది. కాబట్టి, నిత్యం మితమైన మాంసాహారాన్ని మాత్రమే తీసుకోవడం ఉత్తమం. పాల ఉత్పత్తులు, ఆకుకూరలు వంటి వాటిని ఆహారంలో చేర్చడం ద్వారా శరీరానికి తగినంత కాల్షియం అందుతుంది. భోజనంలో సరైన స్థాయిలో కాల్షియం ఉంటే, అది ఆక్సలేట్‌లతో కలిసి రాళ్ల ఏర్పాటును నిరోధించగలదు. అయితే, అవసరమైనంత మాత్రమే తీసుకోవాలి, అధికంగా తీసుకుంటే ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మూలాలు, జీడిపప్పు, బటాటా, పాలకూర వంటి ఆక్సలేట్ అధికంగా ఉండే ఆహారాలను మితంగా తీసుకోవాలి. వీటిని తినేటప్పుడు, తగినంత కాల్షియం తో కలిపి తీసుకుంటే అవి మూత్రపిండాల్లో సమస్యలను సృష్టించకుండా ఉంటాయి. అధిక బరువు మూత్రపిండాలపై అధిక ఒత్తిడిని పెంచుతుంది. ఊబ కాయం ఉన్నవారిలో కిడ్నీ రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువ. కాబట్టి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం ద్వారా బరువును నియంత్రించుకోవడం అవసరం. కడుపు లేదా వెన్నులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో రక్తం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. ప్రారం భ దశలోనే ఈ సమస్యను గుర్తించి చికిత్స పొందితే, పెద్ద సమస్యలను నివారించుకోవచ్చు. సరైన జీవనశైలి అలవాట్లను పాటించడం ద్వారా కిడ్నీ రాళ్ల సమస్యను సమర్థవంతంగా నివారించుకోవచ్చు.

***ఈ ఆర్టికల్ లో అందించిన సమాచారం సాధారణ అంచనాల ఆధారంగా రూపొందించబడింది. నినాదం ఇదే విషయాన్ని ధృవీకరించలేదు. దయచేసి వాటిని అమలు చేయడానికి ముందు సంబంధిత నిపుణులను సంప్రదించండి***

## మార్కెట్

# పసిడి పరుగులు ఎందాకా?



## రూ. లక్షను టచ్ చేసి ఆగుతుందా..?

పసిడి పరుగులకు కామాలే తప్ప ఫుల్‌స్టాప్ పడడం లేదు. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్, కొత్త రికార్డులు సృష్టిస్తోంది. అమెరికా మార్కెట్‌లో ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 3,000 డాలర్లు పలుకుతోంది. మన దేశంలోనూ పసిడి జోరు అలాగే కనిపిస్తోంది. బంగారం రేట్లు ఇంతలా భగ్గుమనడానికి కారణం ఇద్దరే ఇద్దరూ. ఒకళ్లేమో తమ నిర్ణయాలతో బంగారం రేట్లు పెరగడానికి కారణమవుతున్నారు. మరొకరు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో అడ్డగోలుగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారని బులియన్ మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గత ఏడాదికాలంలో గోల్డ్ రేటు 38 శాతం పెరిగింది. అంటే ఏడాది కిందట బంగారం కొన్నవారికి ఇప్పుడు 38 శాతం లాభం వచ్చినట్లే లెక్క. ఎల్లో మెటల్ అడ్డూ అదుపు లేకుండా పరిగెత్తడానికి ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఆయన తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో బంగారం రేటు ఇంకా పెరుగుతుందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఇక ఈ వార్త రాసే సమయానికి బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం. ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితి, మొన్నటిదాకా మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ వాతావరణంతో ఉద్రిక్తతలు, రష్యా – ఉక్రెయిన్ మధ్య యుద్ధం ఆగకపోవడం.. ఇలాంటివన్నీ అగ్నికి ఆజ్యం పోసినట్లు బంగారం ధరలు భగ్గుమనేలా చేస్తున్నాయంటున్నారు నిపుణులు. ఇక ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ధరలు, కరెన్సీ బలహీనత కూడా గోల్డ్ రేట్లు పెరగడానికి ఊతం ఇస్తున్నాయి. ఇండియా, చైనా సెంట్రల్ బ్యాంకులు పోటీ పడి మరీ ఇంటర్నేషనల్ మార్కెట్‌లో బంగారం కొనడం కూడా దాని రేట్లకు రెక్కలు వచ్చేలా చేస్తోంది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక, 2025లో గోల్డ్ రేట్లు పెరుగుతాయని, పది గ్రాముల బంగారం రేటు.. లక్ష మార్క్‌ని టచ్ చేస్తుందని నిపుణులు లెక్కలు కట్టారు. దానికి కొంత సమయం పడుతుందని భావించారు. అయితే అనుకున్న దానికంటే వేగంగా బంగారం రేట్లు పెరుగుతుండడం, అది కూడా స్వల్ప కాలంలోనే పెరుగుతుండడం, పరిశీలకులను కూడా ఆశ్చర్యపరుస్తోంది. బంగారం రేటు ఇంత త్వరగా 89 వేల రూపాయలను టచ్ చేస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. ఇక అది 90 వేలు, లక్ష మార్కును కూడా టచ్ చేసే అవకాశం లేకపోలేదంటున్నారు నిపుణులు.

# టాటా నుంచి అద్భుతమైన ఎలక్ట్రీక్ కారు..

### సింగిల్ ఛార్జ్‌తో 500 కి.మీ




టాటా మోటార్స్ నుంచి మరో ఎలక్ట్రిక్ కారు మార్కెట్‌ను షేక్ చేయడానికి సిద్ధంగా ఉంది. కంపెనీ తన రాబోయే హారియర్ ప్రొడక్షన్–రెడీ వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ కారు త్వరలో భారత దేశంలో అందుబాటులోకి రావచ్చు. ఇంతకు ముందు ఈ కారు జనవరి 2025లో జరిగిన ఇండియా మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రదర్శించింది కంపెనీ. కానీ అప్పుడు ఇది కేవలం ఎగ్జిబిషన్ మోడల్ మాత్రమే. ఇప్పుడు టాటా ఈ కారును టెస్ట్ ట్రాక్‌లో నడపడం ద్వారా దాని సామర్థ్యాలను ప్రదర్శించింది. ఈ హరియర్ ఈవీ కారు అద్భుతమైన డిజైన్‌తో రానుంది. దాని లుక్ పెట్రోల్ వెర్షన్‌ని పోలి ఉంటుంది. అయితే దీనిలో కొన్ని ప్రత్యేక మార్పులు చేసింది. ఇది పెట్రోల్ వెర్షన్ నుండి భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు దాని ముందు భాగంలో క్లోజ్డ్ గ్రిల్, కొత్తగా రూపొందించిన బంపర్ ఉన్నాయి. ఇది నిలువు స్లాట్‌లను కలిగి ఉంది. ఇవి మొదట కర్వ్ ఈవీలో కనిపించాయి. అలాగే ఇది LED లైట్లను కలిగి ఉంది. ఇవి స్వాగతం, వీడ్కోలు యానిమేషన్లతో వస్తాయి. కలిసొచ్చిన అదృష్టం రూ.10 వేల సిప్‌తో చేతికి రూ.2 కోట్లు! ఈ కారు డిజైన్‌ను మరింత మెరుగుపరచడానికి దీనిలో కొత్త స్టైల్ అల్లాయ్ వీల్స్‌ను ఏర్పాటు చేశారు. కారు వెనుక భాగం మునుపటిలాగే కనిపిస్తుంది. కానీ దీనికి కనెక్ట్ చేయబడిన LED టెయిల్‌లైట్లు ఉన్నాయి. ఇది కొద్దిగా భిన్నంగా ఉంటుంది. అలాగే, వెనుక బంపర్ కూడా పునఃరూపకల్పన చేయబడింది. ఇప్పుడు ముందు బంపర్ లాగా నిలువు స్లాట్‌లకు సరిపోతుంది. లోపలి భాగంలో టాటా హారియర్ EV లేఅవుట్ పెట్రోల్ వెర్షన్‌ని పోలి ఉంటుంది. క్యాబిన్ ముఖ్యాంశాలు వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లేకు మద్దతు ఇచ్చే 12.3–అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్. ఇందులో 10.25–అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పనోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, 10–స్పీకర్ JBL సౌండ్ సిస్టమ్ ఉన్నాయి. భద్రత కోసం దీనికి ఏడు ఎయిర్‌బ్యాగులు, EBDతో కూడిన ABS, వెనుక పార్కింగ్ సెన్సార్లు, 360–డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్‌తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, TPMS, ADAS వంటి ఫీచర్లు అందించింది.

# భగ్గుమంటున్న భానుడు



- జిల్లాలో పెరిగిన ఉష్ణోగ్రతలు
- 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
- మార్చిలోనే ఇలా ఉంటే
- ఏప్రిల్ మే పరిస్థితి మరింత దారుణం

**కోదాడ,నినాదం:**
భానుడు ప్రజలపై తన ప్రతాపాన్ని చూపుతున్నాడు .ఇప్పటికే పగటి ఉష్ణో గ్రతలు 40 డిగ్రీలకు చేరువయ్యాయి.వేడి గాలులు, ఉక్కపోతలు ముందుగానే షురూ అయ్యాయి. ఐదు రోజుల వ్యవధిలోనే జిల్లాలో పరిస్థితి మారిపోయింది. గత నాలుగైదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం 40 డిగ్రీలుగా నమోదవుతుండడంతో జిల్లా వాసులు ఆందోళన చెందుతున్నారు . మండు వేసవికి ముందే జిల్లా వ్యాప్తంగా ఎండ తీవ్రత పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా 21 డిగ్రీలకు చేరాయి . ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణతాపం ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కపోత మొదలవ్వడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతల పేరుగుదలతో పల్లె, పట్టణాలకు చెందిన ప్రజలు ముందుగానే కూలర్లు, ఏసీలు కొనుగోలు చేస్తున్నారు. అటు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఇప్పటి నుంచే ఇళ్లలో విద్యుత్ వాడకం పెరిగింది.

***జిల్లా వ్యాప్తంగా నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు..***
జిల్లా కేంద్రంలో ఉష్ణోగ్రతల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి.. ఈ క్రమంలో జిల్లాలోని మండలాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే.. అత్యధికంగా మద్దిరాలలో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదేవిధంగా తిరుమలగిరి మండలంలో 40.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా మోతెలో 40.6, పెన్నహాడ్లో 40.5, మెల్లచెర్వులో 40.3, హుజూర్నగర్ లో 40.0, మట్టంపల్లిలో 39.7, కోదాడలో 39.7, చివ్వెంలలో 39.6, నూతనకల్ 39.6లో, మునగాలలో 39.5, చింతలపాలెంలో 39.5, మట్టంపల్లిలో 39.5, చిల్కూరు మండలం లో 39.4, అత్మకూర్ లో 39.3, పాలకీడు లో 39.2, తుంగతుర్తి లో 38.9. గరిడేపల్లిలో 38.8, సూర్యాపేటలో 38.6, మోతెలో 38.5, నాగారంలో 38.2, నేరేడుచర్లలో 37.9, అనంతగిరిలో 37.7, జాజిరెడ్డిగూడెంలో 37.6, అత్యల్పంగా గరిడేపల్లి మండలంలో 34.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సరైన ఫలితాలు రాక అటవీ శాతం తగ్గి ఎండలు పెరుగుతున్నాయి. ప్రధానంగా జిల్లాలో అటవీ శాతం 5.88 శాతం కూడా లేకపోవడం గమానార్హం. దీంతో పర్యావరణ విపత్తులు తలెత్తుతున్నాయి. అదే విధంగా వర్షపాతం తగ్గి భూగర్భంలో జలాలు పడిపోతున్నాయి. ఇదిగాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం విస్తరించడంతో సూర్యుడి కిరణాలు భూమిని చేరకుండా సిసి రోడ్లకు చేరుకున్న వేడి భూమిలోకి వెళ్లకపోవడంతో ఉష్ణోగ్రత పెరుగుతుంది. గతంలో మట్టి రోడ్లు ఉండేవి. అందుకనుగుణంగా వర్షం పడగానే వర్షపు నీరు మట్టిలోకి ఇంకి చల్లగా ఉండేది. కానీ నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది.

***ఏసీల వాడకంతో పెరుగుతున్న విద్యుత్ వినియోగం...***
జిల్లాలోని పట్టణ ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ ,హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో అత్యధికంగా ఏసీలు వినియోగిస్తున్నారు. స్తోమత కలిగిన వారు ఏసీలు పెట్టడంతో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఎండలు మండి పోతుండడంతో జనం ఉదయం నుండి బయటకొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో పట్టణాల్లోని ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. వ్యాపార సంస్థలన్నీ ప్రజలు లేక బోసిపోతున్నాయి. ఆత్యవసర పనులపై బయటికి వెళ్ళితే అందుకు అనుగుణంగా రక్షణ దుస్తులు ధరించాలని వైద్యులు పేర్కొంటున్నారు. అదేవిధంగా వడదెబ్బ తలగకుండా అప్పుడప్పుడు ఓఆర్ఎస్ పాకెట్ల పొడిని నీటిలో కలుపుకుని తాగాలని సూచిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మార్చి నెలలోనే మండు తుండటంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఎక్కువ సేపు ఉండకపోవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

***గత ఏడాది గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు...***
గతేడాది 49 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి . ప్రస్తుత ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువ కావడంతో మండు వేసవిలో 50 డిగ్రీల వరకు చేరే అవకాశాలున్నాయని పలువురు అంటున్నారు శీతల పానీయాల దుకాణాలు ప్రధాన కూడళ్లలో విరివిగా వెలుస్తున్నాయి. పలువురు వ్యాపారులు ఇప్పటికే కొబ్బరి బోండాలు, జ్యూస్ పాయింట్లు, పుచ్చకాయలు, చెరుకు రసాలు, పండ్ల రసాలు, సోడాలు వంటి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మరి కొందరు మార్కెట్లో కూలర్లు , ఫ్రిజ్లు , ఏసీల కొనుగోళ్లు మొదలుపెట్టారు. గతేడాదితో పోలిస్తే ఈసారి కొను గోళ్లు కొంత ఆశాజనకంగా ఉండొచ్చని దుకాణదారులు అంటున్నారు . అల్పాదాయ వర్గాల వారంతా కూలర్ల వైపు మొగ్గుచూపుతున్నారు . స్థానికంగా తయారయ్యే కూలర్లు రూ .2 వేల నుంచి మోడళ్లను బట్టి రూ .8 వేల వరకు అందుబాటులో ఉన్నాయి. పలు కంపెనీలు తయారు చేసిన రిఫ్రిజిరేటర్లు వివిధ రకాల మోడళ్లలో అందుబాటులో ఉన్నాయి. ఆయా కంపెనీని బట్టి వీటి ధర ఉంది. గతేడాదితో పోలిస్తే ఈ సారి కొంత ముందుగానే అమ్మకాలు ప్రారంభమయ్యాయని షాపులు యజమానులు చెపుతున్నారు. అటు ప్రజలు సైతం ఎండ తీవ్రతను తట్టుకోలేక శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఎండలు పెరుగుతుండడంతో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

## వేసవి సీజన్‌లో నిర్దేశిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్చి 20 లోపు సి.సి, రోడ్ల బిల్లులు సమర్పించాలి
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై కలెక్టర్ సమీక్ష



**పెద్దపల్లి, మార్చి 15 (నినాదం న్యూస్):** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేసవి సీజన్ వినియోగించుకొని వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్‌పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి.సి, రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మార్చి 20 లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ.ఈ, పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వసంతోత్సవ వేడుకలు



**మంథని టౌన్ మార్చి 15(నినాదం న్యూస్) :** హెూలీ పండుగ సందర్భంగా మంథని పట్టణం లోని శ్రీలేశ్వర-సిద్దేశ్వర దేవాల యంలో స్వామి-అమ్మవార్లకు శుక్రవారం రాత్రి ఘనంగా వసంతోత్సవము నిర్వహించారు. వేదపండితులు మారుపాక ప్రశాంత్ శర్మ, నల్గొండ గోపాల్ ఆధ్వర్యంలో లోకే సుధాకర్ రావు-సతీదేవి దంపతులు వేదోక్తంగా పూజ, వసంతఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు లోకే సుధాకర్ రావు, లోకే మనోహర్ రావు, శ్రీధర్ రావు, భక్తులు రావికంటి మనోహర్, అవధానుల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో మంత్రులకు పాలాభిషేకం



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సర్వాయి పాప న్న విగ్రహం వద్ద శనివారంగౌడ సంఘం ఆధ్వర్యం లో నెక్లెస్ రోడ్డులో ఉన్న నీరా కేఫ్ టూరిజం శాఖ పరిధి నుండి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్ర భాకర్ గౌడ్ చొరవతో టూరిజం శాఖ మంత్రి జూప ల్లి కృష్ణారావు తో మాట్లాడి నీరా కేఫ్ భవనాన్ని తె లంగాణ కల్లుగీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేసిన సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌ డ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు, గ్రంధాలయ చైర్మన్ అంతటి అ న్నయ్య గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా సుదీర్ఘకాలం నుండి కొనసాగు తున్న నీరా కేఫ్ టూరిజం నుండి టాడి టాపర్ ఫె డరేషన్ కి బదిలీ అంశం ఒప్పందం పూర్తి అవడం తో బీసీ సంక్షేమ శాఖ అధికారులకు, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు, గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత గౌడ్, గౌడ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పొన్నం తిరుపతి గౌడ్, అంతటి సాగర్ గౌడ్, ఉపాధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పోడేటి వెంకటేష్, కొయ్యడ ఎల్లయ్య, మంద అశోక్, కొయ్యడ రమే ష్ గౌడ్, అన్నపురం శ్రీనివాస్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్ తో పాటు మంద శివ గౌడ్, కరుణాకర్ గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, గ డ్డం అంజయ్య గౌడ్, డీసీఎం వ్యాన్ అసోసియే షన్ అధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్, జాగిరి మొ గిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై కార్యదర్శులకు అవగాహన



**ధర్మారం మార్చి 15 (నినాదం న్యూస్):** ఈ రోజు ధర్మారం మండల కేంద్రంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఎల్ ఆర్ఎస్ ఫీజు పేమెంట్స్ పై ధర్మారం గ్రామ పంచాయతీలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు కలిగి ఉన్న పంచాయతీ కార్యద ర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఫీజు చెల్లింపు లో తీసుకోవాల్సిన చర్యలు మరియు జాగ్రత్తలపై ప్రజలకు ఏ విధంగా అవగాహనా కల్పించాలో తెలిపినారు. ఇట్టి సమావేశములో మండల పంచాయతీ అధికారి రమేష్ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది. మరియు మండల కేంద్రములోని మిని గురుకులం వసతి గృహమును సందర్శించి పిల్లల భోజనం మరియు ఆహార నాణ్యతను పరిశీలించి, నూతన డైనింగ్ హాల్ యొక్క నిర్మాణ పనులను పర్యవేక్షించినారు. మిని గురుకులం పరిశీలనలో పంచాయతీ అధికారి రమేష్ , డివిజనల్ ఇంజనీర్. రాజమౌళి మరియు ఏ. ఇ రాజశేఖరం పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సైన్స్ సదస్సుకు జిల్లా విద్యార్థిని ఎంపిక

### -జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 15(నినాదం న్యూస్):** జిల్లాలో శ్రీ చైతన్య పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని సాయి శ్రీవల్లి అంతర్జాతీ య వేదిక జపాన్ 'సుకురా' సైన్స్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి ఎంపికైందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య తెలిపారు. మన దేశం నుంచి సుకురాకు 54 మంది విద్యార్థులను కేంద్ర సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ ఎంపిక చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి 3 విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన ముగ్గురిలో మన జిల్లా విద్యార్థిని శ్రీవల్లి ఉంటడం జిల్లాకు గర్వకారణం. వీరి ఆవిష్కరణలకు ఆకర్షితులై జపాన్ ప్రభుత్వం సకురా సైన్స్ హై స్కూల్ ప్రోగ్రాం ద్వారా వారి దేశ సందర్శనకు అవకాశం కల్పించింది అక్కడి నూతన సాంకేతికతను దగ్గరుండి తెలుసుకొని శాస్త్రీయ నూతన ఆలోచనలు, ఆవిష్కరణ రూపకల్పనకు తమ సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు ఆహ్వానం పలికింది. జపాన్ సకుర కార్యక్రమం ఈ జూన్ 15-21 వరకు నిర్వహించబడును. ఎంపికైన విద్యార్థుల బృందం ఈ జూన్ 15 నుండి 21వరకు జపాన్ లో పర్యటించనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం మొత్తం ఖర్చును భరించనుందని పేర్కొన్నారు. జాతీయస్థాయి ఇన్స్పైర్ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులు 15 సంవత్సరాల వయసు కల్గి ఉండి, 10 నుంచి 12 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు ఈ జపాన్ సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమానికి అన్ని అర్హతలు సాధించి శ్రీవల్లి ఈ అవకాశం అందుకుంది. రుతుక్రమ సమయంలో రసాయనిక శానిటరీ ప్యాడ్ వినియోగ సమస్యలు దూరం చేసేందుకు బట్ట ప్యాడ్ వినియోగం, వాటిని సులభంగా శుభ్రపరిచే పరికరము తయారు చేసి జాతీయ స్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపికయి, ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన 9వ జాతీయ స్థాయి ఇన్స్పైర్ 2020-21 పోటీలలో పాల్గొని, అందరిని ఆకట్టుకొని ఉత్తమంగా నిలిచింది. అంతేకాక దేశంలోని సామాన్య వ్యక్తుల సృజనాత్మకతను గుర్తించడం, గౌరవించడం, సత్కరించడం లక్ష్యంగా డిల్లి లోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఇంటర్ ఫ్యునర్షిప్ 2023 ఫైన్ కార్యక్రమంనకు కూడా ఆహ్వానం అందిపుచ్చుకుని ఆ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారితో ప్రత్యేక అభినందనలు పొందింది. ప్రాజెక్టు రూపకల్పన పై తన ఆలోచన అనుభవాలను శ్రీవల్లి రాష్ట్రపతితో ముచ్చటించారు.

# గిరిజనుల సంక్షేమమే పోలీసుల ధ్యేయం

- గిరిజనులకు నిత్యవసర సరుకులు అందజేసిన డిసిపి ఏ. భాస్కర్





**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 15(నినాదం న్యూస్):** ఆదివాసి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పోలీసులు అండగా ఉంటామని మంచి ర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. శనివారం మంచి ర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జల ) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరా బాద్ మరియు స్నోమ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా శనివారం "పోలీస్ మీకోసం" కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్, ఫైవ్ ఇంక్లైన్ మరియు నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెంలకు చెందిన 365 కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంబంకి 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమ పిండి, 2 కిలోల పప్పు ను అందచేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసంధనంగా ఉండడం మరియు వారిని విద్య వైద్య సదుపాయాలు అందే విధంగా చేస్తూ వారు ముందుకు వెళ్లే లాగా అండగా ఉండేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అవరాయంకత్వాన్ని ఆశ్రయం చేసుకుని కొన్ని సంఘ విద్రోహక శక్తులు ప్రలోభా లకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్స హించేలా చేస్తారని ప్రలోభాలకు లోను కాకుండా మంచిని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు.

**గిరిజనులతో సహపంక్తి భోజనాలు...**

గిరిజనులతో డిసిపి భాస్కర్, పోలీసులు సహా పంక్తి భోజనాలు చేశారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గిరి జనులకు మేమున్నామని భరోసా ఇచ్చారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్సై గంగారం భీమిలి ఎస్సై విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్ సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ శక్తి ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి

- రానున్న రోజుల్లో కాన్సీరాం ఆశయాలకు అనుగుణంగా పెద్దపల్లి లో బి.సి.నీ, ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం
- మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని



**పెద్దపల్లి రూరల్ మార్చ్ 15 (నినాదం న్యూస్):** మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి అధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్సీరాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కాన్షీరాం 91వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్య అతిథిగా విచ్చేసి, కాన్షీరాం నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ, మాన్య వార్ కాన్షీరాం ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పటికీ, మెజార్టీ ప్రజలు రాజ్యాధికారానికి దూరంగ వుండడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు వారి జండాలను మోసే కూలీలుగా చూడడం, మెజార్టీ ప్రజల్నందరిని దోపిడీ కులాలు పెడుతున్న చిత్రహింసల్ని చూసి చలించిన మాన్య వార్ కాన్షీరాం తన ఉద్యోగాన్ని వదులుకుని, చివరకు కుటుంబాన్ని సైతం వదులుకొని దేశప్రజలందరిని, రాజ్యాధికారం లో భాగస్వాములను చేయడానికి కాశ్మీరం, కన్యకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి చెల్లా చెదురుగా ఉన్న కులాలను ఒక్కటిగా చేసి, బారత దేశానికే గుండె కాయ అయినటువంటి ఉత్తర్ ప్రదేశ్ లో బహుజనా రాజ్యాన్ని స్థాపించినటువంటి గొప్ప నాయకులు కాన్షీరాం అని సురేందర్ సన్నీ గుర్తు చేశారు. ఆయన మన ముందు లేకపోయినప్పటికీ వారు చూపిన మార్గం, వారు అందించిన స్పూర్తితో రానున్న రోజుల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా బి.సి. బిడ్డనే గెలిపించు కొనుటకు బిడ్డీజీవులమైన మనమందరం అన్ని కులాలను, మతాలను కలుపుకొని ముందుకు పోవలసిన అవసరం ఎంతైన ఉన్నదని ఒంకూరి సురేందర్ అన్నాను. పెద్దపల్లి అర్బన్ డెవలపమెంట్ అథారిటీ కార్యాలయం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనే ఉండాలని పోరాటం చేసామో అలాగే ఈ మధ్యన వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వ్యాపారస్తులు నాణ్యత లేని వస్తువులను ప్రజలకు అంట గడుతూ అధిక రేట్లు వసూలు చేస్తూ ప్రజల సొమ్మును కాజేయడమే కాకుండా ఇక్కడి ప్రజలు వ్యాపారాలు చేయకుండా పెద్దపల్లి అస్థిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్న వ్యాపారస్తులకు గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. కాన్షీరాం జన్మదినాన్ని పురస్కరించుకుని, మరొ పోరాటాన్ని చేస్తామని తెలియజేస్తున్నామని సురేందర్ సన్నీ అన్నారు. ఇందులో భాగంగా తాడూరి శ్రీమాన్, డా. మంద భాస్కర్ యాదవ్ లు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలందరు ఐకమత్యంతో ఉండి కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని, దేశంలో కులగణన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రామగిరి చంద్రమౌళి, గద్దల వినయ్ కుమార్, తూముల శ్రీనివాస్ పటేల్, బొడ్డుపల్లి రామ్మూర్తి, బొంకూరి నరేందర్, కుక్క అశోక్, కల్లెపల్లి సతీష్, తాళ్లపల్లి అంజయ్య, అర్న కొండ ఈశ్వర్, పి. రాజు, కే. శ్రవణ్ బొంకూరి నవీన్, పల్లె రాజేందర్, బొంకూరి భూమయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్య ప్రారంభం



**ధర్మారం మార్చి 15 (నినాదం న్యూస్):** నర్సింహులపల్లి, కొత్తూరు ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ విద్యను ప్రారంభించిన ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సాయంతో విద్యను అందించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని 15 పాఠశాలలను ఎంపిక చేయగా మండలం నుండి నర్సింహులపల్లి, కొత్తూరు ప్రాథమిక పాఠశాలలు ఇందులో చోటు దక్కింది. ఈ రోజున మండల విద్యాధికారి పి. ప్రభాకర్ నర్సింహులపల్లి, కొత్తూరు హైస్కూల్ ఆవరణలో ఏఐ చదువుల కొరకు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింహులపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఓ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదో తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యాశాఖ ఏఐ సాయంతో విద్యాబోధన చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని, దీని ద్వారా విద్యార్థులు భాషపై పట్టు సాధించి చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా, గణితంలో చతుర్విద ప్రక్రియల్లో కూడా నైపుణ్యం సాధిస్తారని, వారిలో సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. ప్రత్యేక సాఫ్ట్ వేర్ సాయంతో రూపొందించిన ఏఐ కార్యాచరణ పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తుందని అన్నారు. కాబట్టి పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో దొంగతుర్తి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. రవీందర్, కె. సత్యం, సతీష్ కుమార్, చెన్నారెడ్డి, ఆనంద్, అమ్మ ఆదర్శకమిటీ చైర్ పర్సన్లు రజిత, లక్ష్మీ మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 909లో రిజిస్ట్రేషన్ చేయుటకు అనుమతి లభించింది



**సుల్తానాబాద్, మార్చి 15(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల సర్వే నెంబర్ 909 లో రిజిస్ట్రేషన్ చేయుటకు అను మ తి లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 909 లో మొత్తం 15 ఎకరాల 19 గుంటల భూమి ఉందని, వీటిలో 1 ఎకరం 13 గుంటల భూమి మాత్రమే రోడ్ల క్రింద ఉందని, మిగిలింది పట్టా భూమి అని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, సిసిఏ రికార్డులు కూడా వీటిని ధ్రువీకరిస్తున్నాయని అన్నారు. సర్వే నెం బర్ 909/1, 909/2, 909/అ క్రింద ఉన్న భూమి పట్టా భూమి అని ధృవీకరించామని, ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయరాదని ఎక్కడ లేదని, పట్టా భూ మికి రిజిస్ట్రేషన్లు చేయాలని ప్రజల నుంచి పలు దరఖాస్తులు వచ్చాయని, దీని పై ఐజి ,డీఐజీ ను సంప్రదించగా రిజిస్ట్రేషన్ చేయవచ్చని తెలియజేసారని అన్నారు. సర్వే నెంబర్ 909 లో గల రొడ్డు కు ఉన్న 1 ఎకరం 13 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయరాదని, సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ క్రింద ఉన్న భూమి పట్టా భూమి రిజిస్ట్రేషన్ చేయుటకు ఎటువంటి ఆటంకాలు లేవని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధి లో సర్వే నెంబర్ 909/1, 909/2, 909/అ లలో రిజిస్ట్రేషన్ చేయవచ్చని, మెయిన్ సర్వే నెంబర్ 909 లో మాత్రం రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిల్లలకు సహాయ ఉపకరణాల పంపిణీ



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):** జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల 122 మంది పి ల్లలకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరిగిందని విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద తె లిపారు. శనివారం సుల్తానా బాద్ మండలం గర్రెప ల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ, 122 మంది అర్హత కల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకర ణాలు అందించ డం జరిగిందని అన్నారు. సహాయ ఉపకరణలలో వీల్ చైర్లు, ట్రై సైకి ల్లు, చెవిటి మిషన్లు రోలాటర్, టి.ఎల్. ఎమ్ కిట్లు మొదలైన ఉపకరణాలు ఉన్నా యని తెలిపారు. జిల్లా, సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ లు కవిత, ఎండి అజీ మ్, మండల విద్యాధికారి శ్రీ రాజయ్య, గర్రెపల్లి ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## నేడు ఇంటర్ పరీక్షలకు 93.6 శాతం విద్యార్థులు హాజరు

### -ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి, మార్చి15 (నినాదం న్యూస్):** నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 93.6 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం మ్యాథ్స్ 2 బి, జువాలజీ, హిస్టరీ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 3895 మంది హాజరు కావాల్సి ఉండగా, 3647 మంది హాజరు కాగా, 248 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 93.6 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.


## అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి హామీ పని కల్పించండి

### -బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవ్



**సుల్తానాబాద్, మార్చి 15(నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వా రా పని కల్పించాలని జాతీయ బీసీ విద్యార్థి సం ఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్ సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయంలో శనివారం ఎంపీడీవో దివ్యదర్శన రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం రే గడి మద్దికుంట గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు పనులేక ఇబ్బంది పడుతున్నారని, వారికి ఉపాధి హామీ పథకం వంద రోజుల పని కల్పించాలని కో రారు.

## అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయాలి



**మంథని టౌన్ మార్చి 15 (నినాదం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మార్చి 17న జరిగే అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బి .వనజారాణి, ప్రధాన కార్యదర్శి జ్యోతి, సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్ ,జి .రవి శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. అలాగే నెలకు 18 వేల రూపాయల వేతనం ఈ బడ్జెట్ లోనే ప్రకటించాలని, మే నెల అంతా సెలవు దినాలుగా ప్రకటించాలని అన్నారు. ఐసిడిఎస్‌ని నిర్వీర్యం చేసే పిఎంశ్రీని ఉపసంహరించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని కోరారు. సీడీపీఓ కార్యాలయంలో లెటర్ అందజేశారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి




**మంథని మార్చి 15 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం లక్కారం గ్రామా నికి చెందిన ముదురు కోళ్ల సమ్మయ్య (45) మద్యం మత్తులో చెరువులో పడి శనివారం మృతి చెందాడు. పోలీసులు కథనం ప్రకారం హెూలీ పండుగ సందర్భంగా గ్రామంలో శుక్రవారం వేడుకలు జరు పుకొని, మద్యం కోసం డబ్బులు అడ్డుక్కొని బయటకు వెళ్లాడని తెలిపారు. సమ్మయ్య రాత్రి వరకు ఇంటికి రాలేదని తె లిపారు. శనివారం గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి సమ్మయ్య బట్టలు, ఆధార్ కార్డు, పర్సు లక్కారం గ్రామ శివారులోని చెరవు కట్ట మీద ఉన్నాయని కుటుంబ సభ్యులకు తెలిపిం దని తెలిపారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా, చెరువులో మృత దేహం లభ్యమైందని, స్థానికుల సహాయంతో బయటకు తీసినట్లు తెలిపారు. మద్యం మత్తులో స్నానం చేసేందేకు చెరువులో దిగి నీటిలో మునిగి ఈత రాక సమ్మయ్య మృతి చెందాడని మృతుని తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

NINADAM CINEMA




## రాబిన్‌హుడ్ చిత్రంలో..
# డేవిడ్‌వార్నర్ ఫస్ట్‌లుక్

హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అతిథి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాబిన్‌హుడ్ చిత్రంలోని వార్నర్ ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇవాళ విడుదల చేసింది. 'బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు స్వాగతం' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతోంది. భీష్మ సినిమా తర్వాత నితిన్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల కథానా యిక. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ తగ్గరపడుతుండటంతో వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇక ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని వెంకీ కుడుముల ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## పవన్‌కళ్యాణ్‌కు ప్రకాశ్‌రాజ్ కౌంటర్



జనసేనాని పవన్ కళ్యాణ్ చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పలు విషయాల గురించి మాట్లాడారు. ఈ క్రమం లోనే తమిళనాట హిందీని తమపై రుద్దుతున్నారని హడావిడి చేస్తున్న కొందరి గురించి కామెంట్స్ చేశారు. అంటే పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. అన్ని దేశ భాషలే కదా. తమిళనాడులో హిందీ వద్దని అనడం ఎంత వరకు కరెక్ట్. మరి తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? మనం భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది అంటూ పవన్ కళ్యాణ్ కామెంట్ చేశారు. అంతేకాదు తమిళనాడులో సంస్కృతాన్ని తిడుతున్నారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. ఏ రాష్ట్రంలో అయిన ముస్లింలు అరబిక్‌లోనే ప్రార్థిస్తారు. కానీ ఎన్నడూ ఆ భాష తమకొద్దని అనలేదు. హిందువులు మాత్రం దేవాలయాలలో సంస్కృత మంత్రాలు చదవొద్దని చెబుతుంటారు. ముస్లింలని చూసి హిందువులు చాలా నేర్చుకోవాలి. రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా అన్నారు పవన్ కళ్యాణ్. ఉత్తరాది వాళ్లు తెల్లగా ఉంటారు. మేం దక్షిణాది వాళ్లం నల్లగా ఉంటామనే మాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయకండి. దక్షిణాదికి చెందిన సెంగోల్.. ఉత్తరాదిన ఉన్న పార్లమెంట్‌లో ఉంది. దీని అర్థం వైరుధ్యమొస్తే విడిపోవాలని కాదు. కలిసి పరిష్కారం వెతుక్కోవాలని. విధ్వంసం చాలా తేలిక. నిర్మించటమే కష్టం అని పవన్ అన్నారు. అయితే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకి ప్రకాశ్ రాజ్ తనదైన శైలిలో స్పందించారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి', అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదు, ' స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం', అని పవన్ కళ్యాణ్ గారికి 'ఎవరైనా చెప్పండి ప్లీజ్' అంటూ ప్రకాష్ రాజ్ ట్వీట్ చేశారు. ప్రకాష్ రాజ్ గతంలో కూడా పవన్ కళ్యాణ్‌కి కౌంటర్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. తిరుమల లడ్డూ వ్యవహారం, సనాతన ధర్మం విషయంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ప్రకాశ్ రాజ్ పంచ్ లు ఇచ్చాడు. ఇక తాజాగా హిందీ భాష అంశంపై చేసిన వ్యాఖ్యలకు కూడా జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాష్ రాజ్ కౌంటర్ ఇచ్చారు.

## కార్ రేసింగ్ ట్రాక్ పై నాగచైతన్య దంపతుల సందడి

ప్రస్తుతం టాలీవుడ్ క్యూట్ కపుల్స్‌లో నాగ చైతన్య, శోభిత జంట ఒకటి.సమంత నుండి విడిపోయాక నాగ చైతన్య కొన్ని నెలల పాటు శోభితతో ప్రేమాయణం నడిపి గత ఏడాది వివాహం చేసుకున్నాడు. ఇక పెళ్ళైనప్పటి నుండి వీరిద్దరు చాలా సరదాగా గడుపుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్ రోల్ పోషించే శోభిత ఎప్పటికప్పుడు వాటికి సంబంధిచిన ఫోటోస్ షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి. ఈ జంట ఆమ్‌స్టర్‌డామ్ , మెక్సికోలలో వీధి వీధి తిరుగుతూ సరదాగా ఎంజాయ్ చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ నుండి సాయంత్రం వరకు ఎలా గడిపారో ఫోటోల ద్వారా తన అభిమానులకు తెలియజేసింది. అయితే తాజాగా ఈ జంట రేసింగ్ ట్రాక్‌పై సందడి చేసింది.తండేల్ సక్సెస్ తర్వాత నాగచైతన్య, శోభిత దంపతులు హాలిడే ట్రిప్ ఎంజాయ్ చేస్తుండగా, ఈ క్రమంలోనే కార్ రేసింగ్ ట్రాక్ వద్ద తమ దేను సరదాగా గడిపారు.చై, శోభిత కలిసి రేసింగ్ ట్రాక్‌లో గడిపిన క్షణాలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. కాగా, చైతన్యకి రేసింగ్ అంటే చాలా ఇష్టం . అందుకే శోభితను సైతం అక్కడకు తీసుకెళ్లారు. ఆమెతో సరాదాగా రేసింగ్ కారు నడిపారు. అంతే కాదండోయ్.. నాగ చైతన్య తనకు ఇష్టమైన రేసింగ్ కారులో శోభితను కూర్చోబెట్టి ఫోటోలు దిగగా, ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవలే ఈ కపుల్ యూరప్ ట్రిప్ ఎంజాయ్ చేశారు. గతేడాది డిసెంబర్ 4న హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో శోభిత మెడలో మూడు ముళ్లు వేశాడు నాగ చైతన్య. ఓ ఇంటర్వ్యూలో ఆమెతో జీవితాన్ని పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని.. తనతో అన్ని విషయాలు పంచుకుంటానని, ఎప్పుడైనా కన్‌ఫ్యూజ్ అయితే వెంటనే ఆమె సలహా తీసుకుంటానని నాగ చైతన్య స్పష్టం చేశారు. తండేల్ సక్సెస్ జోష్ లో ఉన్న నాగ చైతన్య ఇప్పుడు చాలా జోష్‌తో కనిపిస్తున్నారు. భార్య శోభితని తీసుకొని పలు ప్రాంతాలకి తిరుగుతున్నాడు. ఈ కొత్త జంటను ఇలా చూసి అక్కినేని ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. క్యూట్ కపుల్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## తమన్నా బాయ్‌ఫ్రెండ్‌కు అరుదైన వ్యాధి



సీనియర్ నటి తమన్నా భాటియా, బాలీవుడ్ ప్రముఖ నటుడు విజయ్ వర్మ వివాహం చేసుకుంటారని అభిమానులు ఆశగా ఎదురు చూశారు. కానీ ఇప్పుడు షాకింగ్ న్యూస్ ఒకటి వినిపిస్తోంది. చాలా కాలంగా డేటింగ్ లో ఉన్న విజయ్ వర్మ, తమన్నా భాటియా ఇప్పుడు విడిపోయారని వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే ఈ వార్తల్లో వాస్తవం లేదని తెలుస్తుంది. మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తమన్నా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. విజయ్ వర్మ ఎవరో కాదు. బాలీవుడ్ నటుడు.. అలాగే నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన ఎమ్‌సీఏ సినిమాలో విలన్ గా నటించాడు. అయితే చాలా కాలంగా ప్రేమలో మునిగి తేలుతున్నారు. అయితే ఈ ఇద్దరూ ఈ మధ్య విడిపోయారు అంటూ వార్తలు వచ్చాయి. తమన్నా, విజయ్ వర్మ బ్రేకప్ చేసుకున్నారని రూమర్స్ వినిపించాయి. వాటిలో నిజం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయ్ వర్మ ఓ అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని తెలుస్తుంది. విజయ్ వర్మ తనకు విటిలిగో అంటే బొల్లి వ్యాధి ఉందని బహిరంగంగానే తెలిపారు. ఈ వ్యాధి కారణంగా తన చర్మం పై తెల్లటి మచ్చలు ఉంటాయని వివరించారు. అలాగే దాని కారణంగా తన లైఫ్ లో అశాంతి నిండిపోయింది అని తెలిపారు. ఇదిలా ఉంటే తమన్నా విజయ్ కలిసి ఓ వెబ్ సిరీస్ లోనూ నటించారు. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని తెలుస్తుంది. రీసెంట్ గానే ఈ ఇద్దరూ కలిసి హెూలీ సెలబ్రేషన్ లో పాల్గొన్నారు.

# నటి హనీరోస్‌పై తీవ్ర ఆరోపణలు

## - నటి ఫరా శిబిలా




నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హనీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇంస్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఆ ఇద్దరు నిర్మాతలకు హ్యాండిచ్చిన సన్నిడియోల్



బాలీవుడ్‌లో ఏ హీరో కు ఎప్పుడు టైమ్ వస్తుందో చెప్పడం కష్టం. అగ్ర కథానాయకులుగా రాణించిన వారు... ఒక్కసారిగా తెర మాటుకు వెళ్ళిపోతుంటారు. 'ఇక ఈ హీరో పని అయిపోయింది' అనుకున్న సమయంలో సీనియర్ హీరోలు ఊహించని విజయంతో తెర మీదకు వస్తున్నారు. ప్రస్తుతం సన్నీ డియోల్ పరిస్థితి ఇదే. సన్నీ డియోల్ కు ఇక విజయం దక్కడం కష్టమని అంతా అనుకుంటున్న టైమ్ లో 'గదర్ -2' సినిమాతో అమాంతంగా రూ. 500 కోట్ల క్లబ్ లో చేరి 'సన్నీ ఈజ్ బ్యాక్' అనిపించుకున్నాడు. అయితే 'గదర్ -2' సక్సెస్ తర్వాత సన్నీ డియోల్ ప్రాధాన్యతలు మారిపోయాంటూ కొందరు వాపోతున్నారు. 'గదర్ -2' చిత్రానికి ముందు సన్నీ కొన్ని సినిమాలు అంగీకరించాడు. అందులో ఒకటి 'సూర్య'. ఇది మలయాళ చిత్రం 'జోసఫ్'కు రీమేక్. కమల్ ముకుత్ నిర్మిస్తున్న ఈ సినిమా దాదాపు ఎనభై శాతం షూటింగ్ అయిపోయింది. కానీ నిర్మాణపరంగా జరిగిన జాప్యంతో ఈ మూవీ వెనక్కి వెళ్ళిపోయి 'గదర్ -2' ముందు కొచ్చింది. 'గదర్ -2' తర్వాత 'సూర్య' ను పూర్తి చేస్తానని సన్నీ చాలా సార్లు చెప్పారు. కారణాలు ఏవైనా... అది మాత్రం జరగలేదు. విశేషం ఏమంటే మలయాళ చిత్రం 'జోసఫ్' ను తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ రీమేక్ చేశారు. తెలుగులో దీనిని 'శేఖర్' పేరుతో రాజశేఖర్ రీమేక్ చేయగా, జీవిత డైరెక్ట్ చేసింది. బట్.. మూవీ ఇక్కడ పరాజయం పాలైంది. సన్నీ డియోల్ పక్కన పెట్టిన మరో ప్రాజెక్ట్ 'బాప్'. ఈ సినిమా కూడా 'గదర్ -2' కంటే ముందుదే! సహజంగా ఏ హీరో నటించిన సినిమా అయినా విడుదలై ఘన విజయం సాధించగానే అతను నటించిన చిత్రాలు పాతవి ఆగిపోయి ఉంటే... ఓ ఊపులో అవీ జనం ముందుకు వచ్చేస్తుంటాయి. కానీ సన్నీ డియోల్ విషయంలో మాత్రం అలా జరగడం లేదు. 'బాప్' సినిమాలో సన్నీ తో పాటు సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, మిధున్ చక్రవర్తి కీలక పాత్రలు పోషించారు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తయిపోయిందని, ఈ సీనియర్ స్టార్స్ కాంబోలో కొన్ని సన్నివేశాలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉందని దర్శకుడు అహ్మద్ ఖాన్ చెబుతున్నాడు. కానీ సన్నీ డేట్స్ కేటాయించక పోవడం వల్లే జాప్యం జరుగుతోందని ఆయన వాపోతున్నాడు.

## శ్రీలీల ఔధార్యం



మనిషే కాదు.. శ్రీలీల మనసు కూడా బంగారమే. రెండేళ్ల క్రితం దివ్యాంగులైన ఇద్దరు పిల్లల్ని అనాథాశ్రమం నుంచి దత్తత తీసుకున్నదట శ్రీలీల. వారి భవిష్యత్తుకు అండగా నిలవడమే కాక, వారి ప్రతి విషయాన్నీ దగ్గరుండి మరీ చూసుకుం టున్నదట. గురు, శోభిత ఆ పిల్లల పేర్లు. స్టార్‌డమ్ కారణంగా శ్రీలీల వ్యక్తిగత విషయాలను తెలుసుకోడానికి అభిమానులు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో ఈ విషయం వెలుగు చూసింది. నితిన్‌కి జోడీగా ఆమె నటించిన 'రాబిన్ హుడ్' సినిమా ఈ నెల 28న విడుదల కానుంది. అలాగే.. హీరో కార్తీక్ ఆర్యన్‌తో ఓ బాలీవుడ్ సినిమాలో నటించనున్నది శ్రీలీల. అనురాగ్ బసు దర్శకత్వంలో భూషణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ చిత్రం.. 'ఆషికీ 3' అని బాలీవుడ్‌లో కథనాలు వెలువడుతున్నాయి. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన అయితే రాలేదు.

## ఆమెలో నాకు అదే నచ్చింది

### - కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పిన అమీర్‌ఖాన్





బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంతోనూ నిత్యం వార్తల్లో నిలుస్తోన్న ఆయన ఇప్పుడు మరోసారి నెట్టింట ట్రెండ్ అవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, తన ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన ఆమిర్ ఖాన్ జీవితంలోకి మళ్లీ కొత్త ప్రేమ ప్రవేశించిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమీర్ ఖాన్ ఓ యువతితో డేటింగ్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. ఆమె పేరు గౌరి. ఆమీర్ ఖాన్ రీసెంట్ గా తన 60వ పుట్టినరోజు సందర్భంగా కొత్త స్నేహితురాలిని పరిచయం చేశాడు. ఇప్పుడు గౌరి ఆమిర్ ఖాన్ లో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించింది. ఈకామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ముందుగా ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ.. గౌరీలో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించాడు. 'నన్ను ప్రశాంతంగా ఉంచే, నాకు పీస్ ను ఇచ్చే భాగస్వామి కోసం నేను వెతుకుతున్నాను.' గౌరికి ఆ లక్షణాలు ఉన్నాయి అనిఆమీర్ ఖాన్ అన్నారు. అలాగే గౌరీ మాట్లాడుతూ.. 'నాకు మంచి వాడు, సౌమ్యుడైన, శ్రద్ధగల వ్యక్తి అవసరం.' "అప్పుడు నేను ఆమీర్ ఖాన్ ను కలిశాను" అని గౌరి తెలిపింది. ఆమీర్ ఖాన్ , గౌరీ 25 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసు. 25 సంవత్సరాలుగా తెలిసినప్పటికీ ఇద్దరి మధ్య అంతగా మాటలు ఉండేవి కాదు. "మేము ఒకటిన్నర సంవత్సరం క్రితం మళ్ళీ పరిచయమయ్యాము" అని ఆమీర్ ఖాన్ అన్నారు. గౌరి బెంగళూరులో పెరిగింది. అతను సౌత్ సినిమాల అభిమాని. ఆమె పెద్దగా హిందీ సినిమాలు చూడలేదు. గౌరీ ఏడాది క్రితం ఆమీర్ నటించిన 'దిల్ చాహ్తే హై', 'లగాన్' సినిమాలు చూసిందట. ఇక ఆమీర్ ఖాన్ మార్చి 14, 1965న జన్మించాడు. అదేవిధంగా, గౌరి ఆగస్టు 21, 1978న జన్మించింది. ఇద్దరి మధ్య 14 సంవత్సరాలగ్యాప్ ఉంది. విషయం గురించి బాలీవుడ్ లో చాలా చర్చ జరుగుతోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741